


వివరాలు లోపలి పేజీల్లో...

## మండపాల్లో కొలువు దీరిన గణనాధుడు

-గణనాధునికి ఘనంగా భక్తుల నీరాజనం

-అనుమతుల నడుమ విగ్రహాల ఏర్పాటు

-ప్రశాంతంగా వేడుకలను నిర్వహించుకోవాలని పోలీసుశాఖ ఆజ్ఞలు


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

సోమవారం 09, సెప్టెంబర్ 2024 16 పేజీలు






# రాజకీయాలకు అతీతంగా బాధితులను.. ఆదుకుంటాం

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త :** తుఫాన్ ఉప్పెనతో సర్వసం కోల్పోయిన బాధితులను ఆదుకోవాల్సిన సమయం ఇదని, ఎన్నికలప్పుడు మాత్రమే రాజకీయాలని కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. రాజకీయాలకు అతీతంగా మేమున్నామంటూ సర్వసం కోల్పోయిన బాధితులలో ఆత్మస్థైర్యం నింపి వాళ్లకు బాసటగా నిలిచి ఆదుకునేందుకు వచ్చామని తెలిపారు. భారత ప్రధాని నరేంద్రమోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో తెలంగాణలో జరిగిన తుఫాన్ భీభత్సంపై వెంటనే అడిగి తెలుసుకున్నారన్నారు. కేంద్ర అన్ని విధాలా అదుకుంటోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా అలాగే పనిచేస్తోందని పేర్కొన్నారు. ఆదివారం మున్నేరు పరివాహక ప్రాంతాల్లోని వరద బాధితులను పరామర్శించేందుకుగాను కిషన్‌రెడ్డి, ఎంపీలు,ఈటల రాజేందర్, విశ్వేశ్వర్‌రెడ్డిలతో పాటుగా రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికార యంత్రాంగంతో కలిసి ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని ధంసలాపురం కాలనీ, తిరుమలాయపాలెం మండలం రాకాసి తండాలలో పర్యటించారు.

2 లో..



### రాష్ట్రం చేతుల్లో ఉన్న రూ.1345కోట్ల ఎన్డీఆర్ఎఫ్ నిధులను ఖర్చు చేయండి

మున్నేరు వరదకు ఇండ్లు, వస్తు సామాగ్రిని,పంటలు కొల్పోయిన బాధిత కుటుంబాలను కిషన్‌రెడ్డిలతో పాటు బృందం పరామర్శించి ఓదార్చారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద అపత్కాల విపత్కర నిధులు రూ.1345కోట్లు ఉన్నాయని వాటిని ఖర్చు చేయాలని కోరారు.వాటితో పాటు అస్తి, పంట, ఇండ్లు కోల్పోయిన వారికి కేంద్ర ప్రభుత్వం మరింత సహాయం అందించేందుకు సిద్దంగా ఉందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో తుఫాన్ భీభత్సం వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసి పూర్తి స్థాయి నివేదికను రాష్ట్ర

బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ఎన్డీఆర్ఎఫ్ నిధుల ఖర్చుల లెక్క తెలియజేయలేదు

త్వరలో కేంద్ర అధికారుల బృందం తుఫాన్ పీడిత ప్రాంతాల్లో పర్యటన

తుఫాన్ బీభత్స నష్టాన్ని వెంటనే తెలియజేయండి

కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి

# చెరువుల సమీపంలో.. అనుమతులివ్వొద్దు

వ్యవసాయ భూముల్లో అమ్మిన ప్లాట్లకు ఎల్ఆర్ఎస్ అనివార్యం

రెగ్యులేషన్ లేకుండా భవనాల నిర్మాణం నిషేధం

గ్రామ పంచాయతీలకు సర్కార్ హుకుం

వాటర్‌బాడీస్ కి అనుకుని ఉండే పట్టాభూములపై సర్వే చేయాలి

బఫర్ జోన్ నిర్ధారణ కాకుండా కాంక్రీట్ కన్‌స్ట్రక్షన్ చేయరాదు

ఎఫ్‌టిఎల్ నివేదికలకోసం నీటిపారుదలకు ఆదేశం

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

హైడ్రా ప్రభావం పరోక్షంగా రాష్ట్రంలోని అన్ని గ్రామాలు-పట్టణాల మీద పడుతున్నట్లే లెక్క. చెరువులు-నీటిపారుదల కాలువల బఫర్‌జోన్స్‌తో పాటుగా.,ఇంతకుముందు వ్యవసాయ భూమిగా ఉండి, దాన్ని నాలా కన్వర్షన్ చేయకుండా నేరుగా ఇళ్ళ స్థలాలుగా విక్రయించిన ప్లాట్లను కూడా తక్షణం "ఎల్ఆర్ఎస్" పరిధిలోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం అన్ని మున్సిపల్ కార్పొరేషన్లు, నగర్‌పంచాయతీలు, మేజర్చ్-మైనర్ గ్రామ పంచాయతీలకు సర్క్యులర్ జారీ చేసినట్లు అత్యంత విశ్వసనీయంగా తెలిసింది. ఇవేమీ నిర్ధారణ కాకుండా

2 లో..





2 లో..

# వరద బాధితుల కోసం ఎంత ఖర్చైనా.. వెనకాడం..

**ఖమ్మం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లాలో ఎడతెరపి లేకుండా భారీగా కురుస్తున్న వర్షాలతో జిల్లా మొత్తం అతలాకుతలం అవుతుంది. వాగులు, వంకలు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. శనివారం రాత్రి నుంచి ఆదివారం రాత్రి వరకు జిల్లాలో భారీ వర్షం కురుస్తున్న ప్రజలను పరామర్శించడంలోనూ వారి కష్టాలు తెలుసుకోవడంలోనూ వారి ఇబ్బందులు తీర్చేందుకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, అత్యంత సాహసోపేతంగా ముందుకు సాగారు. అడగడుగునా బాధితులకు భరోసా కల్పిస్తూ అధికారులకు ఆదేశాలు ఇస్తూ ముందుకు వెళ్లారు. గండ్లు పడ్డ రహదారి గోడ పై నుంచి

ఖమ్మం జిల్లాను ముంచెత్తుతున్న వర్షాలు

పొంగిపొర్లుతున్న వాగులు వంకలు - కట్టలు తెగుతున్న చెరువులు

భారీగా ముంపునకు గురైన పంట పొలాలు ఇండ్లు

రెండు రోజుల పాటు వరద ప్రభావిత ప్రాంతాల్లో డిప్యూటీ సీఎం విస్తృత పర్యటన

గండ్లు పడ్డ బిడ్జిలు, చెరువుల పునర్నిర్మాణానికి అంచనాలు రూపొందించాలంటూ ఆదేశాలు

వరద ప్రవాహంలో కొట్టుకుపోయి మృతి చెందిన బాధిత కుటుంబాలకు రూ.5లక్షలు చొప్పున చెక్కులు పంపిణీ

## రాజకీయాలకు అతీతంగా బాధితులను ఆదుకుంటాం

(మొదటి పేజీ తరువాయి..)

ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వానికి అందజేయాలని ఆయన సూచించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం విపత్కర నిధులను కేంద్రానికి పంపడంతో వైఫల్యం చెందిందని ఆయన ఆరోపించారు. ఖమ్మం పట్టణంతో పాటు పాలేరు నియోజక వర్గంలోని పలు గ్రామాలు, జిల్లాలోని వివిధ ప్రాంతాలు వరద తాకిడికి తీవ్రంగా దెబ్బతిన్నాయని బాధితుల గోడ వింటూంటే బాధాకరంగా ఉందన్నారు. వరద ఉధృతిని గూర్చి పబ్లిక్‌ను అడిగి తెలుసుకున్నారు. బాధితులు మున్నేరు పరివాహ ప్రాంతంలో వరద ఉధృతిని నిలుపుదల చేసేందుకు వాల్ నిర్మించాలని మంత్రిని కోరారు. ఇందుకు మంత్రి స్పందించి రిటర్నింగ్ వాల్ నిర్మించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కందగట్ల ఫంక్షన్‌హాల్‌లో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో వరద బాధితుల సహాయార్థం 8వందల మందికి బియ్యంతో పాటు బ్లాంకెట్, నిత్యావసర సరుకులను కిషన్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌తో కలిసి అందజేశారు. అనంతరం కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ విపత్తుకు ఖర్చు చేసిన తర్వాత అవసరమని అనుకుంటే మరికొంత సహాయం చేసేందుకు కేంద్రం సంసిద్ధంగా ఉందన్నారు. త్వరలోనే తుఫాన్ పీడిత ప్రాంతాల్లో కేంద్ర అధికార బృందం పర్యటించి నష్టంపై త్వరలోనే అంచనాలను కేంద్రానికి తెలియజేస్తోందన్నారు. ఇప్పుడు రాజకీయాలు చేసే సమయం కాదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా వరద బాధితుల కోసం పనిచేస్తాయని స్పష్టం చేశారు. తర్వాత రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ, సీఎం రేవంత్‌రెడ్డి తుఫాను బాధితులను ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. కేంద్ర మంత్రులు జిల్లాలో పర్యటించి బాధితులను ఆదుకోవడం పట్ల వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రానికి కేంద్రం ప్రభుత్వం చేయూత కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాబోయే తుఫాన్ ముంపు పట్ల రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని కిషన్‌రెడ్డి సూచించారు. సామాజిక, స్వచ్ఛంద సంస్థలు వరద బాధితులకు తమ వంతు సహాయంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి, ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

## చెరువుల సమీపంలో అనుమతులివ్వొద్దు

(మొదటి పేజీ తరువాయి..)



ఇలాంటి సందిగ్ధంలో ఉండే ఇళ్ళ స్థలాల్లో ఏవిధమైన భవన నిర్మాణాలకూ అనుమతులివ్వొద్దని అందులో స్పష్టం చేసినట్లు సమాచారం. దీనికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి.

**బఫర్‌జోన్స్ నిర్ధారించి హద్దులు వేయండి**

ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా చెరువులు, కుంటలు, కాలువల ఆక్రమణలు–కూల్చివేతలు రోజూ అందరం చూస్తూనే ఉన్నాం. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని అన్ని స్థానిక సంస్థలకూ, ఇరిగేషన్ ఉన్నతాధికారులకు తెలంగాణా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఏదేని వాటర్‌బాడీస్‌కి ఆనుకుని ఉన్నవి అవి పట్టాభూములైనప్పటికీ..,"చెరువుకి కేటాయించబడిన అధికారిక విస్తీర్ణంతోపాటు..,ఆ చెరువు అంచునుంచి పొరుగున ఉన్న ప్రైవేటు ఆస్తుల్లోనుంచి వారు వదలాల్సిన బఫర్‌జోన్‌లు" ఖరారు కాకుండా ఏవిధమైన భవన నిర్మాణ అనుమతులు ఇవ్వరాదని, ఏ అనుమతులూ లేకుండా షెడ్లులు, తాత్కాలిక నిర్మాణాలు చేపడితే తక్షణం వాటిని ఆయా స్థానిక సంస్థలు నిర్దాక్షిణ్యంగా తొలగించాలని తాజా ఆదేశాల్లో పేర్కొన్నట్లు తెలిసింది. చెరువు విస్తీర్ణం 10 హెక్టార్ల లోపుకనుక ఉంటే 9 మీటర్లు, అలానే 10–20కి మధ్యన ఉన్నట్లయితే 30మీటర్ల బఫర్‌జోన్ ఖరారు చేయాల్సిందేనని సూచించారు. బఫర్‌జోన్ వదిలిన తరువాత కూడా 6మీటర్ల గ్రీన్‌బెల్ట్ ఉంచాలని అందులో చెప్పడం గమనార్హం. ఈ మేరకు రెవెన్యూ–ఇరిగేషన్‌లు త్వరలో జాయింట్ సర్వే చేపడతాయని అప్పటిదాకా చెరువు లోతట్టుల్లో ఏవిధమైన నిర్మాణ అనుమతులు ఇవ్వరాదని కరాకండిగా చెప్పారు.

**వ్యవసాయ భూముల్లో అమ్మిన ప్లాట్లకు ఎల్ఆర్ఎస్ అనివార్యం**

వ్యవసాయ భూములకు నాన్‌అగ్రికల్చర్ కన్వర్షన్ చేయకుండా..అందులో ప్లాట్లుగా విడగొట్టి విక్రయించిన దానిపై కూడా నివేదిక తయారుచేయాలని స్థానిక సంస్థలకు సర్కార్ తాఖీదు పంపింది. ఇలాంటి వాటికి "ఎల్ఆర్ఎస్" చెల్లింపు పూర్తి చేయకుండా అందులో నిర్మాణాలకు అనుమతులివ్వరాదని ఆదేశించారు.

## వరదల బాధితుల కోసం ఎంత ఖర్చైనా వెనుకాడం

(మొదటి పేజీ తరువాయి..)

ముందుకు వెళుతూ నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. శనివారం రాత్రి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఖమ్మం జిల్లా కేంద్రంలోని నేరుగా ప్రభావిత ప్రాంతాలను పునరావాస కేంద్రాలను పరిశీలించారు. బాధితులతో ముఖాముఖి మాట్లాడి ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఆహారం, వైద్యం, మంచినీళ్ల అందుతున్న తీరుపై ఆరా తీశారు. వరద బాధితులను ఆదుకునేందుకు ఎంత ఖర్చు అయినా చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం 24గంటలు పనిచేస్తుందన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన బొక్కలగడ్డ పునరావాస కేంద్రం, మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల ఏర్పాట్లను పరిశీలించారు. మున్నేరు కాల్వకు క్రమక్రమంగా వరద పెరుగుతున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలు చుట్టుపక్కల ప్రజలను ఖాళీ చేయించి పునరావాస కేంద్రాలకు తరలించాలని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌ను ఆదేశించారు. భారీ వరదల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

**– ఆదివారం విస్తృత పర్యటన –**

భారీ వర్షాల నేపథ్యంలో ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు మధిర నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం విస్తృత పర్యటన చేశారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పర్యటించి బాధితులకు భరోసా ఇచ్చారు. దెబ్బతిన్న ప్రాంతాల్లో సాహసోపేతంగా పర్యటించారు. దెబ్బతిన్న, రోడ్లు, బ్రిడ్జిలు, చెరువుల పునర్నిర్మాణానికి ఆదేశాలు జారీ చేశారు. వరద ప్రవాహంలో కొట్టుకుపోయిన మృతిచెందిన రెండు బాధిత కుటుంబాలకు 5లక్షల రూపాయల చొప్పున చెక్కులను అందజేశారు. ఆదివారం ఉదయాన్నే ముదిగొండ మండల కేంద్రంలో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. తదుపరి చిరుమర్రి గ్రామంలో వరద నష్టం ప్రాంతాల్లో పరిశీలించారు. ముదిగొండ మండలం కమలాపురంలో నీట మునిగిన జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించారు. అరడుగుల మేర మట్టితో నింపాలని, దెబ్బతిన్న కాలువను పునర్నిర్మించాలని ఆదేశించారు. అయ్యవారిపల్లె, వల్లభి గ్రామాల్లో తెగిన చెరువు కట్టలు, నీటమునిగిన పంట పొలాలను, తెగిపోయిన రోడ్లను పరిశీలించి పూర్తిస్థాయిలో మరమ్మతులకు అంచనాలు రూపొందించాలని రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. చింతకాని మండలం మత్కేపల్లి నామవరం ఉధృతంగా ప్రవహిస్తున్న గట్టు బందం చెరువు ప్రవాహం వల్ల మత్కేపల్లి తిరుమలాపురం రహదారి మీద భారీగా గండ్లు ఏర్పడ్డాయి. రోడ్డు ఎక్కడిక్కడికి కోతకు గురైన రోడ్లను పరిశీలించారు. వాగుల నుంచి వంకల నుంచి ఉధృతంగా ప్రవహిస్తున్న నీటితో చెరువులు ఎక్కడికి అక్కడికి కట్టలు తెగుతున్నాయి. తుమ్మలమ్మ చెరువు, నేరేడు చెరువులు, చిన్నగోపతి, లచ్చగూడెం నల్ల చెరువులకు వరద పోటెత్తడంతో మత్కేపల్లి వద్ద ఆ నీళ్ల పొంగిపొర్లుతున్నాయి. ఒక వైపు భారీ వర్షం కురుస్తున్న పరిస్థితులు ప్రమాదకరంగా ఉన్న వీటన్నింటినీ లెక్కచేయకుండా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆయా ప్రాంతాలను నేరుగా వెళ్లి పరిశీలన చేశారు. వరద ఉధృతికి జరిగిన మొత్తం నష్టాన్ని వెంటనే అంచనాలు వేసి నివేదికలను సిద్ధం చేసి పంపాలని ఉన్నతాధికారులను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. మత్కేపల్లి గ్రామంలో గురైన ఇండ్లను కూడా ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పరిశీలించారు. ఆరోగ్య కేంద్రం భవన మరమ్మత్తులు, వైద్య సామాగ్రి, డాక్టర్ల నియామకానికి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మధిర మండలం చిలుకూరు పరిధిలో వైరా, కట్టలేరు కలిసి ఉధృతంగా రోడ్లపై ప్రవహిస్తున్నాయి. రోడ్లపై రెండు అడుగుల ఎత్తులో నీళ్ల ప్రవహిస్తున్న ముఖ్యమంత్రి రోడ్లపై నడుచుకుంటూ పరిశీలించారు. వరద ప్రవాహంలో కొట్టుకుపోయి కన్నుమూసిన మధిర నియోజకవర్గంలోని దెందుకూరు గ్రామవాసి నన్నెబోయిన పద్మావతి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ పక్షాన రూ.5లక్షల రూపాయల చెక్కును డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఇదే తరహాలో భారీ వర్షాలకు కొట్టుకుపోయి మృతి చెందిన ఎర్రుపాలెం మండలం భవానిపురం గ్రామానికి చెందిన మలిశెట్టి సాంబశివరావు కుటుంబానికి రూ.5లక్షల చెక్కును డిప్యూటీ సీఎం అందజేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# అంగరంగ వైభవంగా వినాయకచవితి వేడుకలు

**-వాడవాడలా ఏకదంతునికి పూజలు**

**-మండపాల వద్ద మారుమోగుతున్న భక్తిగీతాలు**

**ఖమ్మం కల్చరల్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:**

ఖమ్మం జిల్లా వ్యాప్తంగా నగరంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం గణేష్ నవరాత్రి ఉత్సవ వేడుకలు ప్రారంభించారు. ఖమ్మం స్తంభాద్రి ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో, ఖమ్మం పట్టణంలో గణపతి ఉత్సవాలు నిర్వహిస్తు న్నారు. గాంధీచౌక్, జమ్మిబండ బజార్, రోటరి నగర్, బురహాన్‌పురం, సారధినగర్, కమాన్‌బజార్, కస్బాబజార్, బస్టాండ్, మయూరి సెంటర్, రాపర్తినగర్, మామిళ్ళగూడెం, చర్చికంపౌండ్, ప్రభాతటాకీస్ రోడ్డు, బోనకల్ క్రాస్ రోడ్డు, శుక్రవారంపేట, బ్రాహ్మణబజార్, మమతరోడ్డు, కాల్వొడ్డు, ఖానాపురం, శ్రీనివాసనగర్, పంపింగ్ వెల్ రోడ్, టిఎన్‌జిఓస్ కాలనీ, రేవతి సెంటర్ షిర్డి సాయిబాబా మందిరం. పెద్దతండా టీచర్స్ కాలనీ గణపతి విగ్రహాలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు జరుపుతున్నారు. ఉత్సవాల కోసం పెద్దయెత్తున మండపాలను, భారీ సెట్టింగ్‌లతో ఏర్పాటు చేసి విద్యుత్ దీపాలతో అలంకరించారు. గృహాలలో సహితం మట్టి గణపతులను ప్రతిష్టించి పూజలు నిర్వహిస్తున్నారు. వాడవాడలా వినూత్న రీతిలో గణనాథులు పూజలందుకుంటున్నారు. ఉదయం నుంచే భక్తిప్రపత్తులతో గణనాథులను పూజించారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వినాయకుడు వాడవాడలా కొలువుదీరుతున్నాడు. భజనలు, పాటలతో భక్తులు గణేష్ ఉత్సవాలను నిర్వహించారు. ప్రజలంతా చవితి పర్వదినాన్ని కోలాటాలు.. ఆటపాటలతో.. ఆనందోత్సవాలు, భక్తిప్రపత్తుల నడుమ జరుపుకున్నారు. నగరంలోని ఆయా విధుల్లో ఏర్పాటు చేసిన గణపతి మండపాల్లో కొలువైన గణనాథులను భక్తులు దర్శించుకొని పూజలు జరుపుతున్నారు. మండపాల వద్ద ఆధ్యాత్మిక శోభ కళకళలాడుతుంది. తొలుత ప్రతిష్టించిన గణపతికి ప్రార్థనలు చేసి సుముహూర్తాన కలశానికి నూతన వస్త్రంతో అలంకరించి, గణపతిని అవాహన చేశారు. అనంతరం ఆచమనం, దీపారాధన, సంకల్పం, షోడశోపచార పూజ అవాహనం ,ఆసనం, అర్ఘ్యపాద్యాలు, అథ అంగపూజ .శ్వేతగంధాక్షతలు, నానావిధఫల, పుష్పాలు, 21 పత్రాలతో పూజ చేశారు. అనంతరం ధూప దీప నైవేద్యాలతో గణపయ్యకు ఇష్టమైన ఉండ్రాళ్లు ,తెల్లనువ్వులు కలిపిన మోదకాలు ,అప్పాలు ,లడ్డూలు, పరమాన్నం, కుడుములు తదితర 21 ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు. ఉదయం నుంచి ఆయా మండపాల వద్ద భక్తి పాటలు పెట్టడంతో భక్తి పారవశ్యం నెలకొంది. కుటుంబ సమేతంగా భక్తులు ఆలయాలకు చేరుకోవడంతో ఆలయాలన్నీ కిటకిటలాడుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కొంతమంది భక్తులు మాలధారణ ధరించి పూజ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. గల్లీ..గల్లీలో గణనాథుడి నామస్మరణలు..భజనలు మార్మోగుతున్నాయి. జిల్లా కేంద్రంలో 1000 విగ్రహాలు ఏర్పాటు చేశారు. భారీ సెటింగ్‌తో బురహాన్‌పురంలో ఏర్పాటు చేసిన గాయత్రి ఉత్సవ కమిటీ వినాయకుడు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 19 వ డివిజన్ శివాలయం సెంటర్‌లో 24అడుగుల మట్టి విగ్రహం, జూబ్లిపురం లో 12 అడుగుల విగ్రహాన్ని ప్రతిష్టించి పూజలు చేస్తున్నారు. నగరంలో పురపాల సంస్థ 5వేల మట్టి విగ్రహాలు, వికాసతరంగిణి ఆధ్వర్యంలో 3వేల మట్టివిగ్రహాలను, వాసవి క్లబ్ తో పలు స్వచ్ఛంద సంస్థలు మట్టిగణపతులను పంపిణీ చేయడంతో గృహాల్లో సహితం చవితి వేడుకలను కన్నుల పండుగా జరుపుకున్నారు. ఈ సారి మట్టి విగ్రహాలకు ప్రాధాన్యత పెరిగింది. ఈ కార్యక్రమంలో స్తంభాద్రి ఉత్సవ కమిటీ అధ్యక్షులు వినోద్‌లాహోటి, ప్రధాన కార్యదర్శి కీసర జైపాలరెడ్డి, శ్రీహరి, ప్రసన్నక్రిష్ణ, విద్యా సాగర్, గోపాల్, అల్లిక అంజయ్య, 33వ డివిజన్ కార్పోరేటర్ శీలంశెట్టి రమాదేవి, గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు సురేష్, వెంకటేష్, అచ్యుత్‌రావు, సాయి, శివ, కార్తీక్‌చంద్, మహేష్, గోపాల్, అభయ వెంకటేశ్వరస్వామి దేవాలయంలోని దేవస్థాన అధ్యక్షులు పల్లెబోయిన చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి బొల్లి కొమరయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి అల్లిక అంజయ్య, ఉపాధ్యక్షులు బెల్లి కొండలు, కార్యవర్గ సభ్యులు ఆకుల వెంకన్న, అంకం పుల్లయ్య, పురం తిరపయ్య బుఱ్ఱ ఇందిర, బుర్రి శోభ పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో ఇంటర్ విద్యార్థి మృతి

ఎర్రుపాలెం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త: ప్రమాదవశాత్తూ విద్యుదాఘాతంతో ఇంటర్ విద్యార్థి మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. నారాయణపురం గ్రామానికి చెందిన నరెడ్ల నాగ మల్లేశ్వర్‌రెడ్డి పెద్ద కుమారుడు నాగ కార్తీక్‌రెడ్డి(17) తమ కోళ్లఫాం షెడ్‌లో లైట్ వేసే క్రమంలో ప్రమాదవశాత్తూ విద్యుదాఘాతానికి గురై మృతిచెందాడు. మృతుడి తండ్రి నాగ మల్లేశ్వర్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వినాయకచవితి పర్వదినం రోజున ఈ సంఘటన జరగడంతో కుటుంబసభ్యుల్లోనూ, గ్రామంలోనూ విషాదచాయలు అలుముకున్నాయి.

## ఘనంగా వినాయక చవితి వేడుకలు

మధిరరూరల్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త: మధిర మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం వినాయక చవిది





పర్వదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పలు కూడళ్లలో వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పూజలు చేశారు. మధిర మండల పరిధిలోని దెందుకూరు గ్రామంలో బాలగణేష్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 15అడుగుల భారీ వినాయక విగ్రహాన్ని ఏర్పాటుచేశారు. అలాగే 39కేజీల లడ్డూ ప్రసాదాన్ని ఏర్పాటుచేశారు. మధిర మునిసిపాలిటీ పరిధిలోని సాయినగర్‌లో జరిగిన గణేష్ ఉత్సవాల్లో ముస్లిం దంపతులు పాల్గొని పూజలు చేశారు. కులమతాలకతీతంగా రఫత్‌ఖాన్, సాజిదా దంపతులు ఉత్సవాల్లో పీటలపై కూర్చొని వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు.

## కాటమయ్య రక్షణ కవచం కిట్టు ట్రైనింగ్

బోనకల్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త: తాటిచెట్టు ఎక్కి వృతి చేస్తున్నపుడు ప్రమాదాలు నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశ పెట్టిన గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం శిక్షణా కార్యక్రమం బోనకల్ మండల కేంద్రంలోని తాటివనంలో



ఆదివారం నిర్వహించారు. గీత కార్మికులందరూ కాటమయ్య రక్షణ కవచం వాడి ప్రమాదాలు నివారించడానికి ఈ శిక్షణలో పాల్గొనాలని అన్నారు. బిసి వెల్ఫేర్ మండల అధికారి శ్రీనివాస్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు సిబ్బంది రాధాకృష్ణ, రియాజ్, గోపి, ట్రైనర్సు నోముల వెంకన్న, అలూరు కోటయ్య, మొక్క నాగేశ్వరరావు, ఆకుల రమేష్, అనంతల చంద్రయ్య వంగ పవన్, గీత కార్మికులు పాల్గొన్నారు.

## జాతీయ 16 ఆర్థిఖ సంఘం సదస్సుకు ఇల్లెందు చైర్మెన్‌కు ఆహ్వానం

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: జాతీయ 16వ ఆర్థిక సంఘం సదస్సుకు ఇల్లెందు మున్సిపల్ చైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు ఆహ్వానం అందిం‌ది. ఈ మేరకు జాతీయ 16వ ఆర్థిఖ సంఘం చైర్మెన్ అరవింద్ పంగారియా 9, 10వ తేదీలలో రాష్ట్రంలో నిర్వహించే సదస్సుకు హాజరవుతున్న నేపథ్యంలో ఈ సదస్సులో రాష్ట్రం నుంచి 5 గురు కార్పోరేషన్ చైర్మెన్‌లకు, 10 మంది మున్సిపల్ చైర్మెన్‌లకు ఆహ్వానం అందినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు రాష్ట్రం నుంచి ఇల్లెందు మున్సిపల్ చైర్మెన్ మున్సిపల్ చైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావుకు ఆహ్వానం అందించడంతో ఇల్లెందు మున్సిపాలిటీకి అరుదైన గౌరవం దక్కిందని పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఈ సమావేశాలలో ఆర్థిక సంఘం నిదుల కేటాయింపు, ఖర్చులకు సంబందించి సలహాలు, సూచనలను అందించాల్సి ఉంటుంది. మున్సిపల్ చైర్మెన్‌కు సీడీఎంఏ కమినర్ చైర్మెన్ వీపి.గౌతమ్ సదస్సుకు హాజరవ్వాల్సిందిగా ఆహ్వానం పంపించారు.

## భారీ వర్షాల కారణంగా ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు

వైరా, సెప్టెంబర్08,ప్రభాతవార్త: వైరా మండలం స్నానాల లక్ష్మీపురం, కెసి సిరిపురం గ్రామ



రహదారుల్లో ఉన్న బ్రిడిజ్ర వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి నీటి ప్రవాహం పెరిగింది. ఈ క్రమంలో ఈ మార్గంలోకి వెళ్లే రహదారి రాకపోకలు నిలిచిపోయాయి. పైన ఉన్న చెరువులో అలుగులు పారడంతో ఈ వాగు నీటి ప్రభావం పెరిగింది. దీంతో సంబంధిత భారీ వర్షాల కారణంగా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## వైరాలో భారీ వర్షానికి కూలిన ఇంటి పైకప్పు

వైరా, సెప్టెంబర్08,ప్రభాతవార్త:



వైరా మండల కేంద్రంలోని 13వ వార్డులో షేక్ అబ్దుల్లా ఇళ్ళు గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఆదివారం ఉదయం పైకప్పు కూలింది. ఒక్కసారిగా పైకప్పు కూలడంతో ఇంట్లో ఉన్న పలువురికి స్వల్ప గాయాలయ్యాయి.

## అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత

### - వివరాలు వెల్లడించిన డీఎస్పీ రెహమాన్

జూలూరుపాడు, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త: అక్రమంగా తరలిస్తున్న గంజాయిని జూలూరుపాడు ఎస్సై రాణా ప్రతాప్, సీసీఎస్ సంయుక్తంగా దాడులు నిర్వహించి ఆదివారం అక్రమంగా రవాణా చేస్తున్న గంజాయిని పట్టుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జూలురుపాడు పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ వివరాలు వెల్లడించారు. ఆదివారం ఉదయం 11.30 గంటల సమయంలో కొత్తగూడెం నుంచి ఖమ్మం వైపుగా ఒక కారులో గంజాయి రవాణా చేస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై తన సిబ్బంది ప్రసాద్, ఉపేందర్లతో కలిసి మాటు వేశారు. ఒక వైక్‌పై స్టేషన్ నుంచి ఒక కిలోమీటర్ల దూరంలో ముందుకు చేరుకొని సిల్వర్ కలర్ ఇన్నోవా కారు కోసం వేచి ఉన్నారు. ఈ సమయంలో బైక్‌పై ఒక వ్యక్తి వేచి ఉన్నట్లు తెలుసుకొని సదరు వ్యక్తిని పట్టుకున్నారు. వెంటనే కారును కూడా పట్టుకున్నారు. కారులో డ్రైవర్ ఉండగా డ్రైవర్‌ను దిగమని చెప్పగా అతను తెలుగులో మాట్లాడుతూ మన తెలుగు వ్యక్తి మాదిరిగా కనిపిస్తుండి కారు నంబర్ కూడా ఏపీగా ఉంది. వెంటనే కారును సోదా చేయగా నాలుగు ప్యాకెట్ల గంజాయి లభించింది. సుమారు 246 కేజీల గంజాయిని రవాణా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించి పట్టుకున్నారు. కారుతో పాటు బైక్, నాలుగు ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.



# నేరాలు-దారుణాలు

## కొత్తగూడెంలో భారీగా సారాబెల్లం పట్టివేత

కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త: కొత్తగూడెం మేదరబస్తీ ఏరియాలో శనివారం రాత్రి 8.30 గంటలకు సమాచారం మేరకు రావడంతో పది లీటర్ల నాటుసారాయి, 70 కేజీల



పట్టిక, 3740 కేజీల (బెల్లం సుమారు రెండు లక్షల 50 వేల రూపాయలు), టాటా ఇంట్రా వాహనంలో ఆంధ్రా నుంచి తెలంగాణకు అక్రమంగా రవాణా చేస్తుండగా కొత్తగూడెం ఎక్సైజ్ సీఐ జయశ్రీ, వారి సిబ్బంది వాహనాన్ని పట్టుకొని సీజ్ చేయడం జరిగింది. ఈ బెల్లాన్ని ఆంధ్రప్రదేశ్ తణుకు నుంచి తీసుకొని వచ్చారని నేరస్తులు తెలిపారు. ఏలూరు జిల్లా అకిరాపల్లికి చెందిన షేక్ బాజీగా గుర్తించారు. ఈ తనిఖీల్లో సీఐతో పాటు హెచ్‌సీ ప్రకాష్, కిరణ్, సత్యనారాయణ, సాయిపల్లవి పాల్గొన్నారు.

## కరెంట్ షాక్‌తో వృద్ధురాలి మృతి

పెనుబల్లి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త మండల పరిధిలోని లంకాసాగర్ ఆల్ట్రాసీడ్స్ మొక్కజొన్న ఫ్యాక్టరీలో ఆదివారం కరెంట్ షాక్ తగిలి కోటగిరి సత్యావతి (70) అనే మహిళ



మృతిచెందిన సంఘటన చోటు చేసుకుంది.. మృతురాలి కుమారుడు వెంకటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని బయ్యన్నగూడెం గ్రామానికి చెందిన మృతురాలి భర్త కోటగిరి సత్యనారాయణ భార్యతో లంకాసాగర్ రోడ్డులో ఉన్న చెన్నై సీడ్స్ మొక్కజొన్న కంపెనీలో వాచ్‌మెన్‌గా గత పది ఏళ్ళుగా పనిచేస్తూ కంపెనీలోనే ఉంటున్నారు. ఆదివారం ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌తో ఆమె అక్కడికక్కడే మృతిచెందింది. కుమారుడు వెంకటేశ్వరరావు ఫిర్యాదు మేరకు పోలీస్‌లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

చంద్రుగొండ, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త: మండలంలోని తిప్పనపల్లి ప్రధాన సెంటర్‌లో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. చంద్రుగొండ ఎస్సై గంజి స్వప్న తెలిపిన వివరాలిలా ఉన్నాయి... ఖమ్మం జిల్లా కల్లూరు గ్రామానికి చెందిన ఇనుముల రామకృష్ణ, ఇనుముల నాగేశ్వరరావులు ద్విచక్రవాహనంపై చంద్రుగొండ మండలం రేపల్లెవాడ గ్రామానికి వెళ్లి తమ బందువుల వద్ద మేకను కొనుగోలు చేసి తిరిగి వస్తున్నారు. తిప్పనపల్లి ప్రధాన సెంటర్‌కు రాగానే చంద్రుగొండ వైపు నుంచి వస్తున్న బొలేరో వాహనం బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఇనుముల నాగేశ్వరరావు సోదరుడు రవికుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై స్వప్న తెలిపారు.








## గోదావరి వరదకు మర ఇంజన్ పడవ, వలలు గల్లంతు

**-లబోదిబోమంటున్న మత్స్యకారుడు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*
చేపల వేటనే జీవనాధారంగా చేసుకుని జీవిస్తున్న ఒ మత్స్యకారుడి మర ఇంజన్ పడవ వలలు అకస్మాత్తుగా వచ్చిన గోదావరి వరదకు కొట్టుకుపోవడంతో ఆ మత్స్యకారుడు ఆవేదన వర్ణనాతీతం. మండల పరిధిలోని దంతెనం గ్రామానికి చెందిన గొమ్మెడి సత్యబాబు అనే మత్స్యకారుడు ప్రతి రోజు సమీపంలోని గోదావరిలో చేపల వేట చేస్తూ జీవనం సాగించేవాడు. ఆ క్రమంలో గోదావరి ఒడ్డున రోజులాగే తన మర ఇంజన్ పడవ, పడవలో వలలు పెట్టి ఇంటికి వచ్చాడు. కానీ అకస్మాత్తుగా రాత్రి సమయంలో గోదావరి ప్రవాహం పెరగడంతో ఆ వరదలో పడవ, వలలు కొట్టుకుపోయాయి. మరుసటి రోజైన ఆదివారం చేపలవేటకు అని బయలుదేరి గోదావరి ఒడ్డుకు వెళితే తన పడవ, వలలు కనిపించకపోవడంతో ఆందోళనకు గురయ్యాడు. దీంతో గోదావరి పరివాహక గ్రామాలు వెతకసాగాడు. ఎక్కడ పడవ, వలల జాడ లేకపోవడంతో వరదలకు కొట్టుకుపోయి ఉంటుందని భావించాడు. సుమారు రూ.2లక్షలు ఆ మత్స్యకారుడు నష్టపోయాడు. దీంతో దిక్కుతోచని స్థితిలో ఆ మత్స్యకారుడు తన బాధను సమీప బంధువులకు, గ్రామస్తులకు తెలిపాడు. ప్రభుత్వం ఆ మత్స్యకారుడి కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

## స్టోర్‌లైన్ గణపతికి ప్రత్యేక పూజలు

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



విఘ్నాలను ప్రసాదించే విఘ్నేశ్వరుడు శనివారం భక్తుల మధ్య అంగరంగ వైభవంగా డప్పు చప్పుళ్ళ నడుమ వెంచేశారు. ఈ సందర్భంగా పలు మండప కమిటీ నిర్వాహకులు ప్రత్యేకంగా మండపాలను ఏర్పాటు చేసి మహాగణపతిని ఆశీనులను చేశారు. ఈ తరుణంలో భద్రాచలం పట్టణ శివారు ప్రాంతమైన ఎటపాక కాలనీలో గల స్టోర్‌లైన్ గణపతి మండప నిర్వాహక కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన మండపంలో విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. ద్వాదశ జ్యోతిర్లింగ చిన్న అరుణాచల వ్యవస్థాపకుడు శివనాగస్వామి అర్చకులుగా వ్యవహరించారు. గణపతి ప్రతిష్ట మహోత్సవ పూజ, భక్తుల, మండప కమిటీ సభ్యుల గోత్రనామార్చన, తదితర పూజా కార్యక్రమాలను వైభవోపేతంగా నిర్వహించారు. శివనాగస్వామి మంత్రోచ్ఛరణలను భక్తులు తన్మయత్వంతో పులకరించిపోయారు. తదుపరి మహాగణపతి జీవిత ప్రాశస్త్యాన్ని వివరించారు. భక్తులు తీసుకువచ్చిన ప్రసాదాలను స్వామివారికి నివేదన చేశారు. అనంతరం భక్తులు స్వామి వారిని సేవించి తరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు యాదా ఆదిత్య, భూక్య కిషోర్, భూక్యా కిరణ్, బానోత్ రాముడు, ఆకుశెట్టి రాము, కురినాల నాగేంద్ర, సంతపురి శ్రీను, కొరకాసు ఫణీంద్ర, మోతుర్కారి శ్యామ్, మేకల వెంకటేశ్వర్లు, సంగం బాలు, సంతపురి వెంకట్ (నాని), యెర్రంశెట్టి నవీన్, గుమ్మడి నర్సింహారావు, సంగం రాము, దార్ల బాలరాజు, బానోత్ జయంత్, సొల్లేటి శ్రీశ్రీ, మోతుర్కారు, సాయి, పెద్దినేని పవన్, దామోదర్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా భద్రాద్రి రామయ్య సువర్ణ పుష్పార్చన

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో ఆదివారం స్వామి వారికి అర్చకులు సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. ఉదయం 4 గంటలకే అర్చకులు ఆలయ తలుపులు తెరిచి స్వామి వారికి సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం ఆరాధన సేవా కాలం, నిత్యబలిహరణం, పవిత్ర గోదావరిజలాభిషేకం తదితర పూజాది కార్యక్రమాలు యధావిధిగా నిర్వహించారు. అనంతరం రామయ్య నిత్యకళ్యాణాన్ని బేడా మండపంలో కన్నులపండువగా నిర్వహించారు. అనేకమంది దంపతులు శ్రీస్వామి వారి కళ్యాణాన్ని వీక్షించి తరించారు.


# మండపాల్లో కొలువు దీరిన గణనాధుడు

**-గణనాధునికి ఘనంగా భక్తుల నీరాజనం**

**-అనుమతుల నడుమ విగ్రహాల ఏర్పాటు**

**-ప్రశాంతంగా వేడుకలను నిర్వహించుకోవాలని పోలీసుశాఖ ఆజ్ఞలు**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*
శివపార్వతుల ప్రథమ తనయుడు .. విఘ్నాలను ప్రసాదించే విఘ్నేశ్వరుడు, కోరిన కోర్కెలు తీర్చే గణనాధుడు భక్తుల మధ్యకు విచ్చేసారు. శనివారం వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని భద్రాచలం పట్టణంలోని వాడవాడల్లో, చుట్టుపక్కల గ్రామాల్లో ఉత్సవ కమిటీలను ఏర్పాటు చేసుకుని నవరాత్రులను ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునేందుకు కంకణబద్ధులు అయ్యారు. విఘ్నేశ్వరుడిని కొలువు దీరేందుకు ఏర్పాటు చేసిన మండపాలను పోటాపోటీగా ఆకర్షణీయంగా అలంకరించారు. ముందుగా స్వామి వారికి విగ్రహాల తయారీ కేంద్రం నుంచి ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్లలో మండపాల వద్దకు తీసుకుని వచ్చారు. తమ వద్దకు వచ్చిన స్వామి వారికి మహిళలు హారతులు ఇచ్చి, గుమ్మడికాయలతో దిష్టితీసి నీరాజనం పలికారు. స్వామి వారిని ట్రాక్టర్లలో నుంచి జై బోలో గణేష్ మహరాజ్ కీ జై అంటూ స్వామి వారిని మండపాల్లో ఆశీనులను చేశారు. విగ్రహదాతలు, కమిటీ నిర్వాహక అధ్యక్షులు, తదితర దంపతులు పీటలపై కూర్చొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అర్చకస్వాములు గణనాధుని జీవిత ప్రాశస్త్యాన్ని భక్తులకు వివరింపజేశారు. అనంతరం కమిటీ సభ్యులు, భక్తుల గోత్రనామాలపై ప్రత్యేక పూజా కార్యక్రమా లను నిర్వహించారు. భక్తులందరూ స్వామి వారికి ప్రత్యేకమైన ఉండ్రాళ్ళు, పులిహోర తదితర ప్రసాదాలను స్వామి వారికి నివేదించారు. మండపాల వద్ద కమిటీ నిర్వాహక సభ్యులు అర్చకస్వాములచే రోజుకో కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహిస్తున్నారు. భద్రాచలం పట్టణంలోని భద్రాద్రి కా మహారాజ్, బాలయూత్, గణేష్‌యూత్, ఎం.బి.సీ యూత్, పాత మార్కెట్ వర్తక సంఘం, కింగ్స్ యూత్, యంగ్ బాయ్స్, పవర్‌బాయ్స్, ఇండస్ట్రీరియల్ ఏరియా, యూ.బి.రోడ్డు, జీ.కే. యూత్, ఫ్రెండ్స్ యూత్, ఇందిరా మార్కెట్, న్యూమార్కెట్, తాతగుడిసెంటర్, కామ్రేడ్ బాయ్స్, ఏ.డీ.ఎస్ బాయ్స్, జీ.కే.యూత్, కే.టీ.పీ యూత్ సుభాష్‌నగర్, కేటీపీ యూత్, సాయియూత్, మల్టీ యూత్, తదితర యూత్, సంఘాల ఆధ్వర్యంలో వినాయకుని మండపాలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా పట్టణంలోని డా.ఆర్.నాగేశ్వరరావు వీధి ఆశనగర్ కాలనీ నందు భద్రాద్రి కా మహరాజ్ కమిటీ ఆధ్వర్యంలా లాల్బాయుగచ రాజా విగ్రహాన్ని ముంబై నుంచి భద్రాచలంకు తెప్పించారు. ఈ విగ్రహం మొంబై, భద్రాచలంలో మాత్రమే ఉండడం విశేషం. స్థానిక శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు, ఏఎస్పీ అంకిత్‌కుమార్ సంక్వార్ చేతులమీదుగా ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమం చేయగా, ఎమ్మెల్యే డా.తెల్లం దంపతులు పాల్గొని అఖండ దీపారాధన, పూజా కార్యక్రమాలు నిర్వహించారు.





**-ప్రశాంతంగా వేడుకలను నిర్వహించుకోవాలని పోలీసుశాఖ ఆజ్ఞలు**

గణపతి నవరాత్రి మహోత్సవాలలో భాగంగా ప్రభుత్వ యంత్రాంగం పలు నిబంధనలు విధించారు. వినాయక విగ్రహాల ఏర్పాటుకు, మండపాల నిర్మాణానికి పోలీసు శాఖ అనుమ తులు తీసుకోవాలని,



ఉత్సవ కమిటీ సభ్యులు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని, అనుమతులు లేకుండా మండపాలను ఏర్పాటు చేయకూడదని, బాణాసంచా కాల్చేందుకు, డీజేలు ఏర్పాటు చేసుకునేందుకు అనుమతి లేదని సూచించారు. పట్టణంలో, పట్టణ శివారులో, ఏ ఏ కాలనీల్లో ఎన్ని మండపాలు ఏర్పాటు చేశారనే అంశంపై ఏఎస్పీ అంకిత్‌కుమార్ సంక్వార్, సీ.ఐ సంజీవరావు ఆరా తీస్తున్నారు. అదేవిధంగా పోలీసు అధికారులు నిమజ్జన ఏర్పాట్లపై నిమగ్నమై ఉన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట ఏర్పాట్లను నిర్వహిస్తున్నారు.

# మండలంలోని పలు కార్యక్రమాల్లో పాల్గొన్న పాయం

**-సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన పాయం**

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*
మండలంలో ఆదివారం జరిగిన పలు కార్యక్రమాల్లో పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. మండలంలోని పలువురు సీఎం సహాయ నిధి ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. సారపాకలోని వరసిద్ది వినాయక మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. కమిటీ సభ్యులు ఆయనను సన్మానించారు. తాళ్ల గొమ్మూరు ఫంక్షన్ హాల్‌లో రామారస్వామి రెడ్డి దశ దినకర్మకు హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండల పరిధిలోని ఉప్పుసాక గ్రామంలో తుఫాను కారణంగా కిన్నెరసాని వాగులో చిక్కుకుపోయి గల్లంతయిన సాయి కృష్ణ కుటుంబానికి పరామర్శించారు. తక్షణసాయంగా రూ.10వేలు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఇదే విషయమై జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్‌తో చరవాణితో మాట్లాడారు. మృతుని కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని అన్నారు. ఉప్పుసాక గ్రామంలో విస్తృతంగా పర్యటించి స్థానికుల వద్ద నుంచి పలు సమస్యలపై వినతులు స్వీకరించారు. రహదారుల మరమ్మత్తు విద్యుత్తుస్థంభాల అవసరం తదితర సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే తుఫాను దాటికి పంట పొలాలు నష్టపోయిన రైతులను పరామర్శించారు. ఆయన వెంట నియోజకవర్గ నాయకులు మాజీ జెడ్పిటీసీ బట్ట విజయ్ గాంధీ, మండల అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, పినపాక నియోజకవర్గం టీపీసీసీ సభ్యుడు తాళ్లూరి చంద్రశేఖర్ చక్రవర్తి, మాజీ సొసైటీ చైర్మన్ పోతు రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, ఎన్టీయుసీ అధ్యక్షులు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మారం వెంకటేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ చైర్మన్ మహమ్మద్ ఖాన్, మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, యువజన నాయకులు భజన ప్రసాద్, బి బ్లాక్ అధ్యక్షుడు బెల్లంకొండ వాసుదేవరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు భజన సతీష్, బెల్లంకొండ రామారావు, ఎడమకంటి రోషిరెడ్డి, ఇంగువ రమేష్, బిజ్జం వెంకటేశ్వర్ రెడ్డి, సారెడ్డి అశోక్ రెడ్డి, నాగిరెడ్డి, కాటం వెంకట్రామిరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు పూలపల్లి సుధాకర్ రెడ్డి, మల్లు కృష్ణ, ప్రభాకర్, జితేందర్ రెడ్డి, మణికంఠ రెడ్డి, కుటుంబరావు, గంటా మల్లికార్జున్, ఈశ్వర్, శంకర్, మండల కమిటీ సభ్యురాలు కామేశ్వరి చౌదరి, కాంగ్రెస్ మహిళ నాయకురాలు తేజావత్ దేవి, ఒర్సు సైదులు, ధారావత్ రాములు, ప్రవీణ్, వెంకటేశ్వర్లు, గంట సాయి తదితరులు పాల్గొన్నారు.





## ఆర్‌జేఎం యూత్ ఆధ్వర్యంలో 21 అడుగుల గణపయ్య

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:*

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక మధురబస్తీలో వేంచేసియున్న శ్రీలక్ష్మీ గణపతి ఆలయ ఆవరణలో ఆర్‌జేఎం యూత్ ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాలుగా నవరాత్రులు ఏర్పాటు చేసి 31 సంవత్సరంలోకి అడుగేడుతున్న సందర్భంగా ఈ ఏడాది 21 అడుగులతో శివగణేష్ ప్రతిమను ప్రత్యేకంగా హైదరాబాద్ నుంచి తయారు చేసించి తీసుకొచ్చారు. 15 మంది యూత్ సభ్యులు శివగణేష్ దీక్ష తీసుకొని ఈ 11 రోజులు అతి





పవిత్రంగా పూజలు నిర్వహించడం జరుగుతుంది. వనిఆయక పూజలే కాక సామూహిక దీపోత్సవం, సామూహిక కుంకుమ పూజలు, సత్యనారాయణ స్వామి వ్రతాలతో పూరినత ఆధ్యాత్మికంగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. విగ్రహ దాతలు, బస్తీ వాసులు పాల్గొని పూజలు చేశారు. యూత్ సభ్యులు యెర్రా లింగేశ్వర్, నాగేందర్, ఆరవ విజయ్, కనకరాజు, జశ్వంత్, ధనుంజయ్, ధనుష్, విశ్వనాథ్, సర్వేశ్వర్, మైక్ శ్రీనివాస్, నరేష్, ధీరజ్, సాయి, సిద్దు, గంగా, చరణ్, హర్ష పాల్గొన్నారు.

## వినియోగదారులకు మరింత మెరుగైన నాణ్యమైన సేవలు అందించడమే సంస్థ లక్ష్యం

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:*

నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన నాణ్యమైన సేవలు అందించడానికి సంస్థ కట్టుబడి ఉంది. సేవలు అందించే క్రమంలో సంస్థ సిబ్బంది వినియోగదారులకు ఇబ్బంది కలిగేలా ప్రవర్తిస్తే ఉపేక్షించబోమని




యాజమాన్యం తేల్చి చెప్పింది. సంస్థలో అవినీతి నిర్మూలనకు ప్రత్యేక దృష్టి సారించామని, టీజీఎన్‌పీడీసీఎల్ సంస్థకు సంబంధించిన సిబ్బంది, అధికారులు అవినీతికి పాల్పడుతూ సేవలకు ప్రతిఫలంగా లంచం అడిగితే విజిలెన్స్ వింగ్ ఆధ్వర్యంలో పర్యవేక్షించబడుతుందని, 9281033233 నంబర్‌కు, లేదా అవినీతి నిరోధక శాఖ టోల్ ఫ్రీ నంబర్ 1064కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. సంస్థ పరిధిలో విద్యుత్ విని యోగదారులకు ఉత్తమమమైన సేవలలో భాగంగా కాల పరిమితికి లోబడి సేవలు అందించాలని, ఉల్లంఘిస్టే కఠిన చర్యలు ఉంటాయని, వినియోగదారుల ఫిర్యాదులను పరిష్కరించడాని ఎన్‌పీడీసీఎల్ గ్రీవెన్స్ పోర్టల్ పెట్టడం జరిగిందని, ఇందులో సమస్యలను పరిష్కరించుకోవచ్చని వివరించారు.

## వినాయక చవితి పూజల్లో పాల్గొన్న కాపు దంపతులు

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:*

వినాయక చవితి పర్వదినం సందర్భంగా రామవరం 6వ వార్డులో వినాయక మందిరంలో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.



మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ దంపతులు పాల్గొని పూజలు చేశారు. రామవరం 6వ వార్డులో గత 33 సంవత్సరాల నుంచి గణేష్ ఉత్సవాలు జరుగుతున్నాయని, నవరాత్రుల ఉత్సవాలు దిగ్విజయంగా చేస్తున్నట్లు తెలిపారు. కొత్తగూడెం ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఉత్సవ కమిటీ సభ్యులు, పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## మత సామరస్యాన్ని చాటుదాం

**- ఊరూరా నవరాత్రి ఉత్సవాలు**

**- ఘనంగా నిర్వహించుకోవాలి**

**- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:*

కులమతాలకు అతీతంగా పండుగలకు జరుపుకొని మతసామరస్యాన్ని చాటుదామని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణ, పరిసర గ్రామాలు, బస్తీల్లో గణేష్ ఉత్సవ కమిటీలు



ఏర్పాటు చేసిన మంటపాలను సందర్శించి కమిటీలకు సందర్శకులకు, భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని శ్రీ విజయవిఘ్నేశ్వర స్వామి దేవస్థానంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ.... ప్రజాస్వామ్య భారతదేశంలో కులమతాలకు అతీతంగా సోదరభావంతో పండుగలు జరుపుకోవడం అనాదిగా వస్తున్న సంప్రదాయమని, ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఏటేటా రెట్టింపు ఉత్సాహంతో వేడుకలు జరపడం అభినందనీయమని అన్నారు. ప్రజలు భక్తి మార్గాన్ని ఎంచుకోవడం వల్ల రాగద్వేశాలకు దూరంగా ఉంటారని, తద్వారా సమాజంలో శాంతి నెలకొంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, కంచర్ల చంద్రశేఖర్‌రావు, పల్లపోతు సాయి, ఈవో రజిని, నిర్వాహకులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వరద బాధితుల కోసం విరాళాల సేకరణ

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:*

ఖమ్మం నగరంలో వరదల వలన సర్వం కోల్పోయిన బాధితుల సహాయార్థం శ్రీరామమంగాపురం గ్రామం లోని గణేష్ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో యువకులు, గ్రామస్తులు ఆదివారం గ్రామంలో విరాళాల సేకరణ ప్రారంభించారు. జిల్లా కలక్టర్ పిలుపు మేరకు వరద బాధితులకు సహాయం చేసేందుకు తాము ఈ విరాళాల సేకరణ కార్యక్రమం చేపట్టినట్లు వారు చెప్పారు.




## సింగరేణిలో సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రులను, కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలి

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:*

సింగరేణి సంస్తలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు, కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని బీఎంఎస్ నాయకులు కోరారు. ఏబీకేఎంఎస్ బీఎంఎస్ ఆధ్వర్యంలో కార్మికుల జాగరణ కార్యక్రమంలో



భాగంగా మెయిన్ వర్క్‌షాప్‌లో గేట్ మీటింగ్ ను జీవీ కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎంఎస్ కార్యదర్శి మాధవ్‌నాయక్



మాట్లాడుతూ... కోలిండియాలోని అన్ని కంపెనీల్లో, సింగరేణిలో మూడు రీజియన్లలో కొత్తగూడెం, రామగుండం, శ్రీరాంపూర్‌లో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులను ఏర్పాటు చేయాలని, కేంద్రీయ విద్యాలయాలు నిర్మించాలని కోరారు. తగినంత వైద్యాధికారులను, పారామెడికల్ సిబ్బందిని నియమి ంచాలని, ఆస్పత్రిలోని తగిన మోతాదులో నాణ్యమైన మందులు అందుబాటులో ఉండాలని డిమాండ్ చేశారు. అనంతరం అధికారులకు వినతి పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో సంగం చందర్, ఠాకూర్, కనుకుంట్ల రాజేష్, అల్లి ప్రకాష్‌రావు, ఇనప నూరి నాగేశ్వరరావు, సృజన్, రాకేష్, రాజమౌళి పాల్గొన్నారు.

## పీవీకే 5 మైన్ పనులను పరిశీలించిన రజాక్

*రుద్రంపూర్, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:*

పీవీకే 5 గనిలో కంటీన్యూయస్ మైనర్, ఎల్‌హెచ్‌డీ మిషన్‌తో బొగ్గు ఉత్పత్తి చేస్తున్నారు. పీవీకే 5 గని చాలా పెద్ద మైన్. ఈ మైన్‌లో బొగ్గు ఉత్పత్తి తీయడం తేలికైన విషయం కాదని, అయినా పీవీకే 5 కార్మికులు, అధికారులు, సూపర్‌వైజర్లు, గెయిన్‌వెల్ సిబ్బందితో కలిసి సమన్వయం చేసుకుంటూ మెరుగైన ఉత్పత్తిని సాధిస్తున్నారు. పీవీకే 5 భవిష్యత్తుకు ఎలాంటి ఢోకా లేదని కార్మికులు ఆందోళనలు చెందాల్సిన అవసరం లేదని ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ అన్నారు. శనివారం చిలక రాజయ్యతో కలిసి అండర్‌గ్రౌండ్‌లో కంటీన్యూయస్ మైనర్ పనులను పరిశీలించారు. వెంటిలేషన్ సేమస్యను పరిష్కారం చేయాలని గని మేనేజర్ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగార్జున, సవీర్, వెంకటేశ్వర్లు, బాలు, ఆల్తాఫ్, రఫీ, వెంకటేశ్వర్లు, వినీత్, రామోజీరావులు పాల్గొన్నారు.



## గౌతంపూర్‌లో ఘనంగా వినాయక చవితి

*రుద్రంపూర్, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:*

కార్మిక ప్రాంతమైన గౌతంపూర్‌లో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీవరసిద్ధి విఘ్నేశ్వర స్వామి మంటపం గత ఏడు సంవత్సరాలుగా ఉత్సవాలు జరుపుకున్నారు. యువకులు, స్థానికులు పాల్గొని పూజలు చేశారు.



## ఆదిదేవుడు వినాయకుడి ఆశీస్సులే మనందరికీ శ్రీరామరక్ష

### - రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల

*పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:*
అందరి దైవం, ఆదిదేవుడు వినాయకుడి ఆశీస్సులే మనందరికీ శ్రీరామరక్ష అని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. వినాయక చవితి సందర్భంగా శనివారం పాల్వంచలోని పలు పానరంతాల్లో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి



ఉత్సవాల మంటపాల్లో కొత్వాల పాల్గొని పూజలు చేశారు. ఘనంగా నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. మున్సిపాలిటీ పరిధిలోని పాత పాల్వంచ, గాంధీనగర్, శివనగర్, రాంనగర్, కాంట్రాక్టర్స్ కాలనీ,



బొల్లోరిగూడెం, మార్కెట్ ఏరియా, రాహుల్‌గాంధీనగర్, చాకలిబజార్, వరనతక సంఘం నపాంతాల్లో ఏర్పాటు చేసిన 25 మంటపాల్లో జరిగిన పూజల్లో కొత్వాల పాల్గొన్నారు. ఈసందర్భంగా కమిటీ నిర్వాహకులు కొత్వాలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎర్రంశెట్టి ముత్తయ్య, కొత్వాల సత్యనారాయణ, కొండం వెంకన్న, నూకల రంగారావు, సాదం రామకృష్ణ, తుమ్మల శివారెడ్డి, ఎస్వీఆర్‌కే ఆచార్యులు, వై.వెంకటేశ్వర్లు, కందుకూరి రాము, పైడిపల్లి మహేష్‌లు పాల్గొన్నారు.

## వినాయక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని

*పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:*
గత 50 సంవత్సరాల నుంచి పాల్వంచలో మొట్టమొదటి సారిగా ఏర్పాటు చేస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల మంటపాన్ని ఎమ్మెల్యే



కూనంనేని సాంబశివరావు దర్శించారు. పాల్వంచ వర్తక సంఘం ఆద్వ ర్యంలో ఏర్పాటు చేసిన మంటపానికి చేరుకోగా ఉత్సవ కమిటీ సభ్యులు చలువాది ప్రకాష్, గూడెపు శ్రీనివాస్, వేద పండితులు నాని శర్మ ఆధ్వ ర్యంలో ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అష్టోత్తర నామ పూజ జరిపించితీర్ధపస్రాదాలు స్వీకరించారు. సాబీర్‌పాషా, ముత్యాల విశ్వ నాథం, పూర్ణ, ఉప్పుశెట్టి రాహుల్, దురగ్గిరాల సుదాకర్‌లు పాల్గొన్నారు.



## వనమా కాలనీలో వీధిలైట్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

*పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:*
మున్సిపాలిటీలోని వనమా కాలనీ ప్రధాన రహదారిలో వీధిలైట్లు మంజూరు చేయాలని నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు ఎస్‌జేకే అహనమద్, జై తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సయ్యద్ రషీద్‌లు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును కోరారు.



ఆదివారం ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రాన్ని అందించారు. పాల్వంచ పట్టణాంలోని కాంట్రాక్టర్స్ కాలనీ, కేఎల్ఆర్ బీ ఫార్మసీ కాలేజీ పక్కన ఉన్న చెరువు కట్టపై నుంచి వనమా కాలనీలోకి వచ్చే ప్రధాన రహదారిలో వీధిలైట్లు లేక అనేక సంవత్సరాలుగా స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కాలనీలోకి రావడానికి ఈ రోడ్డు ప్రధాన రహదారి అవడంతో కాలనీలోని చిన్నారులు వృద్దులు, మహిళలు పురుషులు రాత్రి పూట ప్రయాణిసునతన్న నేపద్యంలో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. త్వరలోనే వీధిలైట్లు ఏర్పాటు చేయిస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, అక్బర్, అహ్మద్, ఓంప్రకాష్, కొత్త సిద్దారెడ్డి, చిమ్మి నాయుడు, వెంకటేశ్వర్లు, ఏవీ రాఘవ, ఎండీ ఏజాజ్‌లు పాల్గొన్నారు.

## వరదబాధితులకు ఆర్థిక సాయం

*పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:*
కిన్నెరసాని ఉల్వనూరులో వస్తున్న వాగుల ఉద్ధృతితో అక్కడ ఉన్న




కుటుంబాలు కకావిలకమై దుర్భరమైన పరిస్థితుల్లో ఉన్నారు. వారిని వారి కుటుంబాలను ఆదుకోవడానికి ఎమ్మెల్యే కూనంనేని పిలుపు మేరకు వరనతక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాష్, ఆయన మిత్రులు కలిసి కొద్ది రోజులకు సరిపడా నిత్యావసరాలు అందించారు. మొత్తం 60 కుటుంబాలకు ఈ కిట్లను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముత్యాల విశ్వనాథం, అడుసుమల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణ, గిరి, పాషా, చాంబర్ ఆఫ్ కామర్స్ నుంచి చలువాదితో పాటు బచ్చు శ్రీనివాస్, గూడెపు శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## దివంగత రైతు నేతకు నివాలులర్పించిన కొత్వాల


*పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:*
పాత పాల్వంచ వాసి, దివంగత రైతు నాయకుడు వనమా వెంకటేశ్వరరావు సంవత్సరీకం సంతాప కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అల్లుళ్ల కొత్వాలతో పాటు కుమార్తె కొత్వాల విమలాదేవి, భార్య వనమా రాజేశ్వరి, కుమారులు వనమా సత్య శ్రీనివాసరావు (పెద్దబాబు), సత్య నారాయణ (చిన్నిబాబు), సంపత్‌కుమార్, కోడళ్లు శ్రీలక్ష్మీ, రత్నకుమారి, వర్ష పాల్గొన్నారు.






## ఎడతెరిపి లేని వర్షాలు... ఆందోళనలో ప్రజలు

*చంద్రుగొండ, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:*
చంద్రుగొండ మండలంలోని అన్ని పంచాయతీల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని మద్దుకూరు గ్రామంలో 93.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. వర్షాలకు



గ్రామాల్లోని రహదారులన్నీ వరదనీటితో నిండిపోయాయి. మద్దుకూరులోని జాతీయ రహదారి మలుపు వద్ద రెండు అడుగుల మేరకు వరదనీరు పవ్రహించింది. సీతాయిగూడెం నుంచి అయ్యన్నపాలెం వచ్చే రహదారిలోని వంతెనపై నుంచి వరదనీరు ప్రవహిస్తుండటంతో పంచాయతీ కార్యదర్శులు అ్రపమత్తమై ఆ రహదారికి ఎవరు వెళ్లకుండా ట్రాక్టర్లు అడ్డు పెట్టారు. పోకలగూడెం నుంచి బాల్యాతండా, గానుగపాడు నుంచి కాకర్ల, గానుగపాడు నుంచి అన్నారుతండా గ్రామాల్లోని కల్వర్టులపై నుంచి వరదనీరు ప్రవహిస్తుండటంతో ఆ రహదారుల నంచి ఎవరు వెళ్లకుండా పోలీసులు కాపలా ఉన్నారు. పోకలగూడెంలో పలువురి ఇళ్లల్లోకి నీళ్లు చేరాయి. మండల అధికారులు అప్రమత్తమై ఎలాంటి ప్రమాదం జరగకుండా చర్యలు చేపట్టారు.

## శభాష్ జూలూరుపాడు పోలీసులు...

### - ఎస్సై రాణాను అభినందించిన డీఎస్పీ

*జూలూరుపాడు, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:*
శనివారం రాత్రి వాగులు పొంగడంతో అటవీ ప్రాంతంలో చిక్కుకున్న 300 మేకలు, గొర్రెలు, 9 మంది కాపరులను చాకచక్యంగా వాగులు దాటించి కాపాడిన జూలూరుపాడు ఎస్సై రాణా ప్రతాప్‌ను శభాష్ అని పలువురు కొనియాడారు. వివరాలిలా ఉన్నాయి. భారీ వర్షం కారణంగా అటవీ ప్రాంతంలోని ఎలకలొడ్డు సమీపంలో పోలవరం చెరువులో ఉన్న వాగులు వరద ఉద్ధృతి ఒక్కసారిగా పెరిగింది. ఉదయం వాగు అవతలి వైపునకు మేతకు వెళ్లిన 300 మేకలు, గొర్రెలు తొమ్మిది మంది కాపరులను వాగుకు వతలి వైపు అడవిలో చిక్కుకుపోయారు. వాగు ఒక్కసారిగా భారీగా వరద రావడంతో వాగు దాటేందుకు చీకటిలో అవకాశం లేకుండా పోయింది. దీంతో కాపరులు భయాందోళన చెందారు. సమాచారం తెలుసుకున్న ఎస్సై రాణా ప్రతాప్ తన సిబ్బందితో కలిసి హుటాహుటిన అక్కడికి చేరుకొని పోలీసు వాహనాల వెలుతూరులో వాగులకు అవతలి వైపుకు సురక్షితంగా తీసుకొచ్చారు. భయాందోళనకు గురైన కాపరులకు ధైరనయం చెప్పి పంపించారు. ఎస్సై, సిబ్బంది పనితీరుకు కొత్తగూడెం డీఎస్పీఅబ్దుల్ రెహమాన్ ప్రత్యేకంగా అభినందించారు.



## విద్యుత్ అధికారులపై డిప్యూటీ సిఎం భట్టికి ఫిర్యాదు

బోనకల్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

కరెంట్ మీటర్ దరఖాస్తుపై సంతకం కావాలంటే డబ్బులు అడిగిన లైన్ఇన్స్పెక్టర్పై వినియోదారున్ని తప్పుదోవ పట్టించిన ఏఈపై తగిన చర్యలు తీసుకోవాలని రావినూతల గ్రామ వాసి గుగులోత్ మురళీ ఫిర్యాదు



చేశాడు. సెకండ్ క్యాటగిరి మీటర్ కోసం రావినూతలకు చెందిన గుగులోత్ మురళీ దరఖాస్తు చేసుకోగా లైన్ ఇన్స్పెక్టర్ ఆన్లైన్ విధానం వచ్చిన తర్వాత కరెంట్ స్థంభం నుంచి 30 మీటర్ల లోపు ఉంటేనే కనెక్షన్ ఇస్తా మని లేకపోతే 3వేల రూపాయలు ఇస్తే దరఖాస్తుపై సంతకం చేస్తానని డబ్బులు అడిగాడు. తాను ఇవ్వలేనని చెప్పడంతో ఏఈతో మాట్లాడుకోండని చెప్పడంతో ఏఈ వద్దకు వెళ్లడంతో ఇవ్వడం కుదరని తమ సంతకం లేకపో యినా ఆన్లైన్ చేసుకోవచ్చని వినియోగదారుడు మురళీని తప్పుతోవ పట్టిం చారు. బోనకల్ మండల పర్యటనకు వచ్చిన డిప్యూటీ సిఎంకు డబ్బులు అడిగిన లైన్ఇన్స్పెక్టర్పై వినియోదారుని తప్పుదోవ పట్టించిన ఏఈపై దరఖాస్తు రూపంలో తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

## ఘనంగా సత్తెపల్లి రామకృష్ణ వర్ధంతి

బోనకల్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

విద్యుత్ పోరాట అమరుడు సత్తెనపల్లి రామకృష్ణ వర్ధంతిని బోనకల్ మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 2000 సంవత్సరంలో విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెంచిన రాష్ట్ర ప్రభుత్వంపై సిపిఎం ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, ఆ ఉద్యమంలో ఉద్యమకారులపై రాష్ట్ర ప్రభుత్వం విచక్షణా రహితంగా కాల్పులు జరిపిందని, ఈ ఉద్యమంలో సత్తెనపల్లి రామకృష్ణ మరణించారని, అనేక మంది గాయాలతో శాశ్వత వికలాం గులుగా మారారని అన్నారు. ఆ ఉద్యమం చరిత్రలో మరిచిపోలేదని, ఆ నాటి ఉద్యమ జ్ఞాపకాలు తెలిపారు. అనంతరం సత్తెనపల్లి రామకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం బోనకల్ మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, గిరిజన సంఘం జిల్లా నాయకులు గుగులోత్ పంతు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బంధం శ్రీనివాసరఆవు, బోనకల్ మాజీ సర్పంచ్ భూక్యా జాలు, మండల కమిటీ సభ్యులు తెల్లాకుల శ్రీనివాస్, ఏసుపోగు బాబు, మోటమర్రి శాఖ కార్యదర్శి పిక్కల సీతా రాములు, ఉప్పర శ్రీను నివాళ్లర్పించారు.

## కుటుంబానికి ఆర్థిక సాయం

బోనకల్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

గోవిందాపురం(ఎ) గ్రామానికి చెందిన షేక్ నాగుల్ మీరా గత సంవత్సరం విద్యుత్ షాక్తో మృతి చెందాడు. డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో నాగుల్ మీరా భార్య షేక్ షాహినాకు ఆర్థిక సాయం అందజేశారు. గోవిందాపురం గ్రామానికి చెందిన బాగం నాగేశ్వరరావు వారి తండ్రి బాగం నాయుడు, చెల్లెలు విమల జ్ఞాపకార్థం ఐదువేల రూపాయలను అందజేశారు. బోనకల్ మండల ఎమ్మార్వో, ఆర్ఐ, పిసిసి సభ్యులు పైడిపల్లి కిశోర్, మండల అధ్యక్షులు పైడిపల్లి కిశోర్, మండల పార్టీ అధ్యక్షులు గాలి అధ్యక్షులు గాలి దుర్గారావు, కర్నాటి రామ కోటేశ్వరరావు సమక్షంలోఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో గోవిందాపురం గ్రామశాఖ అధ్యక్షులు బాగం అప్పారావు, ఎస్సి సెల్ అధ్యక్షులు గండమాల రాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## ముంపు ప్రాంతాలను పరిశీలించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

మధిరరూరల్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:

మధిర మండలంలోని ఇల్లెందులపాడు, చిలుకూరు, దెందుకూరు గ్రామాల్లో ఆదివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పర్యటించి ముంపు ప్రాంతాలను పరిశీలించారు. ముందుగా ఇల్లెందులపాడు గ్రామంలోని ఓ కోల్డ్స్టోరేజీ సమీపంలో వర్షాలకు ముంపు బారీనపడిన ప్రాంతాన్ని పరిశీలించి అక్కడి ప్రజలకు ధైర్యం చెప్పారు. అనంతరం దెందుకూరు గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గల్లంతై మృతిచెందిన నన్నెబోయిన పద్మావతి కుటుంబాన్ని పరామర్శించారు. ప్రభుత్వసాయంగా రూ.ఐదులక్షల చెక్కును కుటుంబసభ్యులకు అందజేశారు. ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అలాగే గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పూర్తిస్థాయిలో పక్కా భవనాలు, తగినంత సిబ్బందిని, వైద్యపరికరాలను ఏర్పాటుచేయాలని వైద్యులు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన భట్టి విక్రమార్క పూర్తిస్థాయి అంచనా నివేదికలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా చిలుకూరు గ్రామ సమీపంలోని కూడలి వద్ద వైరా ఏరు, కట్టలేరు పొంగడంతో ముంపుకు గురైన పంటపొలాలను పరిశీలించారు. వరద ముంపు నష్టాన్ని అంచనా వేయాలని ఇప్పటికే అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. నష్టం తాలూకు వివరాలతో నివేదికలు సిద్ధం కాగానే పరిహారం అందిస్తామని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు తొండలగోపవరం-తొర్లపాడు గ్రామాల మధ్య వాగుపై నిర్మించిన కల్వర్టు కొట్టుకుపోయిన ప్రాంతాన్ని భట్టి విక్రమార్క పరిశీలించారు. కొట్టుకుపోయిన కల్వర్టుకు వెంటనే మరమ్మతులు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ



ఏడీఏ విజయచందర్, ఏవో డీఎన్కే.శ్రీనివాసరావు, తహసీల్దార్ రాళ్లబండి రాంబాబు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు సూరంశెట్టి కిషోర్, అద్దంకి రవికుమార్, దుంపా వెంకటేశ్వర్రెడ్డి, దారా బాలరాజు, కర్నాటి రామారావు, కోట వెంకటకృష్ణ, మువ్వా వెంకయ్యబాబు, నిడమానూరి వంశీకృష్ణ, పులిబండ్ల చిట్టిబాబు, చేబ్రోలు కృష్ణ, నరెడ్ల వెంకటరెడ్డి, షేక్.కన్నం, వాసిరెడ్డి రవికుమార్, నలమల బాబూరావు, బొబ్బిళ్ల వీర్ల వెంకయ్య, కాశిబోయిన శేషుకుమార్, చేబ్రోలు బాబూరావు, వేల్పుల సత్యనారాయణ, సాంబయ్య, లక్ష్మణ్బాబు, కోట డేవిడ్, బిక్షం, వేల్పుల ప్రవీణ్, పలువురు రైతులు పాల్గొన్నారు.








## మృతుడి కుటుంబానికి రూ.ఐదులక్షల చెక్కు అందజేసిన డిప్యూటీ సీఎం భట్టి

ఎర్రుపాలెం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:

ఇటీవల కురిసిన భారీ వర్షాలతో మండలంలోని భవానిపురం గ్రామానికి చెందిన మలిశెట్టి సాంబశివరావు వాగులో కొట్టుకుపోయి మృతిచెందాడు.



ప్రభుత్వం వచ్చిన రూ.ఐదులక్షల చెక్కును ఆదివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మృతుడి కుటుంబసభ్యులకు అందజేశారు. కుటుంబసభ్యులకు ఓదార్చి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్రెడ్డి, నాయకులు అనుమోలు కృష్ణారావు, బండారు నర్సింహారావు, మల్లెల లక్ష్మణ్రావు, నాగిరెడ్డి, దేవరకొండ రాజీవ్గాంధీ, శీలం శ్రీనివాసరెడ్డి, శీలం వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

అనంతరం మండలంలోని భీమవరం గ్రామంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పర్యటించారు. పొలాలకు ఇచ్చే విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటుచేయాలని పలువురు రైతులు భట్టి విక్రమార్కకు ఫిర్యాదు చేశారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలుగుకుండా చూడాలని, ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటుచేయాలని, రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఏడీఈ అనురాధ, ఏఈ శ్రీనివాస్ను ఆదేశించారు.

## పంట నష్టం అంచనా వేసి రైతులకు పరిహారం చెల్లించాలి

### సీపీఎం రాష్ట్ర నాయకుడు పొన్నం

ఎర్రుపాలెం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:

భారీ వర్షాలకు వరద ముంపు పంటపొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పంట నష్టం అంచనా వేసి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పొన్నం వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక రామిశెట్టి పుల్లయ్య భవనంలో అంగోతు వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన సీపీఎం ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడు రెవెన్యూ గ్రామాలకు ఒక విస్తరణ అధికారి మాత్రమే విధులు నిర్వహిస్తుండటంతో ముంపుకు గురైన పంటలను పరిశీలించడం సాధ్యం కావడం లేదని సంబంధితశాఖ అధికారులను పంటలను పరిశీలించటానికి ఎక్కువమందిని నియమించి రైతులందరికి న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి దీవెల వీరయ్య, నాయకులు సగ్గుర్తి సంజీవరావు, షేక్.నాగూల్మీరా, నాగులవంచ వెంకట్రామయ్య, గూడెల్లి నాగేశ్వరరావు, దూదిగం బసవయ్య, కోటి సుబ్బారెడ్డి, శ్యామలరావు, నక్కా పుల్లారావు, రాజేందర్ పాల్గొన్నారు.




# జోరువాన..!

**నీట మునిగిన పంట పొలాలు**
**లోతట్టు ప్రాంతాలు జలమయం**
**63.8 ఎంఎం వర్షపాతం నమోదు**
**గుబ్బలమంగమ్మ ఆలయం మూసివేత**



**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:**
మండల కేంద్రం అశ్వారావుపేటతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో విస్తారంగా వానలు కురుస్తున్నాయి. శనవారం కాస్త తెరపిచ్చింది అనుకున్న క్రమంలో మద్యాహ్నాం నుండి కుండపోత వర్షం పడింది. దాదాపు రెండు గంటలు వర్షం ఆగకుండా పడటంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. వాగులు వంకలు పొంగిపొర్లాయి. డ్రైనేజీలు నిండుకొని రోడ్లపై నుండి ప్రవహించాయి. ఆదివారం కూడా ఏకధాటిగా వర్షం పడటంతో జనజీవనం స్తంభించందిపోయింది. మండల పరిధిలోని గుర్రాలచెరువు నుండి నారంవారిగూడెం మద్య పోసిన రోడ్డు కొట్టుకుపోయింది. పాపిడిగూడెంలో రోడ్డుపై నుండి వరద నీరు పారింది. మల్లాయిగూడెం గ్రామంలో రోడ్లు కోతకు గురై ప్రమాదకరంగా తయారైంది. గృహ సముదాయాల్లో వరద నీరు చేరుకుంది. ఇదిలా ఉండగా ఎడతెరపి లేని వర్షాలతో మండల వ్యాప్తంగా సాగులో ఉన్న పలు పంటలు నీటమునిగాయి. జోరువానలు ఇప్పటికే వాగులు వంకలు పొంగి పొర్లుతుండగా చెరువులు, కుంటలు నిండుకుండలను తలపిస్తున్నాయి. ఇదిలా ఉండగా అశ్వారావుపేట మండలంలో 63.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయినట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

**గుబ్బలమంగమ్మ ఆలయం మూసివేత:**
భారీ వర్షాల నాపేథ్యంలో మండల శివారులో వేంచేసి ఉన్న శ్రీ గుబ్బల మంగమ్మ తల్లి ఆలయాన్ని నిర్వాహకులు మూసివేశారు. కొండ





వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో ఆలయానికి భక్తులు రావద్దని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.



## పోలీస్ సూచనలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలి:ఎస్పీ రోహిత్

**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:**
రాబోయే రెండు రోజులు భారీ వర్షసూచన ఉన్న నేపథ్యంలో ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమతంగా జిల్లా అధికారుల సూచనలు పాటించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అవసరమైతే తప్పా బయటకు రావద్దని, వరద నీటితో ప్రమాదకరంగా మారిన రోడ్లను దాటడానికి ప్రయత్నం చేయవద్దని సూచించారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు, నదులు, చెరువుల వద్దకు చూడటానికి వెళ్ళి ప్రమాదాలకు గురికావద్దని తెలిపారు. వర్షాలు తగ్గే వరకూ వ్యవసాయ పనులకు మరియు పశువులు కాయడానికి వెళ్ళకుండా ఊండాలని సూచించారు. ఇతర శాఖల అధికారుల సమన్వయంతో జిల్లా పోలీస్ శాఖ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. కావున లోతట్టు ప్రాంత ప్రజలు అధికారు సూచనలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు. అవసరమైతే ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన పునరావస కేంద్రాలకు తరలి వెళ్ళాలని విజ్ఞప్తి చేశారు. ఎవరికైనా విపత్కర పరిస్థితి ఎదురైతే 100కి ఫోన్ చేసి పోలీస్ వారి సేవలను పొందాలని ఎస్పీ పేర్కొన్నారు.

## అంబటి బ్రదర్స్ మనోధైర్యం - వరద బాధితుల సహాయార్థం

**జలదిగ్బంధంలో ఉన్న జలగంనగర్ వాసులకు చేయూత**
**అబ్బూరి వేశిక ఆధ్వర్యంలో 1000 మందికి అన్నదానం**

**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:**



గత వారం రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వరదల వల్ల పొంగి ప్రవహిస్తున్న ప్రవహిస్తూ జలదిగ్బంధంలో చిక్కుపోయిన వారికి మనోధైర్యం కల్పిస్తూ అండగా నిలిచారు. అంబటి బ్రదర్స్ నీళ్లలో చిక్కుకుపోయిన వారికి మనోధైర్యం కల్పిస్తూ అండగా నిలిచారు. అంబటి బ్రదర్స్ నీళ్లలో చిక్కుకొని చేతిలో చిల్లిగవ్వ లేక అల్లాడుతున్న అభాగ్యులకు మేము సైతం ముందుంటామని నిరూపించారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు అంబటి సుబ్బారావు అండ్ బ్రదర్స్ సంయుక్తంగా రాత్రింబవళ్లు కంటికి నిద్ర లేకుండా వరద బాధితుల వెంట నిలిచి తమ వంతు సహాయ సహకారాలు అందించి ఆదర్శంగా నిలిచారు. ఈ బ్రదర్స్ ప్రతినిత్యం జలగంనగర్ నిర్వాసితుల ప్రాంతానికి చేరుకొని వారి ఆర్తనాదాలు గోడు విని ఆదితుల ఇంటింటికి వెళ్లి వారి వివరాలు సేకరించి ప్రతిరోజు క్రమం తప్పకుండా అన్నదానం చేస్తూ ముందుకు సాగుతున్నారు. ఆదివారం అబ్బూరి వేసిక ఆధ్వర్యంలో కూడా సుమారు 1000 మందికి అన్నదానం కోసం పూర్తి స్థాయిలో తమ వంతు ఖర్చుపెట్టి అన్నిదానాల కన్నా అన్నదానం మిన్న అని నిరూపించారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో బాధితులకు బాసటగా నిలిచి హక్కున చేర్చుకున్న అంబటి బ్రదర్స్ మానవత్వానికి నిదర్శనం నిరాశ్రయులైన బాధితులు పూర్తిగా కోలుకునే వరకు వారికి కొండంతంగా ఉంటామని భరోసా కల్పిస్తూ మున్ముందు మేము సైతం ముందుంటామని వారందరికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు సప్పిడిప్రభాకర్, సలవాదిరాజేష్, అబ్బురి సత్యం, గొడ్డుగొర్ల గురవయ్య, కుమ్మరి లక్ష్మణ్, తూమాటి జయకృష్ణ, సలవాది మధు, సేగ్యం నరేష్, ఉండేటి కృష్ణ, అబ్బురి సుదీర్, కందుల సాయి, తూమాటి త్రినాథ్, కాంగ్రెస్ యువజన నాయకులు అంబటి ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# మధువన్‌లో పాచిపోయిన బిర్యాని

**- అవాక్కైన వినియోగదారుడు**
**- ఇదేమిటని అడిగితే నిర్లక్ష్యంపు సమాధానం**
**- ఆహార ప్రియుల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్న హోటళ్లు**
**- హోటల్‌లో వినియోగదారుడి ఆందోళన**
**- ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌కి ఫిర్యాదు చేసిన వినియోగదారుడు**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 8 – ప్రభాతవార్త:**
అసలే అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ప్రజలపై మరింత భారం మోపేలా జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని హోటళ్లు, రెస్టారెంట్‌లు తీరు కనిపిస్తోంది. ఎంతో ఇష్టంగా కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేద్దామని కొనుగోలు చేసిన వెజ్ బిర్యాని పాడైపోయింది. ఆదివారం కదా వెజ్ బిర్యాని చేద్దామని అనుకున్న వాళ్లు ఒక్కసారిగా షాక్ అయ్యారు. ఎన్నిసార్లు అధికారులు దాడులు నిర్వహించి ఫైన్లు విదించినా కానీ హోటళ్ల తీరు మారడం లేదు. పాచిపోయిన బిర్యాని, కూరలను విక్రయిస్తూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి...

కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లో ఉన్న మధువన్ ఫుడ్ ప్లాజాలో ఆదివారం మద్యాహ్నాం ఓ భోజన ప్రియుడు తన కుటుంబ సభ్యుల కోసమని వెజ్ బిర్యాని పార్శిల్ తీసుకున్నారు. ఇంటికి తీసుకెళ్లి పార్శిల్ ఓపెన్ చేసి చూడగా ఒక్కసారిగా దుర్గంధం వెదజల్లింది. ఇదేంటని ఒక ముద్ద నోట్లో పెట్టుకొని చూడగా పాచిపోయిన బిర్యాని ఉంది. వెంటనే కుటుంబ



సభ్యులను తినవద్దని చెప్పి ఆ బిర్యాని పార్శిల్‌ను అలానే పట్టుకొని మధువన్ ఫుడ్ ప్లాజాకు తీసుకొని వెళ్లి ఇదేంటని ప్రశ్నిస్తే వారు నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు.

**– ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌కు ఫిర్యాదు చేసిన వినియోగదారుడు**

మధువన్ హోటల్‌లో తాను తీసుకున్న వెజ్ బిర్యాని కుళ్లిపోయిందని, పాచిపోయిన బిర్యానిని తనకు ఇచ్చారంటూ సదరు వ్యక్తి ఖమ్మం ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌కు, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. అసలే జ్వరాల సీజన్, ఆపై వర్షాకాలం వేడివేడిగా తిందామని అనుకున్న తమకు చుక్కెదురైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేమిని హోటల్ యజమానిని ప్రశ్నిస్తే తమకేమీ తెలియదన్నట్లు బుకాయించారు. వెంటనే అక్కడ ఉన్న వర్కర్లను, తనకు పార్శిల్ ఇచ్చిన వారిని అడిగితే తమవద్ద తీసుకున్నట్లు చెప్పారు. అయితే కొత్తగూడెంలో ఏ హోటల్‌లో అయినా ఇలానే ఉంటోందని, ఇప్పటికే ప్రజలు భయపడుతుంటే తాజాగా మధువన్ హోటల్‌లో కూడా ఇలాంటి సంఘటన తారసపడటంతో ప్రజలు హోటళ్లకు వెళ్లాలంటేనే భయాందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి ఇలాంటి హోటళ్లపై దాడులు నిర్వహించి ఆహార ప్రియులకు నాణ్యమైన భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సంఘటనపై వివరణ కోసం సదరు హోటల్ యజమానిని వివరణ కోరేందుకు ఫోన్ చేయగా... ఆయన రెస్పాండ్ కాకపోవడం గమనార్హం.

**– మేమింతే... మా తీరు మారదు...**

ఏంటి.. మేమింతే.. మా తీరు మారదని క్యాప్షన్ పెట్టారు... ఇదేమన్న కొత్త సినిమానా అని ఆలోచిస్తున్నారా. లేదండి కొత్తగూడెంలోని హోటళ్ల యజమానులు, నిర్వాహకుల తీరు ఇలానే ఉందని చెప్పక తప్పడం లేదు. కొత్తగూడెంలోని ప్రజలు ఎక్కువగా బిర్యాని ప్రియులు. ఎందుకంటే సండే వచ్చిందంటే చాలు ఖచ్చితంగా బిర్యాని తినక మానరు. అందుకే కొత్తగూడెంలో ప్రతీ చోట పదుల సంఖ్యలో బిర్యానీ హోటళ్లు, చిన్న చిన్న బండ్లపై విక్రయించే వారు ఎక్కువయ్యారు. ఇప్పుడు తాజాగా 99 రూపాయలకే బిర్యాని అని బోర్డులు కూడా పెట్టారు. అయితే మొదట్లో బిర్యాని టేస్టు బాగానే ఉన్నా కానీ జనాలు పెరిగే కొద్ది, లేదా వండింది మిగిలితే వాటిని ఫ్రిజ్‌లో పెట్టి మరునాడు వేడి చేసి వడ్డిస్తున్నారని పలువురు చెప్తున్నారు. ఫుడ్ ఇన్‌స్పెక్టర్ స్థానికంగా లేకపోవడంతోనే హోళ్ల యజమానులు ఇలా రెచ్చిపోతున్నారని, అసలు కొత్తగూడెంలో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఉన్నారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌తో పాటు మున్సిపల్ అధికారులు దాడులు చేసి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. కేవలం జరిమానాలకే పరిమితం కాకుండా ఒకదానిపైనా అయినా వేటు గట్టిగా వేస్తే అప్పుడు అందరిలో మార్పు వస్తుందని పట్టణ ప్రజలు చెప్తున్నారు.

# తొలిరోజు విఫలం...!!

**కూల్చడానికి వచ్చారు పోల్చకుండానే వెళ్లారు**

**వరద ముంపు అక్రమణల తొలగింపులో అధికారుల వెనకడుగు**



**ఖమ్మం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** వరద ప్రభావిత ప్రాంతాల్లో నిర్మించిన అక్రమ నిర్మాణాలను తొలగించేందుకు వచ్చిన కార్పొరేషన్ అధికారులు ఎంత స్పీడ్‌గా వచ్చారో అంతే స్పీడ్‌గా ఒట్టి చేతులతో వెళ్లిపోయారు. ఐస్ ఫ్యాక్టరీ యజమాని అధికారుల ఫోన్ ఎత్తకుండా చుక్కలు చూపించాడు. ఈ ఘటన ఖమ్మంలోని కవిరాజ్‌నగర్‌లో చోటు చేసుకుంది. ఖమ్మంనగరంలోని ఇందిరానగర్ వద్ద ఉన్న వాగుపై అక్రమ నిర్మణాలను తొలగించేందుకు మున్సిపల్ అధికారులు ఆదివారం హడావుడి చేశారు. బల్లేపల్లి నుంచి లకారం ట్యాంక్‌బండ్‌కు వచ్చే కాలువ నాగార్జున ఫంక్షన్‌హాల్ వద్ద కొందరు అక్రమ నిర్మాణాలు చేపట్టారు. ఐస్ ఫ్యాక్టరీ కాలువపై నిర్మాణాలు చేశారు. వీటిని తొలగించేందుకు నగర పాలక సంస్థ అధికారులు జెసిబి సహాయంతో ఘటన స్థలానికి వచ్చారు. ఐస్ ఫ్యాక్టరీని తొలగించేందుకు సిద్ధమవుతు ఒడగా ఫ్యాక్టరీల్లో ఐస్ గడ్డలను తయారు చేసే రసాయనాల వాయు ట్యాంకును ఫ్యాక్టరీలో గుర్తించారు. ఈ ట్యాంకులో గ్యాస్ ఉందో లేదో కూడా అధికారులకు తెలియదు. జెసిబి సహాయంతో ఫ్యాక్టరీని తొలగిస్తే అమోనియం గ్యాస్ లీక్ అయి చుట్టూ ప్రక్కల ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుందని ఊహించి నిర్మాణాలు తొలగించ కుండా ఆగిపోయారు. ఫ్యాక్టరీ యజమానికి అనేకసార్లు ఫోన్ చేసినా కూడా స్పందించలేదు. ఇంటి అడ్రస్ పట్టుకొని ఆ యజమానిని ఫ్యాక్టరీ వద్దకు తీసుకు వచ్చేందుకు నామమాత్ర చర్యలు చేపట్టారు. టెక్నీషియన్ కోసం ప్రయత్నాలు చేశారు. టెక్నిషియన్ జాడ పట్టుకోలేకపోయారు. కోల్ట్ స్టోరేజ్ ఆపరేటర్‌ను రప్పించేందుకు నామమాత్రంగానే ప్రయత్నాలు చేసి వదిలేశారు. ఫ్యాక్టరీ సమీపంలోనే హై టెన్షన్ విద్యుత్, వైర్లు, ట్రాన్సా ర్మర్లు ఉన్నాయి. వాటిని తొలగించకుండానే ముందస్తు ప్రణాళిక లేకుండా అధికారులు హడాహుడిగా జెసిబిలు తీసుకొని కమీషనర్ ఆదేశాల మేరకు వచ్చామని అక్కడ హడాహుడి చేశారు. ఐస్ ఫ్యాక్టరీ యజమాని ఫోన్ ఎత్తకపోవడం, ప్రత్యామ్నాయంగా మరో టెక్నీషియన్‌ను రప్పించలేకపోవడం, విద్యుత్ ట్రాన్స ర్మర్‌ను, తీగలను తొలగించలేకపోవడం తదితర కారణాలతో మున్సిపల్ అధికారులు వచ్చిన దారినే వెళ్ళిపోయారు. అన్ని జాగ్రత్తలు తీసుకొని మరో రోజు అక్రమ నిర్మాణాలు తొలగించేందుకు వస్తారో లేదో కూడా ప్రశ్నార్ధకమే...తొలిరోజు చేసిన అధికారుల ప్రయత్నాలు విఫలం అయ్యాయి.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**

**ఖమ్మం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** భారీ వర్షాల నేపథ్యంలో నేడు (సోమవారం) జిల్లా, మండల స్థాయిలో చేపట్టే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి విషయాన్ని గమనించి కలెక్టరేట్‌కు గాని, మండల తహాశీల్దార్ కార్యాలయాలకు గాను రావద్దని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## నేడు విద్యా సంస్థలకు సెలవు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ఆదేశాలు**

**ఖమ్మం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** మున్నేరు పరివాహక ప్రాంతంలో గల ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, ఖమ్మం రూరల్ మండల పరిధిలోని అన్ని యాజమాన్య విద్యా సంస్థలకు నేడు (సోమవారం) సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని మిగిలిన మండలాల్లోని విద్యాసంస్థలు నేటి నుండి యధావిధిగా పనిచేస్తాయని కలెక్టర్ ఒక ప్రకటనలో అన్నారు. మండల విద్యాధికారులు తదనుగుణంగా చర్యలు తీసుకోవలసినదిగా కలెక్టర్ ఈ సందర్భంగా ఆదేశించారు.

## లైఫ్ జాకెట్లు, స్పీకర్లు పంపిణీ

**జిల్లా అటవీ అధికారి సిద్దార్ద్ విక్రమ్ సింగ్**

**ఖమ్మం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:**



ముంపు ప్రాంతాల్లో రెస్క్యూ ఆపరేషన్ సమర్దవంతగా చేపపట్టాలని జిల్లా అటవీ అధికారి సిద్దార్ద్ విక్రమ్‌సింగ్ అన్నారు. ఆదివారం జిల్లా అటవీ అధికార ముంపు ప్రాంతాల్లో రెస్క్యూ ఆపరేషన్ చేపట్టే సిబ్బందికి లైఫ్ జాకెట్లు, స్పీకర్లు జిల్లా అటవీ అధికారి ఛాంబర్‌లో పంపిణీ చేశారు. విధుల్లో అప్రమత్తంగా ఉంటూ, బాధలో ఉన్న ముంపు బాధితులకు మేమున్నాం అంటూ రక్షణ కల్పించి వారిలో మనోస్థైర్యం నింపాలని అటవీ అధికారి ఈ సందర్భంగా తెలిపారు.

## విద్యుత్‌శాఖకు అభినందనలు తెలిపిన గ్రామ ప్రజలు

**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:**



మండలంలో వరద ముంపు ప్రాంతాల్లో వరదల్లో మునిగిపోయిన లైన్లు, రైతుల యొక్క ట్రాన్స్ఫార్మర్లుకు కరెంట్ ఎలా ఇవ్వాలి అని ప్రతి ఒక్క గ్రామంలో జిల్లా విద్యుత్‌శాఖ సూపరిటెండ్ ఇంజనీర్ ఆదివారం సందర్శించి పలు సూచనలు చేశారు. గ్రామంలోని ప్రజలు 3రోజుల వరకు కరెంట్ రాదనుకున్న సందర్భంలో 8గంటల్లో విద్యుత్‌ను ప్రజలకు అందజేయడంలో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ విద్యుత్‌శాఖకు అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా ఎదులాపురం సెక్షన్‌లో ఉన్న కరెంటు వారు చాలా బాగా పనిచేస్తున్నారని కితాబిచ్చారు.

# ముంపు ప్రాంతాల్లో ముమ్మరంగా సహాయక చర్యలు







**సాధారణ స్థితికి వస్తున్న ముంపు ప్రాంతాలు**

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**

**ఖమ్మం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** ముంపు ప్రాంతాల్లో ముమ్మరంగా పారిశుద్ధ్య చర్యలు చేపడుతున్నట్లు, ప్రభుత్వ చర్యలతో పరిస్థితులు యధాస్థితికి వస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ తెలిపారు. పట్టణ ప్రాంతంతో పాటు గ్రామీణ ప్రాంతంపై ప్రత్యేకదృష్టి పెట్టి, పారిశుద్ధ్య పనులు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ఖమ్మం రూరల్ మండలం పెద్దతండ, పోలేపల్లి, తనగంపాడు, కస్నాతండ, తీర్ధాల గ్రామాల్లోని పలు ప్రాంతాలు భారీ వర్షాలు, వరదలతో తీవ్రంగా నష్టపోయాయని ఆయన అన్నారు. 65 మంది పంచాయితీ కార్యదర్శులను ముంపు ప్రాంతాలకు కేటాయించామన్నారు. పంచాయితీ కార్యదర్శులను వారికి కేటాయించిన ప్రాంతంలోనే నిరంతరం అందుబాటులో ఉంటూ బాధితులకు సైవలకై ఆదేశాలిచ్చామన్నారు. 195 పారిశుద్ధ్య కార్మికులు అదనంగా 327 మంది ప్రైవేటు, ఇతర కార్మికులను సేవలకు ఏర్పాటు చేస్తామన్నారు. 62ట్రాక్టర్లు, 36 ట్రాక్టర్ ట్యాంకర్లు, 31జేసిబిలు, 31దోజర్లు పూర్తి స్థాయిలో పారిశుద్ధ్య పనులకు వినియోగించినట్లు ఆయన తెలిపారు. వ్యర్ధాల తొలగింపు దోమల నియంత్రణకు బ్లిచింగ్,ఆయిల్‌బాల్స్ చల్లడం చేపడుతున్నట్లు ఆయన అన్నారు. నష్ట అంచనాలకు టీములను ఏర్పాటు చేసి సర్వే ప్రక్రియ చేపట్టినట్లు ఆయన అన్నారు. పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి సర్వేప్రక్రియ చేపట్టినట్లు ఆయన అన్నారు. పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి ముంపు ప్రాంతాల ప్రజలను ముందస్తుగా కేంద్రాలకు తరలింపు పునరావాస కేంద్రాల్లో టిఫిన్, బోజనాలు, శుద్దమైన త్రాగునీరు, ప్రత్యేక వైద్య శిభిరాలు ఏర్పాటు చేసి బాధితులకు సేవలు అందిస్తున్నట్లు ఆయన ఇండ్ల వద్ద సాధారణ పరిస్థితులు ఏర్పడే వరకు పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందవచ్చన్నారు. ముంపు బాధితులు అధైర్యపడొద్దని, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని కలెక్టర్ అన్నారు.

## కొలువుదీరిన గణనాధులు

**క్రైమ్ ఖమ్మం సెప్టెంబర్ 08, ప్రభాతవార్త**



గణపతి నవ రాత్రి ఉత్స వాలు కొలువు దీరా యి ప్రతిఏటా ఆ నవాయితీగా బొ జ్జగణ పయ్య ను ప్రతిష్టించితొమ్మిది రోజుల పాటు అత్యంత భక్తి శ్రద్దలతో పూజలు నిర్వ హి స్తారు. నగరంలోని చైతన్యనగర్ చంద మా మ అపార్ట్‌మెంట్‌లో అసొసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలకు శ్రీకా రం చుట్టారు. నవ రాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు.

## అడపా కుటుంబానికి పువ్వాడ పరామర్శ

**క్రైమ్ ఖమ్మం సెప్టెంబర్ 08, ప్రభాతవార్త :** సబ్‌రిజిస్ట్రార్ అడపా రవీంద్రబాబు పితృవియోగం కలిగింది. గత నెల 29వ తేదీన అనారోగ్యంతో మృతి చెందిన అడపా వెంకటేశ్వర్లు మృత దేహన్ని అనివార్య కారణాల వల్ల సందర్శించలేకపోయారు. ఈ క్రమంలో, ఆదివారం నగరంలోని బల్లేపల్లి రోడ్డు మార్గంలో ఉన్నటువంటి హరిత గార్డెన్స్ లో జరిగిన దశదిన కార్యక్రమానికి రాష్ట్ర రవాణా శాఖ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హాజరై దివంగత వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుమారులు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అడపా నరసింహారావు, ఉపాధ్యాయుడు అడపా హనుమంతరావుతోపాటు కుటుంబ సభ్యుల్ని పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షు లు పగ డాల నాగరాజు, ఆంధ్రాబ్యాంక్ ఛైర్మన్ బీరెడ్డి నాగచంద్రారెడ్డి, నాయకులు బచ్చు విజయ్ కుమా ర్, వీరూనాయక్, బిక్కసాని జశ్వంత్ కార్పొ ేంట ర్లు నాగండ్ల కోటేశ్వరరావు, దండా జ్యోతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# నవరాత్రుల శోభ

**- కొలువుదీరిన బొజ్జ గణపయ్యలు**

**- మణుగూరులో ఘనంగా ప్రారంభమైన వినాయక నవరాత్రులు**

**- అత్యంత భక్తిశ్రద్ధలతో విఘ్నేశ్వరునికి పూజలు**

**- వినాయకునికి పినపాక ఎమ్మెల్యే పాయం ప్రత్యేక పూజలు**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 8 :*



మండలంలో వినాయకచవితి పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ప్రతి వీధిలో లంబోదరులు చలువపందిళ్లలో కొలువుదీరారు. దీంతో వినాయక నవరాత్రులు ఘనంగా ప్రారంభమయ్యాయి. మణుగూరు మండలం, పట్టణంలోని అన్ని గ్రామాలు వినాయకచవితి పండుగశోభతో కళకళలాడుతున్నాయి. అన్నిగ్రామాల్లో ప్రజలు చలువపందిళ్లలో కొలువుదీరిన బొజ్జగణపయ్యలను దర్శించుకొని అత్యంతభక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. శ్రీవిఘ్నేశ్వరునికి అత్యంత ఇష్టమైన ఉండ్రాళ్లు, కుడుములు తయారుచేసి భక్తజనం నైవేద్యంగా పెట్టారు. నవరాత్రుల కోసం ఉత్సవకమిటీల నిర్వాహకులు మండపాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేసుకున్నారు. మండపాలను విద్యుత్ వెలుగులు, క్లాత్ డెకరేషన్లతో అందంగా అలంకరించుకున్నారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వినాయక మండపాలను సందర్శించి విఘ్నేశ్వరున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మణుగూరు ఏరియా బంగ్లాస్ ఏరియాలోని పీసీవోఏ క్లబ్ ఆవరణంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో విఘ్నేశ్వరునికి ఏరియా జీఎం దుర్గం రామచందర్ కుటుంబసమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నవరాత్రుల సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఉత్సవకమిటీల నిర్వాహకులు తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 8 :*



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతులమీదుగా ఆదివారం మణుగూరు మండలంలోని లబ్ధిదారులకు రూ.1.16లక్షల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, సామా శ్రీనివాసరెడ్డి, కూచిపూడి బాబు, పాతూరి వెంకన్న, రహీం తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి గుర్తింపు సంఘం కాలపరిమితి రెండు ఏండ్లు మాత్రమే ఉండాలి

**- మణుగూరు ఏరియా సీఐటీయూ బ్రాంచి కార్యదర్శి వి.వెంకటరత్నం**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 8 :*



సింగరేణిలో ఎన్నికైన కార్మిక సంఘాల గుర్తింపు కాలపరిమితి రెండు ఏండ్లు మాత్రమే ఉండాలని మణుగూరు ఏరియా సీఐటీయూ బ్రాంచి సెక్రెటరీ వి.వెంకటరత్నం అన్నారు. ఆయన ఆదివారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సింగరేణి సంస్థ యాజమాన్యం నిబంధనలు ఖచ్చితంగా అమలుచేయాలని, సింగరేణిలో ఎన్నికైన కార్మికసంఘాల గుర్తింపు పత్రానికి రెండు సంవత్సరాల కాలపరిమితి మాత్రమే ఉండాలన్నారు. ఎన్నికలు జరిగి 9నెలలు అయినా ఇప్పటివరకు గుర్తింపు పత్రం ఇవ్వలేదన్నారు. ఇందుకు యాజమాన్యమే బాధ్యత వహించాలన్నారు. లక్ష్మణ్‌రావు, రామ్మూర్తి, ఈశ్వర్‌రావు, విల్సన్‌రాజు, బొల్లం రాజు, ప్రభాకర్ రావు, భిక్షపతి, ముత్తిరెడ్డి, సుమన్, శ్రీకాంత్, పాల్గొన్నారు.

## మణుగూరులో పోలీసుల తనిఖీలు

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 8 :*



మణుగూరులో డీఎస్పీ రవీందర్‌రెడ్డి ఆదేశాల మేరకు సీఐ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ఆదివారం తనిఖీలు నిర్వహించారు. ప్రధాన కూడళ్లతో పాటు పీవీకాలనీ క్రాస్‌రోడ్డు, సురక్షాబస్టాండ్ తదితర ప్రాంతాల్లో నార్కోడీడాగ్‌తో తనిఖీలు జరిపారు.

## ఏడీఎంఎస్ బైక్‌షోరూమ్ ప్రారంభం

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 8 :*



మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామంలో ఏడీఎంఎస్ సైకం బ్రదర్స్ ఈమోటర్స్ ఈబైక్ నూతన షోరూమ్‌ను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో షోరూమ్ యాజమాన్యం, మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సన్మానోత్సవం

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 8 :*



మణుగూరు పట్టణంలోని మౌనిక రెస్టారెంట్ ఫంక్షన్‌హాలు నందు సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నె రవి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం, జర్నలిస్ట్ డేను పురస్కరించుకొని మాల జర్నలిస్టులను, అధ్యాపకులను, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి మణుగూరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దొడ్డి భద్రయ్య ముఖ్యఅతిధిగా హాజరై అధ్యాపకులను, ఉపాధ్యాయులను, జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బి.సురేష్, పి.కృష్ణ, బి.సతీష్, ఉపాధ్యాయులు బి.శేఖర్, వి.రవి, శ్రీరాములు, బి.స్వరూపారాణి, డి.స్వరూపారాణి, బి.సరస్వతి, సంధ్య, రజిని, దానధర్మట్రస్ట్ చైర్మన్ జి.రాధ, న్యాయవాది జి.వెంకటరత్నం, సామాజిక కార్యకర్త కర్నె బాబూరావు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు గురుకుల డిగ్రీ కళాశాలలో స్పాట్ కౌన్సిలింగ్

**- ఆర్‌సీవో నాగార్జునరావు**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 8 :*

మణుగూరు గురుకుల డిగ్రీ కళాశాల(బాలురు) నందు ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలు కల్పించేందుకు స్పాట్ కౌన్సిలింగ్ ఏర్పాటుచేసినట్లు ఖమ్మం ఆర్‌సీవో నాగార్జునరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ పూర్తిచేసిన విద్యార్థులు బీఏ, బీకాం(సీఏ), బీజెడ్‌సీ, ఎంబీజెడ్‌సీ, ఎంపీసీఎస్ గ్రూపుల్లో ప్రవేశాల కోసం ఈ నెల 9న ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటలవరకు ఫైనల్ స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ పూర్తిచేసిన విద్యార్థులు ఇంటర్ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు కుల, ఆధాయ ధృవీకరణ పత్రాలు, టీసీ, ఆధార్‌కార్డు రెండు జతల జిరాక్సు కాపీలతో పాటు 8పాస్‌ఫోటోలు తీసుకొని నేరుగా కళాశాలకు రావాల్సిందిగా ఆయన తెలిపారు.

## ఘనంగా గణేశ్ నవరాత్రి ఉత్సవాలు

*కరకగూడెం,ప్రభాతవార్త:*

కరకగూడెం మండలంలో వినాయకచవితి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఊరు వాడ మొత్తం గణేశుని నామస్వరంతో మారుమోగుతుంది.భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.గణేశ్ మండపాల వద్ద విద్యుత్ కాంతుల శోభ సంతరించుకుంది.మండలంలోని ఏ గ్రామంలో చూసినా వివిధ రూపాల్లో వినాయకుడి విగ్రహాలు కళకళలాడుతున్నాయి.మండపాల వద్దకు భక్తులు పెద్ద ఎత్తున చేరుకుని పూజలు నిర్వహిస్తున్నారు.

## వాస్తుసామ్రాట్ పదిరావూరికి మాతృవియోగం

*అశ్వాపురం, సెప్టెంబర్08,ప్రభాతవార్త.*



మండలపరిధిలోని మొండికుంటకు చెందిన వాస్తుసామ్రాట్, డాక్టరేట్ పదిరావూరి శ్రీనివాసాచారికి మాతృవియోగం కలిగింది.ఆయన మాతృమూర్తి పదిరావూరి వెంకటసుబ్బమ్మ(80)గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఖమ్మంలోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్సపొందుతూ ఆదివారం ఉదయం మృతిచెందింది.ఆమె పార్థివదేహాన్ని స్వగ్రామం మొండికుంటకు తరలించి సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు.ఆమె మృతదేహాన్ని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు,మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి,మొండికుంట మాజీ సర్పంచ్,ఉపసర్పంచ్‌లు మర్రి మల్లారెడ్డి,మేడవరపు సుధీర్,ఎంపీటీసీ కమటం నరేష్,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, సీనియర్ నాయకులు జాలె రామకృష్ణారెడ్డి,సూదిరెడ్డి గోపిరెడ్డి,గ్రామస్తులు కూసుకుంట్ల శ్రీనివాసరెడ్డి,తూము సత్యనారాయణ,తునికేసి సురేందర్‌రెడ్డి,పాటి ప్రకాశ్‌రెడ్డి,రామగిరి భాస్కర్,కమటం వెంకన్న,కుందూరు శ్రీనివాసరెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు.

## గౌతమీనగర్ కాలనీగేటు సెక్యూరిటీ సిబ్బందిపై వివక్ష తగదు

*అశ్వాపురం, సెప్టెంబర్08,ప్రభాతవార్త.*

భారజల కర్మాగార ఉద్యోగులు నివాసముండే గౌతమీనగర్ కాలనీగేటు ముందు యేండ్ల తరబడి సెక్యూరిటీ గార్డులుగా సేవలందిస్తున్న స్థానికులను కాదని,ఎక్స్ సర్వీస్‌మెన్‌లకు ప్రాధాన్యతనిస్తూ వారిని నియమించడం ఎంతవరకు సబబని స్థానిక సెక్యూరిటీ సిబ్బంది నిలదీస్తున్నారు.సెక్యూరిటీ గార్డులుగా ఎక్స్ సర్వీస్‌మెన్‌లను నియమించి,ఇప్పటివరకు విధులు నిర్వహించిన సెక్యూరిటీ గార్డులకు పరిహారం చెల్లించక పోవడంతో వారి భవిష్యత్తు ఆగమ్యగోచరంగా మారిందని,యాజమాన్య తప్పిదాలకు ప్రజాప్రతినిధులు,అధికారులు స్పందించడంలేదని విచారం వ్యక్తం చేస్తున్నారు.తమకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగేవరకు పోరాడుతామని తెలిపారు.



# భక్తి శ్రద్ధలతో విఘ్నేశ్వరుడి నవరాత్రులు ప్రారంభం

**- పలుమండపాల్లో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, చైర్మన్**

**-పూజారుల కొరతతో రాత్రి పదిగంటల వరకు భక్తులు ఎదురుచూపులు**

**-సింగరేణి ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు**

ఇల్లెందు టౌన్, (ప్రభాతవార్త):

గణేష్ నవరాత్రుల ఉత్సవాలు సోమవారం ఎంతో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఇల్లెందు పట్టణంతో పాటుగా మండల వ్యాప్తంగా విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలను భక్తులు నిర్వహించారు. అత్యధికంగా ఇల్లెందు మండల వ్యాప్తంగా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా 500కు పైగా మండపాలలో గణపతి విగ్రహాలను నెలకొల్పడంతో ఇల్లెందు ప్రాంతమంతా ఆధ్యాత్మికతతో పరిఢవిల్లింది. ఎటు చూసినా మండపాల్లో కొలువుధీరిన గణేషుడి విగ్రహాలు దర్శనమిస్తుండటంతో పట్టణ ప్రజలంతా విఘ్నేశ్వరుడి స్మరిస్తూ పరవశించిపోయారు. పట్టణంలోని పలు మండపాల్లో ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, చైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు గణేషుడి పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని గణనాథుడిని వేడుకున్నారు. ఇక విఘ్నేశ్వరుడిని ఆరాధించడం వల్ల అన్ని విఘ్నాలు తొలిగిపోతాయని పట్టణంతో పాటుగా, గ్రామీణ ప్రాంతాలలో ఒక్కో వార్డుకు సంబంధించి 4 నుంచి 5 మండపాలను ఏర్పాటు చేసి గణేష్ నవరాత్రుల్లో యువత, మహిళలు, పిల్లలు పూజల్లో పాల్గొంటున్నారు. దీంతో అత్యధికంగా విగ్రహాలను ఏర్పాటు చేయడం వల్ల పూజారుల కొరత తీవ్రంగా ఏర్పడింది. ఈ క్రమంలో ఇల్లెందు ప్రాంతంలో కొన్ని మండపాలలో రాత్రి 10గంటల వరకు గణేషుడి పూజాకార్యక్రమాలు కొనసాగడం ఒక్కో పూజారి 4 నుంచి 5 మండపాల్లో పూజలను నిర్వహించడం చెప్పుకోదగ్గ విషయం. ఈ ఏడాది గతేడేది కంటే గణేష్ మండపాలు అత్యధికంగా ఏర్పాటు చేయడం వల్ల వ్యాపారులు సైతం సంతోషంగా ఉన్నారనే చెప్పొచ్చు.

**సింగరేణి ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు**

సింగరేణి ఇల్లెందు ఏరియాలోని వైసీవోఏ క్లబ్ గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. 24 ఏరియాలోని వైసీవోఏ క్లబ్‌లో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో ఏరియా జీఎం జాన్ ఆనంద్ నిమ్మి దంపతులు, ఎస్వోటూ జీఎం బొల్లం వెంకటేశ్వర్లు, క్లబ్ సెక్రటరీ మహేష్, సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, ఇతర అధికారులు కుటుంబ సమేతంగా నవరాత్రి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.









# ఘనంగా ఎమ్మెల్యే కోరం జన్మదిన వేడుకలు

**-అభిమానుల మధ్య కేక్‌కట్ చేసి సంబురాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు**

**-ఎమ్మెల్యే చేతుల మీదుగా చైర్మెన్ ఎస్టీ హాస్టల్ విద్యార్థులకు టీవీ వితరణ**

**-ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా రక్తదానం చేసిన అభిమానులు**

ఇల్లెందు, (ప్రభాతవార్త):

ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మదిన వేడుకలు అభిమానులు, కార్యకర్తలు, పార్టీ నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో జరిగిన జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే కోరం కనకయ్య దంపతులు వేడుకల్లో పాల్గొని అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేసి సంబురంగా వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా పట్టణంలోని హరిహర క్షేత్రం దేవాలయంలో పుటిన రోజు సందర్భంగా ప్రత్యేక పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే పుటిన రోజును పురస్కరించుకుని పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్‌లను అందజేవారు. అదే విధంగా స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అభిమానులు, యువత, పార్టీ కార్యకర్తలు రక్తదానం చేశారు. ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యేకు శుభాకాంక్షలను తెలియజేసేందుకు వందలాదిగా ఆయన అభిమానులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు భారీగా క్యాంపు కార్యాలయానికి తరలివచ్చారు. పుష్పగుచ్చాలను, శాలువాలతో సత్కరించి మిఠాయిలను తినిపిస్తూ తమ అభిమాన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు. జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ జన్మదిన వేడుకలను ఎంతో ప్రేమగా, ఆప్యాయంగా, అట్టహాసంగా నిర్వహించిన అభిమానులకు, కార్యకర్తలకు, ప్రజలకు ఆజన్మాంతం రుణపడి ఉంటానని అన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యేగా అఖండ మెజార్టీని ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుని ఎల్లవేలలా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తానని, నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని అందుకు ఆ భగవంతుడి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, దొడ్డ డానియెల్, జాఫర్, మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చిల్ల శ్రీనివాస్, చిట్టిబాబు, మండల రాజు, పులిగండ్ల మాధవరావు, జనగం కోటేశ్వర్‌రావు, జె.వెంకటేశ్వర్లు, తాటి బిక్షం, వైస్ చైర్మెన్ జానీపాషా, ధనుంజయ్, రామారావు, మేకల శ్యాం, పెద్దినేని హరినాథ్‌బాబు, పులి సైదులు, పత్తి రంజిత్, 19 వార్డు కౌన్సిలర్ పత్తి స్వప్న, తదితర నాయకులు పాల్గొన్నారు. శుభాష్‌నగర్ సెంటర్లో కోరం కనకయ్య జన్మదినాను పురస్కరించి ఘనంగా జన్మదినం వేడుకలను చిట్టిబాబు, మడుగు సాంబమూర్తి, ధనుంజయ్, మండల రాము ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మదిన కేక్‌ను కట్ చేయగా ఆయనను గజమాలతో ఘనంగా సన్మానించారు.

**ఎస్టీ హాస్టల్ విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా చైర్మెన్ టివి బహుకరణ**

ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మదినాను పురస్కరించుకుని మున్సిపల్ చైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు బేబి భార్గవి ప్రభుత్వ ఎస్టీ హాస్టల్ విద్యార్థులకు ఆన్‌లైన్ తరగతులకూ ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతులమీదుగా 42 ఇంచెస్ ఎల్ఈడీ టీవీని వితరణగా అందజేశారు. ముందుగా హాస్టల్ విద్యార్థుల మధ్య ఎమ్మెల్యే కోరం కనకయ్య పుట్టిన రోజు కేక్‌ను కట్ చేసి విద్యార్థినులకు కేక్‌ను తినిపించారు. హాస్టల్‌లో ఆన్‌లైన్ తరగతులకు సంబంధించి విద్యార్థినులు విద్యార్థినుల కోరిక మేరకు ఇబ్బందులను ఎదుర్కొంటున్న సందర్భంగా అదే విధంగా సెలవుల సందర్భంగా విద్యార్థునులు హాస్టల్‌లో టీవీ చూసేందుకు వీలుగా ఈ టీవీని ఎమ్మెల్యే చేతుల మీదుగా వితరణగా అందించడం ఎంతో సంతోషంగా ఉందని చైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు వార రవి, నవీన్, సయ్యద్ ఆజామ్, మెరుగు కార్తీక్, సీనియర్ న్యాయవాది కలవల సుధాకర్ పాల్గొన్నారు.

**ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షల తెలియజేసిన ప్రెస్‌క్లబ్ సభ్యులు**

కోరం కనకయ్య జన్మదినాను పురస్కరించుకుని ఇల్లెందు ప్రింట్ అండ్ మీడియా ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గుర్రం రాజేశ్ (వార్త)ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సభ్యులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ కార్యదర్శి ప్రసాద్, రమేశ్, రమణ, డానియెల్, రాజేశ్, చాంద్‌పాషా, శేఖర్, నందు ఎమ్మెల్యేకు పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఇల్లెందు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని అందుకు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగేందుకు ఆ భగవంతుడి ఆశీస్సులు ఎల్లవేలలా ఉండాలని ఆకాంక్షించారు.






## వరద బాధితలకు దుప్పట్ల పంపిణీ

ఇల్లెందు అర్బన్, (ప్రభాతవార్త):

ఇల్లెందు పట్టణంలో కురిసిన బారీ వర్షాల నేపథ్యంలో వరద ముంపుకు గురైన స్టేషన్ బస్తీ, నెం.2 బస్తీ వాసులకు ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ వరదలతో ముంపుకు గురైన ప్రజలను ప్రతి ఒక్కరూ ఆదుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఇల్లెందులో వరదలతో ముంపుకు గురైన 150 కుటుంబాలకు దుప్పట్ల పంపిణీ చేయడంతో పాటు ప్రభుత్వం ద్వారా అందే సహాయాన్ని త్వరలో అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో దొడ్డ డానియెల్, మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చల్లా శ్రీనివాస్, మండల రాము, సురేందర్, కిన్నెర నర్సయ్య, రాంబాబు, బాబా, సాల్మన్, లక్ష్మణ్, ప్రశాంత్, ఆఫ్రిద్, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి పాఠశాలలో నూతన స్టేజీ నిర్మాణ పనులు ప్రారంభం

ఇల్లెందు అర్బన్, (ప్రభాతవార్త):

సింగరేణి ఇల్లెందు ఏరియాలోని జేకే కాలనీ సింగరేణి పాఠశాలలో నూతనంగా నిర్మిస్తున్న స్టేజికి ఇల్లెందు జీఎం జాన ఆనంద్ శంకుస్థాపను చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తున్న స్టేజీకి సంబంధించి ఎటువంటి రాజీ లేకుండా పనులను నాణ్యతగా



త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ మోహన్‌రావు, సివిల్ అధికారి రవి కుమార్, సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాసరచన,వక్తృత్వ, చిత్రలేఖణం పోటీలలో సత్తాచాటిన విద్యార్థులు

గుండాల, (ప్రభాతవార్త):

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 8 అంతర్జాతీయ అక్షరాస్యతదినోత్సవంను పురస్కరించుకుని గుండాల మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీల్లో విద్యార్థినులు సత్తాను చాటారు. మండలంలోని వివిధ పాఠశాలల్లో నిర్వహించిన ఈ పోటీలలో విద్యార్థినులు పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈ మేరకు వ్యాస రచన పోటీల్లో ప్రథమ స్థానం ఏ.శృతి 9వ, ఇంగ్లీష్ మీడియం జడ్పీహెచ్ఎస్ గుండాల, ద్వితీయ స్థానం బి.నికిత ఏకలవ్య హైస్కూల్ మామకన్ను, వక్తృత్వ పోటీలలో ప్రథమ స్థానం ఏ.శృతి 9వ, ఇంగ్లీష్ మీడియం జడ్పీహెచ్ఎస్ గుండాల, ద్వితీయ స్థానం జె.ప్రసన్న 10వ, ఏకలవ్య మామకన్ను, చిత్రలేఖనం, ప్రథమ స్థానం ఆర్ గుంజన్ 10వ, ఇమ్ జడ్పీహెచ్ఎస్ గుండాల, ద్వితీయ స్థానం వై.రేవంత్ టీజీటీ డబ్ల్యూఆర్ఎస్ సాధించారు. విద్యార్థులకు కలెక్టర్ జితేశ్ వి పాటిల్ చేతల మీదుగా బహుమతులను అందజేశారు.



## భక్తి శ్రద్ధలతో చవితి వేడుకలు

**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 08 (ప్రభాతవార్త)**

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రం అశ్వారావుపేటతో పాటు మండలంలోని పలు గ్రామాలలో వివిధ రూపాలలో గణ నాదులు కొలువుదీరారు. గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రధాన సెంటర్లో లక్ష్మీగణపతి ఆలయం వద్ద తొలిరోజు శనివారం పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. అదే విధంగా స్థానిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి, గాంధీబొమ్మసెంటర్, పాత ఆంధ్రాబ్యాంక్ వీధి, కోనేటిబజార్, ఖమ్మం రోడ్ తదితర ప్రాంతాలతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో వివిధ రకాల దేవుని ప్రతిమలతో విగ్రహాలను కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. మండల వ్యాప్తంగా మండపాల వద్ద వినాయక చవితి పురస్కరించుకొని వివిధ రూపాలలో గణ నాదులు కొలువుదీరారు. స్వామివార్లకు భక్తులు విశేష పూజలు జరిపి చవితి వేడుకలను నిర్వహించారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలు కాంగ్రెస్ అమలు చేయాలి

**అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 8 (ప్రభాతవార్త):**

ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని



దబ్బగూడెంలో శనివారం జరిగిన జనరల్‌బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు హామీ ఇచ్చిన మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేయాలని, పోడు భూములకు పట్టాదార్‌పాస్‌పుస్తకాలు ఇవ్వాలని, నిరుపేదలు ఇల్లు కట్టించి ఇవ్వాలని, నూతన పింఛను మంజూరి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాసం బుచ్చిరాజు, సోడెం ప్రభాకర్, పూనెం దుర్గమ్మ, జెడ్డి నారాయణ, కాక బాబు, సత్తిబాబు, జనార్ధన్, ముత్యాలు, రమేష్, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో ఘనంగా వినాయక చవితి వేడుకలు

**దమ్మపేట, సెప్టెంబర్ 08 (ప్రభాతవార్త)**

వినాయక చవితి పర్వదిన వేడుకలను దమ్మపేట మండల వ్యాప్తంగా శనివారం భక్తులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం



దమ్మపేటలోని ప్రధాన సెంటర్లో అదే విధంగా మండలంలోని అంకంపాలెం, పార్కెలగండి, పట్వారిగూడెం, గండుగులపల్లి, మల్కారం తదితర గ్రామాలలో గణేష్ ఉత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాధులకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. ఒక పక్క వర్షం పడుతున్నప్పటికి మండపాల వద్ద భక్తులు స్వామివారిర్లకు సాంప్రదాయ బద్ధంగా పూజా క్రతువులను నిర్వహించారు. మండపాల్లో కొలువుదీరిన వివిధ రూపాలలోని గణనాధులను భక్తులు దర్శించుకొని పూజా కార్యక్రమాలు జరిపి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.



## వర్షాలు తగ్గేంత వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండండి

### మున్సిపల్ చైర్మన్ మహేష్

**సత్తుపల్లి, సెప్టెంబర్ 08, (ప్రభాతవార్త):**

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంగా గత వారం రోజుల నుండి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల ప్రభావం వల్ల చెరువులు, వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయని, వర్షాలు తగ్గేంత వకు ప్రజలు ఇళ్లల్లో నుండి బయటకు రాకుండా అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ ప్రజలను కోరుతున్నారు. వాతవరణశాఖ మరో మూడు రోజులపాటు వర్షాల ప్రభావం తీవ్రంగా ఉంటుందని హెచ్చరికలు జారీ చేయడం జరిగిందని ఎవరూ కూడా ఇంటి నుండి బటయకు రాకుండా జాగ్రత్తలు వాహించాలని కోరుతున్నారు. పలు ప్రాంతాల్లో వాగులు దాటడం, చే పటల వేటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. పిల్లలను బటయకు వెళ్లనీయంకుడా ఇంట్లోనే ఉంచాలని, చెరువులు, కుంటల వైపు ఎవ్వరిని వెళ్లనీయవద్దని, వర్షాలకు విద్యుత్ స్తంభాలు తడిచి ఉంటాయని, ఎవరూ కూడా విద్యుత్ స్తంభాలు ముట్టుకోవద్దని వర్షాల ప్రభావం వల్ల ఎటువంటి ప్రమాదాలు జరిగినా, ఏమైనా ఆటంకాలు, అవరోధం ఏర్పడినా వెంటనే మున్సిపల్ అధికారులకు సమాచారం అందించాలని చైర్మన్ కూసంపూడి మహేష్ ప్రజలను అప్రమత్తం చేశారు.






## లయన్స్‌క్లబ్‌చే రోగులకు అన్నదానం

**సత్తుపల్లి, సెప్టెంబర్ 08, (ప్రభాతవార్త):**

సత్తుపల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నటువంటి రోగులకు లయన్స్‌క్లబ్ ఆఫ్ సత్తుపల్లి ఆధ్వర్యంలో ఉచితంగా అన్న ప్రసాదం అందించడం జరుగుతుంది. ప్రతి రోజు ప్రభుత్వ వైద్యశాలలో వివిధ రకాల వ్యాధులు సోకి చికిత్స నిమిత్తం వచ్చిన మరియు హాస్పిటల్‌లో ఇన్ పేషెంట్లకు ప్రతి రోజు లయన్స్‌క్లబ్ ఆఫ్ సత్తుపల్లి ఆధ్వర్యంలో 200 మందికి పైగా రోగులకు ఉచిత అన్నదానాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు లయన్స్‌క్లబ్ బాధ్యులు మందపాటి చెన్నారెడ్డి, పెనుగొండ రమేష్, జి.రవి, దాసరి ఉమా మహేశ్వరరెడ్డి, దామోదర్‌రెడ్డి (ఆర్డీసీ) తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. లయన్స్‌క్లబ్ కొత్తూరు ప్రభాకరరావు కొత్తూరు పార్వతి దంపతుల ఆధ్వర్యంలో ఆదివారం రోగులకు అన్నదానం చేయడం జరిగింది.




# ల్యాబ్ టెక్నిషియన్ ఖాళీ... ఫార్మాసిస్టు ఖాళీ

**-దుమ్ముగూడెం పీహెచ్‌సీలో సిబ్బంది లేక ఇబ్బంది**

**-బదిలీ అయిన స్థానాల్లో పోస్టులు భర్తీ కాక దుమ్ముగూడెంలో పీహెచ్‌సీలో రోగుల ఇబ్బందులు**

**-ఖాళీ పోస్టులు భర్తీ చేయాలంటున్న ప్రజలు**

**-ఒక్కరోజే విధులు నిర్వర్తించి వెళ్ళిపోయిన 104 ఫార్మసిస్టు**

**దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :**

దుమ్ముగూడెం,పర్ణశాల, నర్సాపురం మూడు పీహెచ్‌సీలు ఉండగా అందులో 24 గంటల ఆసుపత్రి అయిన దుమ్ముగూడెం పీహెచ్‌సీలో సిబ్బంది రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఉన్న సిబ్బందితోనే రోగులకు వైద్యచికిత్సలు నిర్వహించి నెట్టుకొస్తున్న వైనం దుమ్ముగూడెం పీహెచ్‌సీలో ఉంది. గత జూలై నెలలో వైద్యఆరోగ్యశాఖలో సాధారణ బదిలీలు జరగగా దుమ్ముగూడెం పీహెచ్‌సీకు సంబంధించి ల్యాబ్ టెక్నిషియన్, ఫార్మాసిస్టు, ఇతర ప్రాంతాలకు బదిలీ అయ్యారు. కాగా వారిస్థానంలో వేరొకరిని నియమించకపోవడంతో పీహెచ్‌సీలోకి వైద్య చికిత్సలకు వచ్చిన రోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ల్యాబ్ టెక్నిషియన్, ఫార్మాసిస్టు పోస్టులు ఖాళీగా ఉండడంతో ఆ స్థానాలను సంబంధిత ఉన్నతాధికారులు భర్తీ చేయకపోవడంతో పీహెచ్‌సీలో ఉన్న సిబ్బందిని సర్దుబాటు చేస్తూ ప్రజలకు అరకొర వైద్యసేవలనే అందిస్తున్నారు.

**-ఒక్కరోజే విధులు నిర్వర్తించిన 104 ఫార్మాసిస్టు**


దుమ్ముగూడెం పీహెచ్‌సీలో వైద్య సిబ్బంది కొరత ఉండడంతో ఉన్నతాధికారులు భద్రాచలం నుంచి 104 సిబ్బంది అయిన ఫార్మాసిస్టును దుమ్ముగూడెం పీహెచ్‌సీలో విధులు నిర్వర్తించేలా పంపించారు. కానీ ఒక్కరోజు మాత్రమే విధులు నిర్వర్తించి వెళ్ళిపోవడంతో మరలా యధాస్థితినే కొనసాగుతుంది. దుమ్ముగూడెం మండలంలోని ఎన్నో గ్రామాల ప్రజలకు అత్యావసర వైద్యసేవలు అందించే దుమ్ముగూడెం పీహెచ్‌సీలో వైద్యసిబ్బంది కొరత తీవ్రంగా వేధిస్తోంది. ఆసుపత్రిలో ఇద్దరు వైద్యులు ఉండాల్సి ఉండగా .. ప్రస్తుతం డా.పుల్లారెడ్డి ఒక్కరే విధులు నిర్వర్తిస్తూ నెట్టుకొస్తున్నారు. అనేక గ్రామాల ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో పెద్ద వైద్యచికిత్సలు చేయించుకునేందుకు పెద్ద దిక్కుగా ఉన్న దుమ్ముగూడెం పీహెచ్‌సీకు తరలి వస్తుంటారు. ప్రతి రోజు సుమారు 100 నుంచి 150 మందికి ఓపీ సేవలు ఈ పీహెచ్‌సీలో అందుతున్నాయి. ఇకపోతే పాముకాటు, కుక్కకాటు, పాయిజన్ కేసులు, యాక్సిడెంట్ కేసులు దుమ్ముగూడెం పీహెచ్‌సీకే వస్తుంటాయి. అటువంటి పెద్దదిక్కుగా ఉన్న పీహెచ్‌సీలో సిబ్బంది కొరత తీవ్రంగా వేధిస్తోంది.

**-తక్షణమే సిబ్బందిని నియమించాలి**

దుమ్ముగూడెం పీహెచ్‌సీలో మరో వైద్యాధికారితో పాటు వైద్యాధికారి తరువాత ఆసుపత్రిలో ప్రధాన భూమిక పోషించే స్టాఫ్‌నర్సు పోస్టులు రెండు, ల్యాబ్ టెక్నిషియన్, ఫార్మాసిస్టు తదితర పోస్టులు భర్తీ చేసి ఏజెన్సీలో ఉన్న ఈ ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించాలని ముక్తకంఠంతో సంబంధిత శాఖ ఉన్నతాధికారులకు కోరుకుంటున్నారు.







# మట్టి విగ్రహాలకు జై

వైరా, సెప్టెంబర్08,(ప్రభాతవార్త):
పవిత్రమైన వినాయక చవితి భాద్రప్రద మాసంలో శుక్లపక్ష చతుర్థి నాడు జరుపుకుంటారు. ఈ పండుగ హిందువులకు ఎంతో విశిష్టమైంది. ఈ రోజున ప్రతి భక్తుడు తన ఇంట్లో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి పూజాధికాలు నిర్వహించి భగవంతుడి ఆశీర్వాదం పొందుతారు. అయితే వినాయక విగ్రహం అనగానే ప్రస్తుతం మార్కెట్లో లభించే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌లో తయారు చేసిన విగ్రహాలను చాలా మంది వాడుతుంటారు. కాని అలాంటి విగ్రహాలు పర్యావరణానికి హాని కలిగిస్తాయి. అంతేకాకుండా ధర్మ గ్రంధాల్లో కూడా మట్టి గణపతిని వాడాలని పేర్కొంది. మట్టితో చేసిన గణపతి విగ్రహం ప్రయోజనాలు హిందూ మత గ్రంథ పురాణాల్లో కూడా ప్రస్తావించారు. మట్టితో చేసిన వినాయకుడి విగ్రహం పర్యావరణానికి మేలు చేయడమే కాకుండా ఇలా పూజించడం ద్వారా వినాయకుని ప్రజాబలం కూడా సిద్ధిస్తుందని పండితులు చెబుతున్నారు. వైరా మండలంలో గ్రామాల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెరగడంతో ఎక్కువ మంది మట్టితో చేసిన గణనాధులను ప్రతిమలు ప్రతిష్టించారు. వైరా మండల కేంద్రంలో రాజస్థాన్ ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కళాకారులు వినాయకులను సిద్ధం చేశారు. 8 నుండి 15 అడుగుల ఎత్తు వరకు ఉండే నాలుగైదు సైజుల్లో ఉన్న విగ్రహాలు అమ్ముడుపోయాయని చెబుతున్నారు. వైరాలో గత 17 సంవత్సరాలుగా మట్టితో కూడిన గణపతులను లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ స్వచ్ఛంద సంస్థ అయిన లయన్స్‌క్లబ్ ఆఫ్ వైరా ప్రతి సంవత్సరం భక్తులకు ఉచితంగా మట్టి విగ్రహాలను అందిస్తున్నారు. మట్టి విగ్రహాలు భక్తులు అందించడంలో అవగాహన కల్పించడంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ వైరా ముఖ్య భూమిక పోషించారు. ఇదే స్ఫూర్తితో వాసవి క్లబ్ పలు స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు వచ్చి మట్టి విగ్రహాలను అందిస్తున్నారు. జల కాలుష్యం పర్యావరణం పరిరక్షణలో భాగంగా తమవంతు బాధ్యతగా లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ పిలుపు మేరకు ప్రతి సంవత్సరం అందిస్తున్నామని గాట్ అంబాసిడర్ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ తెలిపారు. మట్టి విగ్రహాలు వాడాలని అవగాహన కల్పించడంతో మట్టి విగ్రహాల కోసం భక్తుల నుండి విశేష స్పందన వస్తుందని స్వచ్ఛందంగా వచ్చి భక్తులు తీసుకెళుతున్నారని తెలిపారు. మట్టి విగ్రహాలతోని గణపతులను పూజిస్తే వైరా రిజర్వాయర్‌లు నిమగ్నం చేయడం మూలంగా త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు రావని అదే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన విగ్రహాలను వాడటం నీరు కలుషితమై పర్యావరణానికి నష్టం చేసకూరుస్తుందని జీఎస్టీ కోఆర్డినేటర్ వుంధ్రు శ్యామ్‌బాబు, జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్‌రావు, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ లగడపాటి ప్రభాకర్‌రావు తెలిపారు.





## కొలువుదీరిన గణనాధులు

## అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు

వైరా, సెప్టెంబర్08,(ప్రభాతవార్త):
వైరా మండలంలో వినాయక చవితి పర్వదినాన్ని శనివారం సాంప్రదాయ రీతిలో భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా జరుపుకున్నారు. విద్యుత్ దీపాలతో మండపాలను అలంకరించారు. అడుగు ఎత్తులో ఉన్న మట్టి విగ్రహాలు మొదలుకొని 15 అడుగుల ఎత్తులో ఉండే నాలుగు ఐదు సైజుల్లో ఉన్న విగ్రహాలను వైరా ఖమ్మం తదితర ప్రాంతాల్లో ముందుగానే ఆర్డర్ చేసుకొని వాడవాడలా గణపతి విగ్రహాలను ప్రతిష్టించి పూజలు నిర్వహించారు. వినాయక చవితి పర్వదిన సందర్భంగా శనివారం వైరా మండలంలోని 22 గ్రామపంచాయతీ పరిధిలో దాదాపు 300కు పైగా గణనాథులు కొలువు తీరారు. అత్యంత భక్తిశ్రద్ధలతో భక్తులు విగ్రహాలు ఏర్పాటు చేశారు. విగ్రహాల వద్ద ఉదయం సాయంత్రం పూజారులచే పూజలు చేయించి వినాయకునికి నైవేద్యం పెట్టి భక్తులకు అందించారు. వైరా మున్సిపాలిటీ పరిధిలో నవరాత్రి ఉత్సవాలకు గణనాధులు కొలువు తీరారు. మండలవ్యాప్తంగా వాడవాడలా ఆకర్షణంగా ఏర్పాటు చేసిన మండపాల్లో గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేశారు. 9 రోజులుపాటు రోజుకు రీతిలో గణనాధులు పూజలు అందుకోనున్నారు. ప్రత్యేక సెట్టింగ్‌లు విద్యుత్ దీపాలు పచ్చదనం కనువిందు చేసేలా చవితి మండపాలు ముస్తాబు చేశారు. వైరా పట్టణంలో శ్రీలక్ష్మీగణపతి ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. గత ఆరు సంవత్సరాలుగా శ్రీవరసిద్ధి వినాయక మందిరంలో నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. వైరాలోని శ్రీకోదండ రామస్వామి దేవాలయంలో భారతమాత గజానన ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో 9 అడుగుల మట్టి వినాయక విగ్రహాన్ని ఉంచి పూజలు నిర్వహిస్తున్నారు. వైరాలోని సాయినగర్‌లోని ఉన్న సాయిబాబా మందిరంలో శ్రీవేద పాఠశాలలో శాంతినగర్ మండల పరిషత్ కార్యాలయం పరిధిలో 12వ వార్డులో రేవర్ల బజార్‌లో వాటర్ ప్లాంట్ పరిధిలో వైరాలోని ద్వారకానగర్ ఎస్సీ కాలనీ, లంబాడితండా, శ్రీమహాలక్ష్మి అమ్మవారి దేవాలయం, శ్రీహరిహరసుత అయ్యప్ప క్షేత్రంల బొజ్జ గణపయ్యల విగ్రహాలు ఏర్పాటు చేశారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు పిల్లల నుండి పెద్దల వరకు అత్యంత భక్తిశ్రద్ధలతో ఉత్సాహంగా జరుపుకున్నారు. విఘ్నేశ్వరుని పూజిస్తే ఉన్నత విద్య లభిస్తుందని సద్గుణ సంబంధమైన సంతానం కలుగుతుందని పునరావృతమైన మోక్షం కలుగుతుందని, జీవితం ఆనందంగా సాగుతుందని, ప్రజలు భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. సర్వగుణాల అధిపతి అయిన వినాయకుడిని పూజిస్తే ఎలాంటి విఘ్నాలు లేకుండా తలపెట్టిన పనులు విజయవంతమవుతాయని భక్తులు నమ్ముతారు. వైరా గాంధీచౌక్‌లో శ్రీలక్ష్మీ గణపతి ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులచే కుంకుమ పూజలు శ్రీసాయి వాసవి భజన బృందం వారిచే భజన కార్యక్రమాలు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు.







## తీగల బంజర పగిడేరు వంతేన పై భారీగా చేరిన వరద

కొణిజర్ల, ,సెప్టెంబర్ 8, (ప్రభాతవార్త ):
భారీ వర్షాల కారణంగావరద ఉధృతికి తీగల బంజర పగిడేరు వంతెనపై భారీగా వరద నీరు చేరాయి. శుక్రవారం అర్ధరాత్రి నుంచి పల్లిపాడు నుండి ఏన్కూర్ వరకు ప్రధాన రహదారి కావడంతో రాకపోకలు బంద్ అయ్యాయి దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు ఈ వర్షాకాల సీజన్లో ఇది మూడోసారి పగిడేరు వంతెన పై వరద ఉధృతి చేరి వైరా చెరువులో నీరు ఫ్లోటింగ్ ఎక్కువగా ఉండటం వలనవంతేన పై నీరు భారిగా చేరడ ంతో వరద తాకిడికి రాకపోకలు బంద్ అయ్యాయి దీంతో సుమారు 14 గ్రామాలకు పైగా ప్రజలు జలదిగ్బంధంలో చిక్కుకుపోయారు. రైతులు వేసిన పంటలు దెబ్బతినటంతో తీవ్రంగా నష్టపోయారు ప్రధానంగా వరి పత్తి మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోయారు ప్రభుత్వం నష్టపరిహారం అంది ంచాలని తమని ఆదుకోవాలని రైతులు ఆవేదన చెందుతున్నారు ఈ ప్రాం తంలో పగిడేరు వంతెన తో పాటు అంజనాపురం వద్ద ఉన్న నిమ్మవాగు వంతెన మల్లుపల్లి వద్ద ఉన్న వాగులు కూడా వరద ప్రభావానికి పొంగి పోర్లటంతో జనజీవనం అతలాకుతలమైంది. ప్రభుత్వాలు తక్షణమే స్పం దించి ఈ ప్రాంతంలో ఎత్తైన వంతెన నిర్మాణాలు చేపట్టి ఈ ప్రాంత ప్రజ లకు ఇబ్బందులు తలెత్తకుండా తగా జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నారు.

## మొదటి రోజు పూజలందుకున్న గణనాథులు

కొణిజర్ల, ,సెప్టెంబర్ 8, (ప్రభాతవార్త ):
గణేష్ చతుర్థి సందర్భంగా శనివారం మండల పరిధిలో ముందే ఏర్పాటు చేసిన మండపాలలో గణేష్ విగ్రహాలు కొలువుదీరగా, ప్రజలు మొదటిరోజు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజా, నైవేద్యం సమర్పించి గణనాధుని ఆశీస్సులు అందుకున్నారు. అదేవిదంగా ఫ్రెండ్స్ యూత్ పల్లిపాడు ఆధ్వర్యంలో ఏడు అడుగుల మట్టి గణపతిని ఏర్పాటు చేసి మొదటి రోజు పూజలందుకున్నారని యూత్ అధ్యక్షులు తాటిపల్లి సుధీర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతుఊ పర్యావరణానికి ఎటువంటి నష్టం వాటిల్లకుండా ఉండాలనే సంకల్పంతో గత 15 సంవత్సరాలుగా ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో మట్టితో తయారు చేసిన వినాయకుని విగ్రహాన్నే ఏర్పాటు చేయడమే కాకుండా పలువురి దాతలు సమాయంతో అనేకులకు మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా అందించడం జరుగుతుందని కేవలం మట్టితో తయారు చేసిన వినాయకుని విగ్రహాలను మాత్రమే వినియోగించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని కోరి, గణేష్ నవరాత్రులను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.



# ప్రాణాలతో చలగాటమా

## ఆర్ఎంపి వైద్యం వికటించి బాలుడు మృతి

### కొణిజర్ల మండలం సింగరాయపాలెం లో విషాదం

### బోరున విలుపిస్తున్న తల్లిదండ్రులు

### చర్యలు తీసుకోని వైద్య శాఖ అధికారులు.

కొణిజర్ల, ,సెప్టెంబర్ 8, (ప్రభాతవార్త ):
ఓ గ్రామీణ వైద్యుడు చేసిన వైద్యం వికటించడంతో అక్కడికక్కడే క్షణాల్లో కన్న బిడ్డ ప్రాణం పోగా ఏం జరిగిందో తెలియక అయోమయంలో జీవచ్ఛవంగా పడి ఉన్న కుమారుణ్ణి చూసిన ఆ తల్లిదండ్రులు బోరున విలపిస్తూ కన్నీరు మున్నీరవుగా, ఒక్కసారిగా ఆ గ్రామంలో విషాదచాయలు అలుముకోగా, మరో ప్రక్క జరిగిన ఘటనపై ఏమీ తెలియనట్లు చర్యలు చేపట్టక పోవడం మరో చర్చ... స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలో సింగరాయపాలెం గ్రామానికి చెందిన చిర్ర నర్సింహారావు, రాజ్యలక్ష్మీల కుమారుడు చిర్రా సాయి (13) జ్వరంతో బాధపడుతూ ప్రథమ చికిత్స నిమిత్తం తల్లిదండ్రులు శనివారం సాయంత్రం సమయంలో అదే గ్రామానికి చెందిన ఓఆర్ఎంపీ వైద్యుని వద్దకు తీసుకుని వెళ్లగా అతను చేసిన ఇంజక్షన్ వికటించడంతో అక్కడికక్కడే క్షణాల్లో బాలుడు మృతి చెందాడు. ఒక్కసారిగా మృతుని తల్లిదండ్రుల, కుటుంబ సభ్యుల రోదనలతో గ్రామంలో ఒక్కసారిగా విషాధఛాయలు అలుముకున్నవి. మరోప్రక్క ఇంజక్షన్ చేసి ప్రాణం తీసిన సదరు ఆర్ఎంపీ వైద్యునిపై సంబంధిత అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడం కొసమెరుపు. ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. – చర్యలు తీసుకుంటాం.... వైద్యులు రమేష్
ఘటనపై స్థానిక కొణిజర్ల పీహెచ్‌సీ వైద్యులు రమేష్‌ను వివరణ అడగగా చనిపోయిన బాలుని కుటుంబ సభ్యులుతో మాట్లాడి సదరు వైద్యునిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపి గ్రామీణ ఆర్ఎంపీ వైద్యులు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే అందించాలని ఎట్టి పరిస్థితుల్లో ఇంజక్షన్‌లు వేయవద్దని, ఒకవేళ అలా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# మండపాల్లో కొలువైన గణనాధులు

**గణనాధులకు పూజలు చేసిన ఎమ్మెల్యే రాఘమయి దంపతులు**

**తుఫాను ప్రభావానికి తగ్గిన మండపాల సంఖ్య**

*సత్తుపల్లి, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:*

గణేష్ నవరాత్రుల సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో వినాయక చవితి ఉత్సవాలకు కమిటీల ఆధ్వర్యంలో మండపాలు ఏర్పాటు చేయడంతో శనివారం నుండి మండపాల్లో గణనాధులు కొలువై ఉన్నారు. హిందువులు అత్యంత భక్తి శ్రద్దలతో చేసుకునే నవరాత్రుల పండుగలలో వినాయక చవితి ఒకటి. ఈ పండగకు గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో మండపాలు ఏర్పాటు చేసి రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరణలు చేసి గణనాధులను ముస్తాబు చేస్తారు. తొమ్మిది రోజుల పాటు నిర్వహించే ఈ గణేష్ నవరాత్రుల ఉత్సవాల్లో గణేష్ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ప్రతి రోజు గణేష్‌లను ప్రత్యేకంగా అలంకరించి ప్రతి రోజు మధ్యాహ్న సమయాల్లో మహా అన్న ప్రసాదాలను భక్తుల కోసం ఎర్పాటు చేశారు. రాత్రుళ్ల పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసి భక్తులను, ప్రజలను ఉత్సాహ పరిచే విధంగా కమిటీలు ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. గత వారం రోజుల నుండి బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను ప్రభావం మూలంగా జిల్లాలో పలు చోట్ల ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల ప్రభావంగా వినాయక చవితి ఉత్సవాలు చేయ డానికి కొంత మంది ఈ ఏడాది ముందుకు రావడానికి ఆసక్తి కనబరచలేదని తెలుస్తుంది. గత ఏడాదికి ఈ ఏడాదికి పోలిస్తే గణేష్ మండపాలు తక్కువుగానే ఏర్పాటు చేసుకున్నారు. ఇందుకు కారణంగా తుఫాను ప్రభావం కారణంగా మండపాలు తక్కువ సంఖ్యలో ఏర్పాటు చేసుకోవడం జరిగిందని పలువురు తెలుపుతున్నారు.

**శ్రీగణనాధుడికి పూజలు చేసిన ఎమ్మెల్యే దంపతులు :**

సత్తుపల్లి పట్టణంలోని కోదండ రామాలయం ఆవరణలో ఆర్యవైశ్య సంఘం మరియు వాసవి క్లబ్‌ల ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రుల ఉత్సవాలను ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్‌లు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులు గణేష్ మండపంలో ప్రత్యేక పూజలు చేశారు. గణనాధుడు ప్రజలను అష్టైశ్వరాలతో, ఆయురారోగ్యాలతో, ధనధాన్యాలతో ఉండేలా ఆశ్వీరించాలని ఈ గణనా ధుడిని ఎమ్మెల్యే డా. రాఘమయి దంపతులు ప్రార్ధించారు. అనంతరం ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ దంపతులను ఆర్యవైశ్య సంఘం మండల మరియు పట్టణ అధ్యక్షులు వందనపు సత్యనారాయణ, సోమిశెట్టి శ్రీధర్, వాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్ అధ్యక్షుడు పసుమర్తి గోపాలరావులు ఘనంగా సన్మానించారు. అదే విధంగా రాష్ట్ర ఐడిసి చైర్మన్ మువ్వా విజయ్ బాబు, కల్లూరు ఏసిపి అనిశెట్టి రఘు దంపతులు వినాయక చవితి సందర్భంగా గణనాధుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం మండల మరియు పట్టణ అధ్యక్షులు వందనపు సత్యనారాయణ, సోమిశెట్టి శ్రీధర్, వాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్ అధ్యక్షుడు పసుమర్తి గోపాలరావులు ఘనంగా వారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ నేషనల్ జాయింట్ సెక్రటర్ పొలిశెట్టి శివ కుమార్, గుడిమెట్ల సోమేశ్వరరావు, గుడిమెట్ల గాంధీ, ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు హాజరైన వారిలో ఉన్నారు.



# ప్రజా సేవకి, పధవీ విరమణకు సంబంధం లేదు

**ఎంపిపి పధవీ విరమణ సభలో మాజీ ఎమ్మెల్యే సండ్ర చీ**

*సత్తుపల్లి, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:*

ప్రజా సేవ చేయాలనే ఉత్సాహం ఉన్న ప్రతి ఒక్కరికీ పధవితో సంబంధం లేదని, ఎంపిపిగా దొడ్డా హైమావతి శంకర్‌రావు ఐదేళ్లపాటు ప్రజలకు సేవ చేసి మంచి పేరు తెచ్చుకున్నారని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. సత్తుపల్లి మండలం, బేతుపల్లి బెటాలియన్ పంక్షన్‌హాలులో గ్రామస్తులు ఆదివారం ఏర్పాటు చేసిన ఎంపిపి పధవీవిరమణ సన్మానోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సండ్రె వెంకట వీరయ్య ముఖ్య అతిధిగా హాజరై పై విధంగా అన్నారు. సత్తుపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలుగా ఐదు సంవత్సరాల పాటు రాజకీయపార్టీలకు అతీయుతంగా ప్రజలకు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటూ దొడ్డా హైమావతి శంకర్‌రావులు మంచి ప్రజా సేవకులుగా పేరు తెచ్చుకున్నారని ఈసందర్భంగా సండ్ర వారిని కొని యాడారు. అనంతరం గ్రామస్తుల ఆధ్వర్యంలో ఎంపిపి దొడ్డా హైమావతి శంకర్‌రావు దంపతులను మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జెడ్పిటీసి కూసం పూడి రామారావు, సొసైటీ చైర్మన్ మందపాటి వెంకట రెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు యాగంటి శ్రీనివాసరావు, ఆ పార్టీ సత్తుపల్లి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు షేక్ రఫీ, మల్లూరు అంకం రాజు, బీఆర్ఎస్ మండలయూత్ అధ్యక్షులు వల్లభనేని వవణ్, బీఆర్ఎస్ నాయకులు మందపాటి వాసిరెడ్డి, చీపు జగదీష్, చీపు సత్యనారాయణ, కందుల శ్రీనివాసరావు, తోట నాగరాజు, వీరపనేని బాబీ, పర్వతనేని వేణు, చందు పాల్గొన్నారు.



# భారీ వర్షంలో బాధితులను ఓదార్చిన ఎమ్మెల్యే

**- తల్లాడలో శాశ్వత పరిష్కారానికి చొరవ చూపండి**

**- అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే**

*తల్లాడ, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త*

గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగి పొర్లుతున్న నేపథ్యంలో పది గ్రామాల ప్రజలకు రాకపోకలకు అంతరాయం కలగడంతో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ ఆదివారం వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పరిశీలించారు. తల్లాడ వెంకట్రామ థియేటర్ రోడ్డులో నీళ్ళు నిలిచి ఉండగా గ్రామస్థులతో మాట్లాడారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. పినపాక, బిల్లుపాడు వాగులు పొంగి ప్రవహించడంతో పది గ్రామాల ప్రజలకు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. తల్లాడ జిల్లా పరిషత్ పాఠశాలలో కూడా నీళ్ళు భారీగా చేరింది. పినపాక బ్రిడ్జి వద్దకు కూడా వెళ్ళి వరద ఉధృతిని ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ నాయకులు గుర్రం శ్రీనివాసరావుతో కొద్దిసేపు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి. రవికుమార్, ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, ఎస్సై కొండలరావు, గిర్దావర్ ఎం. భాస్కర్, ఖాజా మొయినుద్దీన్, కార్యదర్శి కృష్ణారావు, నాయకులు కాపా సుధాకర్, రాయల రాము, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, గుర్రం శ్రీను, పొట్టేటి జనార్ధన్‌రెడ్డి, గొడుగునూరి లక్ష్మారెడ్డి, శ్రీనివాసరెడ్డి, తుమ్మలపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.










# అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలి

*కల్లూరు, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త*



కల్లూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో భారీ వర్షాలు కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గ్రామ పంచాయితీ కార్యదర్శులు, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు వైద్య సిబ్బంది అందుబాటులో స్థానికంగా ఉండాలని, గ్రామ పంచాయితి పరిధిలోని వాగులు, వంకలు, కాలువలు, కల్వర్టులు దగ్గర ప్రజలు దాటకుండా ఉండేందుకు ప్రజలను అప్రమత్తం చేయాలని ఆర్డిఓ రాజేంద్ర తహశీల్దార్‌లకు, ఎంపిడిఓలకు ఆదేశాలు ఇచ్చారు. తహశీల్దార్లు, ఎంపిడిఓలు నిరంతరం పర్యవేక్షణ చేయాలని అధికారులకు ఆదేశించారు.

# తెలగారం మర్లపాడులో ఘనంగా వినాయక చవితి సంబరాలు

*కల్లూరు, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త*

కల్లూరు మండలం మర్లపాడు గ్రామ పంచాయితీలో చిమ్మిరాల సురేష్ ఆధ్వర్యంలో గత 14 వసంతాలుగా వినాయకచవితి నవరాత్రి ఉత్సవాలను



ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా చిమ్మిరాల సురేష్ మాట్లాడుతూ మర్లపాడు గ్రామ పంచాయితీలో వినాయకచవితి ఉత్సవాలు గత 13 సంవత్సరాలు పూర్తి చేసుకుని ఈ 14వ సంవత్సరం ఘనంగా నిర్వహిస్తున్నామని ఆ గణనాధుని కృపాకటాక్షములు మా గ్రామంపై ఉండాలని, మట్టి విగ్రహంతో పూజించి పర్యావరణాన్ని కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు వంగల రామారావు, తొలికొండ శ్రీనివాసరావు, నేరెళ్ళ సత్యం, పసుపులేటి రవి తదితరులు పాల్గొన్నారు.

# జోరువానలో వినాయక చవితి సంబరాలు

*కల్లూరు, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త*

మండల పరిధిలోని కిష్టయ్య బంజర్ గ్రామంలో శ్రీ వీరబ్రహ్మేంద్రనగర్ కాలనీలో శ్రీ గణనాధుడి విగ్రహం వద్ద గణేశునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆ స్వామి వారి కృఫాకటాక్షాలు ఈ కాలనీ వాసులకు కలగాలని ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్ధప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, పిల్లలు, పెద్దలు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా గణేష్ మహరాజ్‌కి జై... గణేష్ మహరాజ్‌కి జై.. అంటూ గణనాధుని నామస్మరణతో మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ వార్డు సభ్యులు కంభంపాటి పుల్లాచారి, రామదుగు పురుషోత్తమచారి, ఎల్లంకి సూర్యంచారి, సత్తెనపల్లి శ్రీరాములు, చింతోజు నాగభూషణాచారి, ముచ్చర్ల వేణుమాధవాచారి, ముచ్చర్ల శివాజీ, పోతుగంటి తిరుమలాచారి, పోతుగంటి అర్జునచారి తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత నెలనెలా వైద్య శిభిరం విజయవంతం

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:*

అమరజీవి నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ (సిపిఎం కార్యాలయం) నందు ఉచితంగా నిర్వహించిన 21వ నెలనెలా వైద్య శిభిరం సంపూర్ణంగా విజయవంతమైంది. ఈ వైద్య శిభిరంలో దాదాపు 149 మందికి వైద్య సేవలు అందించారు. ఇందులో 122 మందికి బిపి, షుగర్, జనరల్ వైద్య సేవలు అందించారు. అలాగే, 27 మందకి ఎముకలు, కీళ్ళ ప్రత్యేక వైద్య సేవలు చేసారు. ఈ వైద్య శిభిరంలో ఎముకలు, కీళ్ళ ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ మేదరమెట్ల అనిల్‌కుమార్, ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ కొల్లి అనుదీప్ (ఎండి,డిఎం జనరల్ మెడిసన్), జనరల్ వైద్యులు డాక్టర్ హస్నద్‌బాబా రోగులకు వైద్య సేవలను అందించారు. అలాగే, బిపి, షుగర్ రోగులకు వంద రూపాయలకే నెలకు సరిపడా మందులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎన్‌జిఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఉద్యమాలకే పరిమితం కాకుండా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేస్తున్నట్లు ఆయన చెప్పారు. జోరుగా వర్షం కురుస్తున్నప్పటికి రోగుల వైద్య శిభిరంకు వచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారని ఆయన చెప్పారు. ఈ ఉచిత వైద్య శిభిరానికి విశేషంగా స్పందన లభించిందని ఆయన చెప్పారు. వైద్య శిభిరంను విజయవంతం చేసిన వైద్యులు, గ్రామీణ వైద్యుల సంఘం ప్రతినిధులతో పాటు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఉచిత వైద్య శిభిరంలో గ్రామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వరరావు, బండి పుష్పలత, వసుంధర ఒకేషనల్ కళాశాల ప్రిన్స్‌పాల్ ఈగ అనీల్‌కుమార్, విద్యార్ధులు రోగులకు ఇతరత్రా వైద్య సేవలతో పాటు మందులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో అమరజీవి నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు, సభ్యులు, సిపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు, మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, నాయకులు కట్టెకోల వెంకటేశ్వర్లు, చెరువు నర్సింహరావు, వల్లంచెట్ల భాస్కరరావు, పెద్దలు రాయల వెంకటేశ్వరరావు, వాలంటీర్‌లు షేక్.జమాల్‌పాషా, షేక్.అబ్దుల్, ఎస్‌కే.రహీం, ధీరావత్ నాగేశ్వరరావు, మంకెనపల్లి నర్సింహరావు, ఏలూరి కోదండరామారావు, మార్తి కొండలరావు, దండా సూర్యనారాయణ, బొడ్డు బాబూరావు, దండా సైదారావు, సామాల మల్లిఖార్జునరావు పాల్గొన్నారు.






## డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోరం బర్త్‌డే వేడుకలు

*కామేపల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:*

డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య బర్త్ డే వేడుకలను ఆదివారం ఘనంగ నిర్వహించారు. అఖిల భారత యాదవ మహాసభ ఖమ్మం జిల్లా కార్యాలయంలో, ఇల్లందులో భారీ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ



సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గంలో ప్రతి వ్యక్తికి సుపరిచితుడని, చిన్నప్పటి నుండే రాజకీయాలను పుణికి పుచ్చుకున్న వ్యక్తిగా, 2009లో కాంగ్రెస్ పార్టీ టికెట్ నిరాకరించినప్పటికీ స్వతంత్ర అభ్యర్థిగా కొద్ది తేడాతో ఓడిపోయాడని, తిరిగి 2014లో టికెట్ తెచ్చుకుని అఖండ మెజారిటీతో గెలవడం జరిగిందని, అదేవిధంగా 2023లో జరిగిన ఎన్నికలలో ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయిలోనే రికార్డు స్థాయిలో మెజార్టీ సాధించడం జరిగిందని తెలిపారు. మంచి మనసు గల వ్యక్తి అని, ముఖ్యంగా ఆయన బాటలో నేను నడవడం నా అదృష్టంగా భావిస్తున్నానని, ఒక అన్నలాగా నాకు మార్గదర్శిగా ఉన్నారని, అలాంటి వ్యక్తి ఇంకా ఎన్నో పుటట్టినరోజులు జరుపుకోవాలని, ఇంకా మంచి పనులు చేసి ఇల్లందు ప్రజల గుండెల్లో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోవాలని ఆశిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారి సింహాద్రి యాదవ్, డిసిసిబి డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు, బానోతు నరసింహ నాయక్, పుట్ట ఉపేందం, భూక్యానా గేంద్రబాబు నాయక్, బదావత్ నాగరాజు, శీలం పుల్లయ్య, గుగులోత్ రవి, మేకల మల్లికార్జున్, సత్తి వెంకన్న, మెండం శ్రీను, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరద బాధితులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి

### -మండల సిపిఎం నేతలు పగిడికత్తుల, రచ్చ డిమాండ్

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:*

వరద బాధితులకు ప్రభుత్వం వెంటనే తగిన నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని సిపిఎం పార్టీ జోన్ కమిటి నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, మండల సిపిఎం నాయకులు రచ్చా నర్సింహరావు డిమాండ్ చేసారు. ఆదివారం అమ్మగూడెం గ్రామం నందు సిపిఎం గ్రామశాఖ మహసభ సిపిఎం నాయకుడు అడపాల సత్యనారాయణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. తొలుత సిపిఎం జండాను ఆవిష్కరించారు. ఈ సభలో సిపిఎం నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, రచ్చా నర్సింహరావు మాట్లాడుతూ వరదల వలన ఇళ్ళు మనిగిపోయి నష్టపోయిన బాధితులకు రూ.5లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని, పంట నష్టపోయిన రైతులకు రూ.50వేలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేసారు. రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకటి, రెండు గ్యారెంటీలు తప్ప మిగతా వాటిని అమలుచేయడంలో విఫలమైనాయని వారు విమర్శించారు. అందరికి రుణమాఫీ అమలు చేయాలని వారు చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతోన్నాయని వారు ధ్వజమెత్తారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం సిపిఎం శ్రేణులు ఉద్యమించాలని వారు కోరారు. ఈ సభలో అమ్మగూడెం గ్రామ సిపిఎంశాఖ కార్యదర్శిగా అడపాల వెంకటరమణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల, గ్రామ నాయకులు బెల్లం లక్ష్మీ, వాసంశెట్టి నరసయ్య, వాసంశెట్టి నాగేశ్వరరావు, అడపాల సత్యనారాయణ, పుల్లారావు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## ముదిగొండ నూతన తాహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన సునిత ఎల్జిబెత్

*ముదిగొండ సెప్టెంబర్ 08, ప్రభాతవార్త :*

ముదిగొండ మండల తాహశీల్దార్‌గా సునిత ఎల్జిబెత్ భద్రాద్రి కొత్తగూడెం డిప్యూటీ తహశీల్దార్ గా బాధ్యతలు నిర్వహించి ప్రమోషన్ పై ముదిగొండ మండల తాహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు.



## ముంపు గ్రామాలలో వైద్య శిభిరాలు ఏర్పాటు చేయండి

### -డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ సుబ్బారావు వెల్లడి

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:*

వరద ముంపు గ్రామాలలో ఎటువంటి వ్యాధులు ప్రభలకుండా వైద్య శిభిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలను అందించాలని డిఎం అండ్‌హెచ్‌వో డాక్టర్ సుబ్బారావు వెల్లడించారు. సీజనల్ వ్యాధులు ప్రభల కుండా తగిన జాగ్రత్తలు చేపట్టాలని ఆయన చెప్పారు. ఆదివారం బోదుల బండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆయన సందర్శించారు. ఆసుపత్రిలోని రికార్డులను ఆయన పరిశీలించారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాలను ఆయన తిరిగి పరిశీలించారు. సీజనల్ వ్యాధుల గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. డెంగ్యూ, చికెన్‌గున్యా వ్యాధుల కేసులు నమోదు అవుతున్నాయా, వాటిని నివారించేందుకు ఎటువంటి జా గ్రత్తలు పాటిస్తున్నారని ఆయన వైద్యలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని ల్యాబ్ నందు అన్ని పరీక్షలు చేస్తున్నారా అనే వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అలాగే, ఓపి రూమ్, ఐసి రూమ్, లేబర్ రూమ్‌లను ఆయన కలియతిరిగి సంతృప్తిని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో బోదులబండ పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గీత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## ఉధృతంగా ప్రవహిస్తున్న బుగ్గవాగు

**భారీగా రహదారిపైకి వచ్చిన వరద నీరు**

**బుగ్గవాగును సందర్శించిన తహశీల్దార్, ఎంపిడివో, ఐబి ఏఈఈ**

**కొనసాగుతున్న పోలీస్ పహారా**

**కొత్త లింగాల, డోర్నకల్ ప్రధాన రహదారిలో నిలిచిపోయిన రాకపోకలు**

*కామేపల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం పొన్నెకల్లు బుగ్గవాగు శని, ఆదివారం కురిసిన భారీ వర్షానికి పొంగి పోర్లుతుంది. ఉధృతంగా ప్రవహిస్తుండటంతో వరదనీరు సైతం ప్రధాన రహదారిపైకి భారీగా వచ్చి చేరింది. దీంతో కొత్తలింగాల, డోర్నకల్ ప్రధాన రహదారిలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. మళ్ళింపు మార్గంలో ప్రయాణాలు సాగుతున్నాయి. ఉధృతంగా ప్రవహిస్తున్న బుగ్గవాగును తహశీల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపిడివో జి.రవీందర్, ఐబి ఏఈఈ వినోద్ సందర్శించారు. పరిస్థితిని పరిశీలించి రాకపోకలను నిలిపివేశారు. ఎటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా ప్రమాద భరితంగా పరిస్థితి ఉండటంతో ఆ రహదారిలో ప్రయాణీకులు ప్రయాణించకుండా సింగరేణి రూరల్‌సిఐ బి.తిరుపతిరెడ్డి, స్థానిక ఎస్సై బి.సాయికుమార్ సారథ్యంలో పోలీస్ సిబ్బంది అంజి తదితరులు మకాం వేసి బందోబస్తు నిర్వహిస్తున్నారు. వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇండ్లలోనే క్షేమంగా ఉండాలని కోరారు. తప్పని పరిస్థితి అయితేనే బయటికి రావాలని, సాధ్యమైనంతవరకు ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సక్రు నాయక్, రుక్కితండా పంచాయితీ కార్యదర్శి రాజేష్ ,నెమలిపురి పంచాయితీ కార్యదర్శి కోటేశ్వరావు, రెవిన్యూ, పంచాయితీ, ఐబి, వ్యవసాయ శాఖ, మిషన్ భగీరథ లైన్‌మెన్‌లు వాంకుడోత్ శ్రీకాంత్, బానోత్ రవి, గుడిమెట్ల శేఖర్, ఎర్రబోయిన కృష్ణయ్య, బత్తుల మల్లయ్య, మల్టీపర్పస్ వర్కర్లు మేకల మల్లిఖార్జున్, ఎం.సురేష్, బి.బాను తదితరులు పాల్గొన్నారు.







# ముష్టికుంట్లలో డిప్యూటీ సిఎం భట్టి పర్యటన



బోనకల్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామంలో బిసి కాలనీలో ఇండ్లలోకి వరద నీరు చేరడంతో కాలనీ వాసులకు తీవ్ర నష్టం వాటిల్లింది. దీనిలో భాగంగా ఆదివారం ముష్టికుంట్ల గ్రామంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క పర్యటించారు. వరద బాధితులను పరామర్శిం చారు. వారి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నాయకులు, గ్రామస్తుల కోరిక మేరకు వరద ముంపునకు గురి కాకుండా ఆర్అండ్‌బి రోడ్డు వెంబడి డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని కోరడంతో వెంటనే స్పందించి అంత అంచనా వేసి పంపాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ముష్టికుంట్లలో గ్రామంలో పల్లె దవాఖాన శిథిలావస్థకు చేరడంతో దాని చుట్టూ నీరు చేరి కూలిపోయే ప్రమాదం ఉన్నందున డిప్యూటీ సిఎం భట్టి దృష్టికి నాయకులు తీసుకెళ్లగా వెంటనే భట్టి అధికారులను పరిశీలించాలని ఆదేశించారు. అవసరమైతే పల్లెదవఖానా నూతన భవనానికి అంచనా వేసి పంపిచాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో



ప్రజలు వివిధ సమస్యలపై డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కకు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, పిసిసి సభ్యులు పైడిపల్లి కిశోర్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్యా సైదా నాయక్, చేబ్రోలు వెంకటేశ్వరరావు, పిల్లల మర్రి నాగేశ్వరరావు, ఎర్రంశెట్టి సుబ్బారావు, బిపి నాయక్, భూక్యా భద్రు నాయక్, వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.




## జిల్లా యంత్రాంగం సూచనలను పాటిస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**

కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:

రాబోయే రెండు రోజుల్లో జిల్లాకు భారీ వర్ష సూచన నేపద్యంలో జిల్లా అధికార యంత్రాంగం సూచనలను పాటిస్తూ ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్‌రోజు ఒక ప్రకటనను విడుదల చేశారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయ టికి రావొద్దని సూచించారు. వరద నీటితో ప్రమాదకరంగా మారిన రోడ్లను దాటడానికి ప్రయత్నం చేయవద్దని సూచించారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు, నదులు, చెరువుల వద్దకు చూడానికి వెళ్లి ప్రమాదాలకు గురికావొద్దని తెలిపారు. వర్షాలు తగ్గే వరకు వ్యవసాయ పనులకు, పశువులు కాయడానికి వెళ్లకుండా ఉండాలని సూచించారు. ఇతర శాఖల అధికారుల సమన్వయంతో జిల్లా పోలీసుశాఖ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపా రు. భారీ వర్షాల కారణంగా అకస్మాత్తుగా వాగులు, నదులలో నీటి మట్టం పెరిగే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంత ప్రజలు అధికారుల సూచనలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే ప్రభు త్వం తరపున ఏర్పాటు చేసిన పునరా వాస కేంద్రాలకు తరలి వెళ్లాలని విజ్ఞప్తి చేశారు.

## నేటి ప్రజావాణి రద్దు

కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్8 - ప్రభాతవార్త:

భారీ వర్షాలు కురుస్తోన్నందున సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడంలేదని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ తెలిపారు. ప్రజలు కలెక్టరేట్‌కు రావద్దని ప్రకటనలో తెలిపారు.

# వరదల వల్ల జరిగిన నష్టంపై సమగ్ర సర్వే





**క్షేత్రస్థాయిలో వివరాలు సేకరిస్తున్న అధికారులు**

**అధికారుల పనితీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:

మున్నేరు వరద ముంపు ప్రాంతాల్లో అన్ని ప్రభుత్వ విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో నష్టం వివరాలను సమగ్రంగా సేకరిస్తున్నారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ తెలిపారు. ఆదివారం కాల్వొడ్డు, జూబ్లిక్లబ్, రజబ్‌అలీ పార్క్ ఏరియా, జూబ్లిపుర, మున్నేరు వరద ముంపు ప్రాంతాల్లో కలెక్టర్ పర్యటించి బాధితులతో మాట్లాడారు. ఇటీవల వచ్చిన వరద ఎన్నడూ లేని విధంగా జూబ్లిక్లబ్ వరకు రావడానికి గల ప్రదాన సమస్యలను పరిష్కరించడం కోసం కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్థానికులు చిరు, వ్యాపారులతో మాట్లాడి వరద ముంపు ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో లేని విధంగా వర్షం బీభత్సం సృష్టించిందని పలు కుటుంబాలకు ఆస్తి నష్టం అపారంగా జరిగిందని బాధితులను ఓదార్చారు. ధైర్యంగా ఉండాలని జరిగిన నష్టం వివరాల సేకరణ ప్రక్రియ చురుగ్గా కొనసాగుతుందని చెప్పారు. మున్నేరు వరద బాధితుల సమగ్ర సమాచారం వేగవంతంగా ప్రభుత్వానికి సమర్పిస్తామని తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో ఇబ్బందులు, రోడ్డులు, సైడ్ కాలువలు, విద్యుత్‌లైన్‌లు, వివిధ మౌలిక సదుపాయాలను ప్రాథమిక అంచనాలతో తక్షణ మరమ్మత్తులు పూర్తి చేస్తామన్నారు. పర్యావరణంలో వస్తున్న మార్పుల కారణంగా ప్రకృతి విపత్తులు అసాధారణ స్థాయిలో ప్రజలను ఇబ్బందులు పెడుతున్నాయని అన్నారు. వాతావరణ శాఖ చెప్పిన సూచనల ప్రకారం మున్నేరు ఎగువన ఉన్న వర్షాభావం వల్ల ముందస్తు ముప్పులను గమనించి మున్నేరు పరివాహక లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను సురక్షితంగా పునరావాస కేంద్రాలకు రావాలని కోరుతూ ఇంటింటికి తిరిగి ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. దయచేసి అధికారులకు, సిబ్బంది మున్నేరు ముంపు ప్రదేశాల స్థానికులు సహకరించాలని కలెక్టర్ అన్నారు. రానున్న నాలుగైదు రోజులు వర్షాల పట్ల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, జ్వరం,సీజనల్ వ్యాదులను నిర్లక్ష్యం చేయవద్దని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ట తదితరులు ఉన్నారు.



# కోట్ల విలువైన పైపులు ఏమయ్యాయి ?

**ఆర్‌డబ్ల్యుఎస్ నిద్రపోతున్నదా ? దోపిడీకి దన్నుగా ఉన్నదా**

**తమకే పాపం తెలియదంటున్న అధికారులు**

**రామగోవిందాపురంలో రాజుకుంటున్న చిచ్చు**

సత్తుపల్లి-ప్రభాతవార్త

నాలుగేళ్ళ క్రితం బోరుబావుల అవసరాల కోసం తెచ్చి పెట్టిన కోట్ల విలువైన కేసింగ్ పైపులు దోపిడీకి గురవడం ఆలస్యంగా బయట పడింది. వాస్తవంగా 600 కి పైగా తెచ్చి పెట్టినట్లు స్థానికులు చెబుతున్నారు. అందులో ఇప్పుడు చాలావరకూ మాయమయ్యాయి. ఒక్కో దాని విలువ రూ.15వేలు పైమాటేనట. 20 అడుగుల నిడివితో 10-11-12 గేజిలు గల ఈ విలువైన సంపదని సత్తుపల్లి మండలం రామగోవిందాపురం ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయంలో దింపారు. ఇది నాలుగేళ్ల క్రితం మాట. చుట్టుపక్కల బోరుబావుల నిర్మాణాలకోసమని వీటిని ముందుగానే ఇక్కడికి చేర్చుకున్నారు. బాగానే ఉంది. కానీ గడచిన ఇన్నేళ్ళుగా సంబంధిత అధికారులు వాటిని వాడకపోగా, కనీసం వాటివైపు కన్నెత్తి చూడకపోవడంతో అందులో చాలావరకూ దోపిడీకి గురయ్యాయి. ఎవడూ పట్టించుకోకపోతే ఎలా ఉంటుంది. ఎవరికి దొరికింది వారు పట్టుకుపోరా ఏంటి ? ఇది ప్రజల సొమ్ము. దీనికి ఆ అధికారులే గార్డియన్లుగా ఉండాల్సింది పోయి ఎవడికి పుట్టిన బిడ్డలే అన్న చందంగా వ్యవహరించినట్లు తీవ్ర విమర్శలు ప్రజలనుంచే వినిపిస్తున్నాయి. ప్రజలెవరో అన్నారని కాదుగానీ..ఇంత ఖరీదైన మెటీరియల్‌ని ప్రభుత్వ కార్యాలయ ఆవరణలో దింపినప్పుడు వాటిని కాపుకాయాల్సిన కనీస బాధ్యత వీళ్ళకి ఎందుకు లేకుండా పోయిందో..ఉన్నతాధికారులు నిగ్గదీయాల్సిందే. ఈసందర్భంగా మరో ఆరోపణ తప్పకుండా చెప్తారు. అదేమంటే ఈ దోపిడీకి పరోక్షంగా అధికారులే సహకరించారేమోనని. నిజమే ఇదీ వ్యక్తమయింది. కావాలని ఎవరో వీటిని తెగనమ్ముకున్నారా అనే అనుమానాలు కూడా లేకపోలేదు. ఇందుకు ఆధారాలు లేకపోయినా ప్రజల ఆస్తిని కాపాడాల్సిన వాళ్ళే కళ్ళు మూసుకు న్నప్పుడు, అమూల్యమైన సంపద అదృశ్యమైనప్పుడు, ఇందుకు బాధ్యులెవరైతే ఉంటారో వాళ్ళే నిందలను మోయాల్సిందే. ఇదొక కోణం కాగా ఇందులో ఇంకోటి కూడా ఉన్నది. బోరు బావుల నిర్మాణానికి పాలనాపర మంజూరీలు (అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్లు) వచ్చి ఉండబట్టే అంత ఖరీదైన కేసింగ్ పైపులను డిపార్ట్‌మెంట్ డంప్ చేసి ఉండాలి. మరి ఇన్నేళ్ళుగా ఈపైపులను వినియోగించకుండా దుర్వినియోగ మవడానికి కారణాలేంటనేది ఆలోచించాలి. బోరు బావుల నిర్మాణం జరగలేదా ? జరగకపోతే ఎందుకు జరగలేదు ? ముందు మంజూరీ ఇచ్చి ఆ తరువాత పథకా న్ని ఆపేశారా ? అలా అడ్డగోలుగా ఆపేసి ఉంటే ఆలీ చూలూ లేకుండా అంత అర్జం ట్‌గా కేసింగ్ పైపుల్ని ముందుగానే ఎందుకు కొన్నారు ? ఎక్కడ కొన్నారు ? ఎంతకి కొన్నారు ? ఆ పైపుల డేటాప్‌మాన్యుఫ్యాక్చర్ ఎప్పుడు ? వీటి నాణ్యతలో ఏదేని లోపాలుంటే ఎవరైనా అధికారులతో కుమ్మక్కయి వీటిని ఆర్‌డబ్ల్యుఎస్‌కి అంటగట్టారా ? ఇది ఒకవేళ నిజమైతే ఇందుకు బాధ్యులెవరు ? అసలీ అనుమానాలు ఎంతవరకూ నిజం ? ఈ అనుమానాలను వ్యక్తం చేస్తున్నది మేం కాదు స్థానిక ప్రజలు. వీటన్నింటికీ అధికారులు సమాధానం చెప్పితీరాలి. ఎత్తుకుపోయిన పైపుల వెనుక శాఖాపరమైన సాకారమున్నదా అనేది కూడా తెలాలి. ఇందులో ఇంకో ట్విస్ట్ ఏమంటే సంబంధిత శాఖలేవీ అసలీ పైపులు తమవి కాదంటే తమవి కాదంటున్నారు. ఐతే మరి పైపున్న భగవంతుడివేమో నిగ్గు తేల్చాలని అందరూ డిమండ్ చేస్తున్నారు.

## యువత ఆధ్వర్యంలో సీఎస్ఐ పాఠశాలకు మరమ్మత్తులు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



మండల కేంద్రమైన లక్ష్మీనగరంలో గ్రామంలో ఉన్న సీఎస్ఐ పాఠశాల కొన్ని నెలలుగా మూతబడి గ్రామస్తుల చొరవ, పత్రికలలో వచ్చిన కథనాలతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పునఃప్రారంభం అయ్యింది. ఆ పాఠశాలలో మౌళిక సదుపాయాలు లేక విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన లక్ష్మీనగరం గ్రామ యువకులు పాఠశాలలో మౌళిక సదుపాయాల కల్పనకు చిన్న చిన్న మరమ్మత్తులు నిర్వహించేందుకు ముందుకు వచ్చారు. పాఠశాలలో విద్యార్థులకు త్రాగునీటి సమస్యను గుర్తించి మంచినీటి పైపులైన్‌ను నిర్మించారు. అలాగే గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతో పాశాల భవనానికి ఉన్న చిన్న చిన్న మరమ్మత్తులను వారి ఆర్థిక సహాయంతో పనులను చేపట్టారు. పాఠశాల ఫ్లోరింగ్ శిథిలావస్థకు చేరడంతో ఫ్లోరింగ్ నిర్మాణాన్ని చేశారు. పాఠశాల ఆవరణంలో ఉన్న చెత్తా, చెదారం, పిచ్చిమొక్కలను తొలగించారు. ఆ గ్రామంలో పాఠశాలకు పూర్వవైభవం తీసుకువచ్చేలా చిన్న చిన్న సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరించుకోవాలని పాఠశాల నిర్వహణ ప్రతి రోజు ఉండేలా యువకులు ముందుకు వస్తున్నామని ఈ సందర్భంగా వారు తెలిపారు. గ్రామంలోని పాఠశాల పునః ప్రారంభం అవ్వడానికి గ్రామ యువకులు, విద్యార్థుల తల్లిదండ్రులు చేసిన కృషిని పలువురు కొనియాడారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండల పరిధిలోని రేగుబల్లి గ్రామం వద్ద ఈ నెల 03వ తేదీన జరిగిన ఆటో ప్రమాదంలో గాయపడిన గంగోలు గ్రామానికి చెందిన కుషిని సందీప్ (36) అనే వ్యక్తి తీవ్ర గాయాల పాలై చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందాడు. మృతుని మేనమామ బర్ల రవి ఫిర్యాదు మేరకు ఈ సంఘటనపై దుమ్ముగూడెం ఎస్సై గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆంధ్రాలో విలీనమైన ఐదు పంచాయతీలను తెలంగాణలో కలపాలి

### -ఓయూ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం శ్రీరామ్

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల విభజనలో భద్రాచలంకు ఆనుకుని ఉన్న ఐదు గ్రామపంచాయతీలను ఆంధ్రలో కలిపి భద్రాచలం అస్థిత్వాన్ని దెబ్బ తీశారని ఓయూ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం శ్రీరామ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆ ఐదు పంచాయతీలను తిరిగి తెలంగాణలో కలపాలని రెండు రాష్ట్ర ప్రభుత్వాలను విజ్ఞప్తి చేస్తూ ఆదివారం దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా గడ్డం శ్రీరామ్ మాట్లాడుతూ .. గతంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీ అయినప్పుడు ఐదు పంచాయతీలను తిరిగి తెలంగాణకు ఇచ్చేందుకు సూత్రప్రాయంగా అంగీకారం జరిగిందని, కానీ పార్లమెంట్ స్థాయిలో ఇంత వరకు ఎలాంటి కార్యాచరణ జరగలేదని, భద్రాచలం రక్షణ అర్థం కావచ్చు లేదా ఐదు పంచాయతీల ప్రజల శాశ్వత సమస్య పరిష్కారం దృష్ట్యా కావచ్చునని, విభజన సందర్భంలో సమస్యలను తీర్చేందుకు భద్రాచలం ముంపు మండలాలను ఆంధ్రకు అప్పగించిన సమయంలో ఉత్పన్నమైన సమస్యగా ఈ ఐదు పంచాయతీల సమస్యలను గుర్తించి తక్షణమే తెలంగాణలో కలపాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై చేస్తున్న పలు పోరాటాలకు మొదటి నుంచి సహకరిస్తున్న పొదెం వీరయ్య, తుమ్మల నాగేశ్వరరావులు తక్షణమే కార్యాచరణ చేపట్టే విధంగా కృషి చేయాలని, అధికారంలోకి వస్తే కలిపేందుకు కృషి చేస్తామని ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. నక్క రత్నకుమార్, నక్క శాంతకుమార్, నాగళ్ళ పద్మ, గోపి, జంపన్న, భిక్షంలో పాల్గొనగా ఆవులూరి సత్యనారాయణ దీక్షను ఉద్దేశించి మాట్లాడారు. చల్లగుళ్ళ నాగేశ్వరరావు దీక్షను విరమింపజేశారు.

## కామ్రేడ్ టీ.వీ.ఆర్.చంద్రంకు సీపీయం ఘననివాళి

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



కామ్రేడ్ టీ.వీ.ఆర్.చంద్రం 28వ వర్ధంతిని భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన స్థూపం వద్ద పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు యం.బీ.నర్సా రెడ్డి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించగా సీనియర్ నాయకులు మచ్చా వెంకటేశ్వరరావు, ఎం.వీ.ఎస్.నారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. కామ్రేడ్ టీ.వీ.ఆర్.చంద్రం పార్టీకు, ప్రజలకు చేసిన సేవలను గుర్తుచేశారు. సమస్యలపై ప్రజలను కదలించి ప్రజా పోరాటాలను బలోపేతం చేయటమే అమరజీవి కామ్రేడ్ టీ.వీ.ఆర్.చంద్రంకు ఇచ్చే ఘననివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్‌బాబు, పట్టణ కమిటీ సభ్యులు నకిరేకంటి నాగరాజు, కుంజా శ్రీనివాస్, సంద్ర భూపేంద్ర, అనేష్, రాయల రాములు తదితరులు పాల్గొన్నారు.

## బెజవాడ బాధితులకు నిత్యావసర కిట్లను పంపిణీ చేసిన జెకెసిటీ

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భారీ ఎత్తున విస్తారంగా కురిసిన వర్షాలతో విజయవాడలో సింగ్‌నగర్, దాబాకొట్టు సెంటర్, బాంబే కాలనీతో పాటుగా మరెన్నో ప్రాంతాలు జలమయమై జనజీవనం అతలాకుతలం అయ్యింది. ఈ నేపథ్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు డివిజన్‌లోని నిమ్మలగూడెం గ్రామానికి చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యులు, తెలుగుదేశం నాయకులు మహమ్మద్ జమాల్‌ఖాన్ తన సహచర సిబ్బందిని జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుల సహాయంతో ప్రతి కుటుంబానికి 5 కేజీల బియ్యం, చింతపండు, ఉప్పు, పప్పు, కారం, మంచినూనెతో పాటుగా బంగాళదుంపలు, కూరగాయలను కలిపి 500ల కిట్లగా తయారు చేశారు. రూ.9లక్షల విలువ గల ఈ కిట్లను జేకేసిటీ ట్రస్ట్ బాధ్యులు జమాల్‌ఖాన్, ఇమ్రాన్‌ఖాన్ చేతులమీదుగా బాధితులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా బాధితులు కన్నీటిపర్యంతమై కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్ సుభాని, ఏక్ గౌస్‌బాషా, నాగుల్‌మీరా, టీడీపీ నాయకులు మాజీ జడ్పీటీసీ ముత్యాల రామారావు, జడ్పీటీసీ వాళ్ల రంగారెడ్డి, బురక కన్నారావు, పాయం రమారావు, రసూల్, శ్రీరామ్, పుట్టి రమేష్‌బాబు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు కణితి మధు, వెంకన్న, సురేష్, సూఫీ సర్ఫరాజ్ అలీ, జేకేసిటీ ట్రస్ట్ సభ్యులు జావేద్, రియాజ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టం వివరాలను క్షేత్రస్థాయిలో పర్యటించి నమోదు చేస్తున్నాం

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

ఇటీవల భారీ వర్షాలకు బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా వరి పత్తి పంట పొలాలు దెబ్బతిన్నాయని మండల వ్యవసాయ శాఖ అధికారి శంకర్ తెలిపారు. మండల పరిధిలోని నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామ పరిధిలో వరదలకు దెబ్బతిన్న పంట పొలాలను ఆదివారం రైతులతో కలిసి ఆయన పరిశీలించారు. వరదలకు దెబ్బతిన్న పంట పొలాలను ఏఈవోలతో కలిసి క్షేత్రస్థాయిలో దెబ్బతిన్న పంట పొలాల వద్దకే వెళ్లి వివరాలు నమోదు చేసుకుంటున్నామని ఆయన తెలిపారు. భారీ వర్షాల ధాటికి లోతట్టు ప్రాంతాలతో పాటు మెట్ట పొలాల్లో పంటలు దెబ్బతిన్నాయని ఆయన తెలిపారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు దెబ్బతిన్న పంటల నివేదికలను తయారు చేసి ఉన్నతాధికారులకు పంపించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడాలని రాబోయే భావి తరాలకు ఉజ్వల భవిష్యత్ అందించాలనేదే ముఖ్య ఉద్దేశ్యమని 9ఎక్స్‌ప్రెస్ న్యూస్ టీం ఆధ్వర్యంలో మట్టి గణనాధుని విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానం సెంటర్ నందు వినాయక చవితి సందర్భంగా 1000 మట్టి విగ్రహాలను పంచుతూ పర్యావరణంపై అవగాహన కల్పిస్తూ భక్తులు పర్యావరణ పరిరక్షణకై మట్టితో తయారు చేసిన విగ్రహాలకు పూజా కార్యక్రమాలను నిర్వహించాలని కోరుతూ ఈ కార్యక్రమంలో చేపట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిందా, జర్నలిస్టులు లక్ష్మీకాంత్, రవికుమార్, తమ్మళ్ల రాజేష్, పుష్పగిరి, తదితరులు పాల్గొన్నారు.

## బీఎన్ఆర్‌కు దక్కిన అరుదైన గౌరవం

### -రాష్ట్ర స్థాయి గురుబ్రహ్మ అవార్డు కైవసం

### -వెల్లువెత్తిన అభినందనల వర్షం

*సారపాక, ప్రభాతవార్త:*



జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని వివిధ రంగాలలో నిష్టాతులైన వ్యక్తులకు ఆదివారం రవీంద్ర భారతిలో అతిరథ మహారథుల చేతులమీదుగా అవార్డు ప్రధానోత్సవం నిర్వహించారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా నుండి బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బీఎన్ఆర్‌ని ఎంపిక చేసి రాష్ట్రస్థాయిలో గుర్రు బ్రహ్మ అవార్డును వల్లూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్, ముఖ్యఅతిథులు ఎమ్మెల్యే గోపాలరావు, సినీ హీరో సుమన్, సంఖ్యా శాస్త్రజ్ఞులు దైవజ్ఞ శర్మ, ప్రభుత్వ విప్ బీర్ల ఐయల్య, సినీ ఆర్టిస్టు దొరై స్వామి తదితరుల చేతుల మీదుగా అందజేశారు. గురుబ్రహ్మ అవార్డు అందుకున్న సందరర్భంగా బీఎన్ఆర్‌కు పలువురు శుభాకాంక్షలు, అభినంధనలు తెలుపుతూ, మీరింకా ఎన్నో అత్యున్నత పురస్కారాలను పొందాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు.

## అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలి..

*కరకగూడెం,ప్రభాతవార్త:*

అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని రేషన్ కార్డుపేరిట కొర్రీలు లేకుండా రైతులందరికీ తక్షణమే రుణమాఫీ చేయాలని సిపిఎం జిల్లా పార్టీ కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని భట్టుపల్లి గ్రామంలో ఊకే నర్సింహారావు అధ్యక్షతన కరకగూడెం సిపిఎం మండల పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న పాల్గొని. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అధికారంలో ఉన్న కాంగ్రెస్‌పార్టీ టీఆర్ఎస్ విధానాలనే అనుసరిస్తుందని ప్రజలు గత ఎన్నికల్లో తిరస్కరించారని 6 గ్యారంటీల స్కీంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న సన్నకారు రైతులను కొట్టి బడా బాబులకు కట్టబెట్టే విదానాన్ని అనుసరిస్తుందని రైతుబంధులో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని విమర్శిస్తూనే రైతుబంధులో కొన్ని ఎకరాల వరకే పరిమితం చేస్తామనడం అదే రుణమాఫీలో ఎన్ని ఎకరాలున్నాసరే రుణమాఫీ చేయడం అంటే చిన్న సన్నకారు రైతులను కొట్టి బడా రైతులకు పెట్టడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు రానున్న రోజుల్లో పార్టీ మహాసభలు జరగనున్నాయని ఆ మహసభల్లో ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలను చర్చించి సమస్యల పరిష్కారానికి సిపిఎంపార్టీ ముందుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కొమరం కాంతారావు, మండల పార్టీ సభ్యులు చర్ప సత్యం, బిలపాటి శంకరయ్య, కణితి రాము, తధితరులు పాల్గొన్నారు.

# మాది ప్రజాప్రభుత్వం

## బాదితులను ఆదుకోవడంలో వెనుకాడం

-రాత్రివేళల్లో బాదితుల వద్దకు వెళ్ళి పరామర్శలు

-క్షేత్రస్థాయిలో పంటలు,రహదారులను పరిశీలించిన భట్టి

-నష్టం,పునర్నిర్మాణాలకు అంచనాలువేయాలని ఆదేశాలు

- మృతుల కుటుంబాలకురూ.5లక్షల చెక్కులఅందచేత

(చింతకాని,మధిర,ఎర్రుపాలెంలో డిప్యూటి సిఎం సుడిగాలి పర్యటన)

*చింతకాని-మధిర,సెప్టెంబర్8ప్రభాతవార్త*

మాది ప్రజాప్రభుత్వం ప్రజలకోసం ప్రతిక్షణం పనిచేసేందుకు సిద్దంగా ఉన్నామని, వారికి జరిగిన నష్టాన్ని పూడ్చడంతో పాటు రహదారులు,వంతెనల నిర్మాణాలకు సంబందించి మరమ్మత్తులు, కొత్తనిర్మాణాలకు చర్యలు చేపడతామని డిప్యూటీసిఎం మల్లుభట్టివిక్రమార్క అన్నారు. శనివారం అర్ధరాత్రి,ఆదివారం మధిర నియోజకవర్గం పరిధిలోని చింతకాని,మధిర,ఎర్రుపాలెం మండలాలలో ఆయన సుడిగాలిపర్యటన చేసారు. చింతకాని మండలంలో మున్నేరు వరద ఉధృతితో పాటు వాగులు చెరువులు పొంగిపొర్లడం వలన నెలకొన్న పరిస్థితులను పంటనష్టం పరిస్థితులను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. ఆదివారం కూడా మండలంలో పర్యటించిన ఆయన అధికారులకు స్పష్టమైన ఆదేశాలను ఇస్తూ నష్టం అంచనాలను త్వరితగతిన చేపట్టాలని, అవసరమైన అంచనా నివేదికలను తయారుచేసి అందించాలని ఆదేశించారు. భారీ వర్షం కురుస్తున్నా ప్రజలను పరామర్శించడంలో,వారి కష్టాలను తెలుసుకుని వారి ఇబ్బందులను తీర్చేందుకు ఉపముఖ్యమంత్రి మల్లుభట్టివిక్రమార్క అత్యంతసాహసోపేతంగా ముందుకుసాగారు. అడుగడుగునా బాదితులకు భరోసాకల్పిస్తూ అధికారులకు ఆదేశాలిస్తూ ముందుకుసాగారు. వరదబాదితులను ఆదుకునేందుకు ప్రభుత్వం ఎంత ఖర్చైనా భరించేందుకు సిద్దంగా ఉన్నదన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ఆదివారం ఉదయం నుండి మండలంలో మత్కేపల్లివద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న గట్టుబంధం చెరువు ప్రవాహం వలన మత్కేపల్లి-తిరుమలాపురం మద్య భారీగా గండ్లు ఏర్పడి రోడ్డు ఎక్కడికక్క కోతకు గురికాగా, వాటిని భట్టివిక్రమార్క పరిశీలించారు. వాగులు నుండి ప్రవహిస్తున్న వరదనీటితో చెరువులు నిండి కట్టలు తెగిపోతుండడంతో తెలుసుకున్న ఆయన వాటిని పరిశీలించారు. తుమ్మలమ్మచెరువు,నేరెడచెరువు,లచ్చగూడెంనల్లచెరువులకు వరదపోటెత్తడంతో మత్కేపల్లి వద్ద ఆనీరు పొంగిపొర్లుతుండడంతో వేలాది ఎకరాలు నీటిలో మునిగి రైతన్నలకు తీవ్రనష్టం వాటిల్లే పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆయన ఎదుట ఆవేదన వ్యక్తంచేసారు. ఒకవైపుభారీ వర్షం కురుస్తున్నా పరిస్థితులు ప్రమాదకరంగా ఉన్నా భట్టివిక్రమార్క క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలన చేసారు. అనంతరం ఆయన మధిర మండ ల పరిధిలోని దెందుకూరు గ్రామంలో మృతిచెందిన నన్నేబోయినపద్మావతి కుటుంబానికి రూ.5లక్షల చెక్కును అందచేసారు. చిలుకూరు గ్రామంలో కట్టేరు,వైరా ఏరు వరద ఉధృతితో మరోమారు మునిగిపోయిన పంటలను ఆయన స్థానిక మాజీసర్పంచ్ నిడమానూరువంశీసంధ్య,నాయకులతో కలిసి పరిశీలించారు. అక్కడి నుండి ఎర్రుపాలెం మండలం వెళ్ళిన ఆయన మీనవోలు మీదుగా భీమవరం గ్రామం వరకు రహదారివెంట ఉన్న పొలాలను పరిశీలిస్తూ రైతులతో మాట్లాడారు. ఎర్రుపాలెం మండలం భవానీపురంలో మృతి చెందిన మలిశెట్టిసాంబశివరావు కుటుంబాన్ని పరామర్శించి రూ.5లక్షల చెక్కును అందచేసారు. ఈపర్యటనల్లో ఆయన మాట్లాడుతూ

కాంగ్రెస్‌నేతృతంలోని ప్రజాప్రభుత్వం ప్రజల కోసం ప్రతిక్షణం పనిచేసేందుకు సిద్దంగా ఉన్నదన్నారు.రైతులు,ప్రజలు అధైర్యపడపద్దని ,తానున్నానని ఆయన భరోసా ఇచ్చారు. మున్నేరుకు క్రమక్రమంగా వరద పెరుగుతున్న నేపథ్యంలో లోతట్టుప్రాంతాలు,చుట్టుపక్కల ప్రజలను ఖాళీచేయించి పునరావాసకేంద్రాలకు తరలించాలని ఆయన కలెక్టర్‌ను ఆదేశించారు. వరదల నేపథ్యంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు.

వరదల వలన ఏర్పడిన నష్టాన్ని పూర్తిస్తాయిలో అంచనాలు వేసి నివేదికలను సిద్దంచేసి పంపాలని ఉన్నతాధికారులను ఆయన ఆదేశించారు. అనంతరం మత్కేపల్లిగ్రామంలో పాడైన ఇండ్లను ఆయన పరిశీలించారు. ఈకార్యక్రమాలలో మూడు మండలాల పార్టీ మండల అధ్యక్షులు అంబటివెంకటేశ్వర్లు,సూరంశెట్టికిశోర్,వేమిరెడ్డిసుధాకర్‌రెడ్డిలతో పాటు అధికారులు, పలువురు నాయకులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## శాంతియుత ర్యాలీని విజయవంతం చేయాలి

*నల్లబెల్లి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త*



గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నిరంతరం వైద్య సేవ అందిస్తున్న ఆర్ఎంపిపిఎంపి వైద్యులపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఎన్ఎంసి దాడులకు నిరసనగా నర్సంపేట పట్టణంలో సోమవారం జరిగే గ్రామీణ వైద్యుల నిరసన ర్యాలీలు విజయవంతం చేయాలని రాష్ట్ర గ్రామీణ ఆదర్శవంతుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్ఎన్.హరిబాబు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని మండల అధ్యక్షుడు ఊటుకూరు చక్రపాణి అధ్యక్షతన జరగిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్ఎన్ హరిబాబు మాట్లాడుతూ తెలంగాణ మెడికల్ కౌన్సిల్‌తో పాటు ఇండియన్ మెడికల్ కౌన్సిల్ ఇటీవల గ్రామాలలో వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపిపిఎంపి వైద్యులపై దాడులు చేయడంతో పాటు వారిపై కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఇలాంటి దాడులు. అక్రమ కేసులు మరోమారు పునరావృతం కాకుండా ఉండటంతో పాటు మన గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం గుర్తింపు ఇవ్వాలని కోరుతూ ఈ శాంతియుత ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ఈ ర్యాలీకి మండలంలోని అన్ని గ్రామాల ఆర్ఎంపిపిఎంపి వైద్య సోదరులు అధిక సంఖ్యలో హాజరవ్వాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్షుడు స్వామినాథన్, స్థానిక నల్లబెల్లి మండల ఆర్ఎంపిపి వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కౌన్సిలర్ పెండెం లక్ష్మీరామానంద్

*నర్సంపేట, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త*



గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నర్సంపేట పట్టణంలోని 19వ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నవరాత్రి ఉత్సవ వేడుకలకు టిపిసిసి సభ్యులు పెండెం లక్ష్మీరామానంద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వార్డు, పట్టణ ప్రజలకు వినయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా వార్డులో తొమ్మిది రోజుల పాటు నిర్వహించే గణనాథుడికి ఉత్సవాల్లో ప్రజలు భక్తి శ్రద్దలతో పాల్గొని శాంతి సామారస్యతను పెంపొందించాలన్నారు. నర్సంపేట ప్రజలందరు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అందరు మంచి ఆరోగ్యాంగా ఉండాలని గణనాథున్ని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు యూత్ సభ్యులు, వార్డు ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# బండ్రేవు బ్రిడ్జికి త్వరలోనే నిధులు మంజూరు చేస్తా

-అంచనా ప్రతిపాదనలు సిద్దంచేయాలని అధికారులకు ఆదేశాలు

-వినతిపత్రాలు అందచేసిన ప్రజలు

**చింతకాని,సెప్టెంబర్8ప్రభాతవార్త**

నాగులవంచ వయా రైల్వేకాలనీ పాతర్లపాడు రామాపురం గ్రామాలకు వెళ్ళే బండ్రేవు బ్రిడ్జినిర్మాణానికి త్వరలోనే నిధులు కేటాయించి వంతెన నిర్మాణాన్ని చేపడతానని డిప్యూటీసిఎం మల్లుభట్టివిక్రమార్క హామీ ఇచ్చారు. నాగులవంచ బండ్రేవువాగుపై ప్రవహిస్తున్న వరద ఉధృతిని పరిశీలించేందుకు వచ్చిన డిప్యూటీ సిఎం కు ఆయా గ్రామాలకు చెందిన నాయకులు,ప్రజలు ఈవాగు వలన పది గ్రామాలకు చెందిన ప్రజలం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, వరద ఉధృతి ఎక్కువగా ఉండడం వలన రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని,వెంటనే వాగుపై వంతెనను నిర్మించాలని ఆయనకు వినతిపత్రాన్ని అందచేసారు. దీనిపై స్పందించిన ఆయన వెంటనే బ్రిడ్జి నిర్మాణానికి సంబందించి అంచనాలతో కూడిన ప్రతిపాదనలను సిద్దం చేయాలని అధికారులను ఆదేశించారు. త్వరలోనే నిధులను కేటాయించి సమస్యను పరిష్కరిస్తానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. రైల్వేకాలనీ, రామాపురం, రేపల్లెవాడ,పాతర్లపాడు గ్రామాల ప్రజలు ఆయన హామీ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తంచేసారు. ఈకార్యక్రమంలో టిడిపి మండల కార్యదర్శి తేలుకుంట్ల శ్రీనివాసరావు, కోంపెల్లిశేషయ్య, తాండ్ర పిచ్చయ్య,మాజీఎంపిటిసి బొర్రా పసాద్,తాళ్ళూరిబాలజీ తదితరులు పాల్గొన్నారు.



## కామేపల్లి లో ఘనంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మదిన వేడుకులు

**భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**

**ఎమ్మెల్యేకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన నాయుకులు, కార్యకర్తలు**

*కామేపల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:*
కామేపల్లి మండల వ్యాప్తంగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.మండల కాంగ్రెస్ కమిటీ, గ్రామ కాంగ్రెస్ కమీటీల ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన పండుగ వాతావరణం లో కోలాహాలంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ



సందర్భంగా భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఎమ్మెల్యే కనకయ్యను కలిసి పూల బోకేలను అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.శాలువా కప్పి సత్కరించారు.ఎమ్మెల్యే హాయంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమాన్ని ప్రశంసించారు.అభివృద్ధి ప్రభుత్వానికి, ప్రజల



మనిషి కోరంకు ఎల్లప్పుడు అండగా ఉంటామని స్పష్టం చేశారు.ఎమ్మెల్యే నిండు నూరేళ్లూ హాయిగా జీవించి ప్రజలకు మరింతగా సేవలందించి కాంగ్రెస్ ప్రభుత్వానికి, ప్రజలకు మంచి పేరును తీసుకువచ్చి అందరి మదిలో చెరగని ముద్ర వేయాలని ఆకాంక్షించారు.ఘనంగా నిర్వహించిన ఈ జన్మదిన వేడుకల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేంద్ర కుమార్, షేక్ ఫత్తే అహ్మద్, మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు,కాంగ్రెస్ నాయకులు నల్లమోతు వెంకట నరసయ్య,దొడ్ల వేణు, మాలోత్ బావ్ సింగ్, అజ్మీర రాందాస్ నాయక్, భూక్య సీతారాములు, భూక్య సుమన్, మేకల మల్లికార్జున్, బి,నాగరాజు,అజ్మీర కృష్ణ, మాలోత్ ప్రేమ్ కుమార్, జర్పల రాజేష్, మాజీ ఎంపీపీ ఎం.సరిరామ్ నాయక్, బానోత్ నరసింహ నాయక్, శీలం పుల్లయ్య,భూక్య నాగేంద్రబాబు నాయక్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో సైడ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టిన సొసైటీ చైర్మన్ తుపాకుల

**- 5 సంవత్సరాల వరద సమస్యకు పరిష్కారం**

**- సొసైటీ చైర్మన్ ఎలగొండ కు జేజేలు పలుకుతున్న డబుల్‌బెడ్ రూమ్ కాలనీ వాసులు**

*ముదిగొండ సెప్టెంబర్ 08, ప్రభాతవార్త :*
ముదిగొండ మండల పరిధిలోని వనంవారి కిష్టాపురం గ్రామంలో గత 5 సంవత్సరాలుగా డబుల్‌బెడ్ రూమ్ వాసులు ఎదుర్కొంటున్న వరద సమస్యకి పరిష్కారం నోచుకుంది. ఎన్నో సంవత్సరాలుగా డబుల్‌బెడ్ రూమ్ కాలనీ వాసులు వరదలకు గురవుతూ ఆ కాలనీ వాసులకి ఆర్థికంగా ఆస్తి నష్టం వాటిల్లుతుంది దీనికి ప్రధాన సమస్య బస్టాండ్ సెంటర్ నుంచి డబుల్‌బెడ్ రూమ్ కాలనీ దిగువ భాగాన ఉండడం వల్ల వచ్చే వరద నీరు మొత్తం డబుల్ బెడ్ రూమ్ కాలనీకి చేరడంతో భారీ వర్షాలతో వరద పోటెత్తడంతో ఇళ్లు మునుగుతూ నానా ఇబ్బందులకు గురవుతున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఈ సమస్యకు పరిష్కారం దొరకకపోవడంతో వాస్తవ పరిస్థితులను గమనించి ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు తానే స్వయంగా దగ్గర ఉండి మరీ ముదిగొండ మండల సొసైటీ చైర్మన్ తుపాకుల ఎలగొండ స్వామి తన సొంత ఖర్చులు సుమారు 1,50000వేల రూపాయలతో డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లకి శాశ్వత పరిష్కారంగా సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులను చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్నో సంవత్సరాలుగా ఉన్న సమస్యకు పరిష్కారం చూపిన తుపాకులకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినవనంవారి కిష్టాపురం డబుల్‌బెడ్ రూమ్ కాలనీ వాసులు. ఈ కార్యక్రమంలో ముత్తారం ఎంపీటీపీ దమ్మాలపాటి సరస్వతి, తీగల దేవేంద్రం, పనితి పుల్లయ్య, ప్రవీణ్, కర్లపూడి రంగ, గ్రామ పంచాయతీ సెక్రటరీ దామోదర్, నాగులు, గోదా నరేందర్ తదితరులు ఉన్నారు.

## నీట మునిగిన వరి, పత్తి, మిర్చి పంటలు

**ఎడతెరిపిలేని వర్షంతో సామాన్య ప్రజాజీవనానికి అంతరాయం**

**కామేపల్లిలో వాన....వరద**

**పొంగి పొర్లుతున్న వాగులు, వంకలు**

**జలకళను సంతరించుకున్న చెరువులు**

*కామేపల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:*
కామేపల్లి మండలంలో ఆదివారం భారీ వర్షం కురిసింది.ఎడతెరిపి లేకుండా విస్తారంగా వర్షం కురియటంతో మండల పరిధిలోని గ్రామాల్లో వాగులు, వంకలు, కుంటలు పొంగి ఉధృతంగా ప్రవహిస్తున్నాయి



.చెరువులు సైతం నీటితో నిండి కళకళలాడుతూ పరవళ్లు తొక్కుతున్నాయి .సాగునీటి వనరులకు సమీపంలో రైతులు ఖరీఫ్‌లో సాగు చేసిన వరి, పత్తి,మిర్చి తదితర పంటలు నీట మునిగాయి.దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.ఎడతెరిపి లేని వర్షంతో సామాన్య ప్రజా జీవనానికి అంతరాయం కలిగింది.పల్లెల్లో రహదారులు వరద,బురదతో అధ్వాన్నంగా మారాయి.దీంతో ప్రజలు ముఖ్యంగా వాహనదారులు పడిన బాధలు అన్నీ.. ఇన్నీ.. కావు.వరుణ దేవుడు శాంతించి పంటలను కాపాడాలని రైతులు, వ్యవసాయ కూలీలు ఈ సందర్భంగా వేడుకుంటున్నారు

## బిజేపి ఎంపి ఈటెల రాజేందర్‌కు పాగర్తి వినతి

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:*
మల్కాజిగిరి బిజేపి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్‌ను ఆదివారం ఖమ ్మం నగరం నందు నేలకొండపల్లి మండల బిజేపి ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ కల్సి మండలంలో అపరిష్కృతంగా ఉన్న పలు సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రం అందచేసారు. ప్రధానంగా కోదాడచీ–ఖమ్మం జాతీయ రహదారి పైకి నేలకొండపల్లి గ్రామం వద్ద ఎంట్రి, ఎగ్జిట్ కోసం రహదారి సౌకర్యం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో బిజేవైఎం జిల్లా అధ్యక్షుడు అనంత ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో యూరియా కొరత లేదు ఎవో బాలాజీ

*కొణిజర్ల, సెప్టెంబర్ 8,, ప్రభాతవార్త :*
కొణిజర్ల మండలంలో యూరియా కొరత లేదని స్థానిక మండల వ్యవసాయ అధికారి డి బాలజీ శనివారం ఓ ప్రయటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ పిఎసిఎస్ గోపవరం నందు 40 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో వుందని, ప్రవేట్ డీలర్స్ దగ్గర మరో 20 మెట్రిక్ టన్నుల యూరియాను అధిక ధరలు అమ్మినా, లేదా యూరియా అడిగినప్పుడు వేరే ఎరువులు లింక్ పెట్టినయెడాలా ఎరువుల చట్ట ప్రకారం చర్యలు తీసుకొవడమే కాక వారి లైసెన్స్ కాన్సల్ చేయబడుతుందని, ప్రవేట్ డీలర్స్ దెగ్గర యూరియా కొరత వుందని తెలవడంచే కొణిజర్లకు ఒక్కటే సొసైటీ ఉన్నందుకు జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశాల ప్రకారం గోపవరం సొసైటీ లో యూరియా ఎప్పుడు జీరో



స్టాకు లేకుండా ఎప్పటికప్పుడు సొసైటీని తనిఖీ చేస్తూ యూరియా కొరత లేకుండా చూడాలి ఆదేశాలు ఇచ్చానందున మన సొసైటీలో 40 మెట్రిక్ టన్నుల యూరియాను కొరత లేకుండా రైతుల కోసం అందు బాటులో ఉంచామని, రైతులు అధైర్యపడవద్దని, కావలిసిన వారు సొసైటీకి వచ్చి తీసుకొని వెళ్ళవచ్చుని తెలిపారు.

## అదనపు కలెక్టర్ పరిశీలన

*తల్లాడ, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త*
తల్లాడ పంచాయితీ శివారు నారాయణపురం గ్రామాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ తనిఖీ చేశారు. వెంకట్రామ ధియేటర్ రోడ్డులో నీళ్ళు



నిల్వ ఉండి ఇళ్ళల్లో చేరడాన్ని గ్రామస్థులు ఆమె దృష్టికి తీసుకువెళ్ళగా వారం రోజుల పాటు అధికారులకు సహకరించాలని, నీళ్ళు వేగంగా వెళ్ళడం కోసం త్వరలో ఇరిగేషన్, పంచాయితీ రాజ్ ఏఈలతో పాటు రెవెన్యూ అధికారులతో అంచనాలు తయారుచేసి సమస్య లేకుండా చేయాలని కోరారు. అధికారులు కూడా వరద సమయంలో అప్రమత్తంగానే ఉన్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి. రవికుమార్, ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, ఎస్సై బి. కొండలరావు, పంచాయితీ కార్యదర్శి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ విగ్రహం నిమజ్జనం చేసిన చిన్నారులు

*తల్లాడ, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త*
తల్లాడలోని చిన్నారులు ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని ఆదివారం



తల్లాడ చెరువులో నిమజ్జనం చేశారు. షరాబు మణికంఠ కుమారుడు ఏర్పాటు చేసుకున్న మట్టి విగ్రహాన్ని ప్రదర్శనగా వెళ్ళి గుంటి చెరువులో నిమజ్జనం చేశారు.

## నేడు కామేపల్లిలో ప్రజావాణి రద్దు తహశీల్దార్ సుధాకర్

*కామేపల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:*
భారీ వర్షాల నేపధ్యంలో సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మండల స్థాయిలో నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్నిరద్దు చేసినట్లు తహశీల్దార్ సిహెచ్ సుధాకర్ ఆదివారం తెలిపారు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశాల మేరకు ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసిన్నట్లు తెలిపారు.ఈ విషయాన్ని మండల ప్రజలు గమనించాలని ఆయన కోరారు.

## ఫర్టిలైజర్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నిక

*నల్లబెల్లి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త*
నల్లబెల్లి మండల ఫర్టిలైజర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక ఆదివారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా జరిగింది. మండల కేంద్రంలో జరిగిన కార్యవర్గ ఎన్నికల్లో సభ్యులు దేవా సుధీర్‌బాబు, గోనె రాంబాబు, కారుకూరి శ్రీనివాస్, నాగెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్నికలు జరుగగా గతంలో అధ్యక్షునిగా కొనసాగిన పెద్దబోయిన బిక్షపతిని మరోమారు అధ్యక్షుడిగా సర్వసభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. ప్రధాన కార్యదర్శిగా కాసం మదన్మోహన్‌రెడ్డి కోశాధికారిగా గంప కేదారిలను ఎన్నిక చేసినట్లు వారు తెలియజేశారు. అనంతరం కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.తమ ఎన్నికకు సహకరించిన మండలంలోని అన్ని ఫర్టిలైజర్ షాపు యజమానులకు నూతన కార్యవర్గం కృతజ్ఞతలు తెలియజేయడంతో పాటు తనపై నమ్మకంతో మరోమారు అధ్యక్ష పదవిని అప్పగించినందుకు గాను అసోసియేషన్ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని అధ్యక్షులు బిక్షపతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతిరెడ్డి, వీరస్వామి, రాజ్‌కుమార్, శ్రీనివాస్, శోభన్, అమరేందర్, రఘోత్తంరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, శ్రీనివాస్, దేవ్‌సింగ్, మల్లయ్య, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

